# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*




[redacted]

Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
[redacted]

AUGUST 1991

Address Correction Requested

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుతున్న సాహిత్య పత్రిక

సంపుటి:8 ఆగష్టు 91 సంచిక:

## THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళాసమితి



**Board of Trustees 1990 & 1991**

*President*
Dr. M. P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
(201) 334-4586

*Vice President*
Mr. Mahesh Saladi
(718) 728-4928

*Secretary*
Dr. K. V. Rao
47-07, Burling St
Flushing, NY 11355
(718) 886-4647

*Treasurer*
Mr. Krishna S. Vemuri
(908) 249-8468

**Committees**

*Annual Events & Youth Activities*
Ms. Srilata Rao - Shah

*Membership Services*
Mr. Venkata N. Meka
(201) 947-0910

*Special Programs*
Dr. M. D. N. Rao
(201) 627-8245

*Philanthropic Projects*
Mr. Munagala V. Ramana
(908) 888-9548

*Community Affairs*
Mr. Satya N. Jasti
(718) 672-1024

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(908) 463-0876



We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi Weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.
-TFAS & TJ Committees.


## మా మాట

ఈ సారి ఉగాది కథల పోటీలోని మొదటి మూడు కథలు అంత బాగా లేవని, అసలు అర్థం కాలేదని పలువురి అభిప్రాయం. ఇది న్యాయనిర్ణేతల నిర్ణయమా? లేక ఆంధ్రదేశంలాగే మంచి కథలు కరువైనాయా? లేక సమకాలీన వ్యవహారములు ఇలాగే వ్రాయబడుతున్నాయా? అనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ఈ నెల ఇంకొన్ని బహుమతి కథలు, వాటితో పాటు మన కథకులు: యర్రగుంట్ల రఘునాథ శర్మ, సేయిస్స మురళి, కే. సరోజ, పాలూరు లక్ష్మీరామకృష్ణ, పిప్పర్ల సూర్యప్రకాశరావు గార్ల కథలను కూడా ప్రచురిస్తున్నాం. మీ అభిప్రాయం తెలుపండి. వచ్చే నెల నుండి IBM కంప్యూటర్ ఉపయోగించి తెలుగు లిపి ప్రచురించ గలము. అందుకు మా దస్తూరిగా 24,25 పేజీలలోని ఆ కంప్యూటర్ లో ముద్రించిన ఆక్షరాలు వార్త పత్రిక చూడండి.

ఇంతే మరి.

ఇట్లు

కె. రఘునాథ్

సాకే

తురగా చలం

థానే - మహారాష్ట్ర

## విషయసూచిక


1. మా మాట .......... 2
2. అతని కంటే ఘనుడు.. కథ.. యం.డి. సౌజన్య ... 3
3. SNOW CLOUD - POEM — Roman Gupta .... 3
4. ట్రీట్ మెంట్.. కథ.. శ్రీధర శ్రీరామమూర్తి ....... 5,7
5. అమ్మ... కథ.... శ్రీ. స్వర్ణలత .......... 6,7
6. నేలలాంటి ఓ మూలుచోట.. గేయం: పి.నా.రె... 7
7. 20 QUESTIONS ... KVR. .......... 9
8. మల్లెతోట.. విజయలక్ష్మి రామకృష్ణన్ ....... 11,12,13
9. అక్షరం పైకి ఆశ చూపేదు.. గేయం: వాడ్రేవు చినవీరభద్రుడు 13
10. గజ్జెల మడి కట్టు .. బంగారు సరోజినీ దేవి ........ 15
11. సమయమైంది... గేయం. సిరిపురపు రామకోటేశ్వర్రావు.. 15
12. ప్లాస్టిక్ కుక్క పిల్ల ..కథ... పసుపులేటి మాధవరావు.. 16,17
13. మహా నిష్క్రమణం ... గేయం.. జయప్రభ .... 17
14. FROM THE PRESIDENT .... MPB ....... 19
15. వక్రభ్రమణం.. కథ ... కే. సరోజ ......... 20,21,22
16. దబాయ్. కథ... కుప్పాల వెంకట సుబ్బారావు.... 20,21,22,23
17. హైందవ వనిత.. టి. సావిత్రి ........... 23
18. పర్సనల్ ప్రైవసీ... మూర్తి యస్. దూర్వాసుల .... 24,25
19. సినిమా పిచ్చి.. కథ... పిప్పర్ల సూర్యప్రకాశరావు ..... 27
20. కథ కంచికి కథ... కథ... సేయిస్స మురళి ..... 28,29
21. కేకీ... గేయం... కొంపెల్ల రవి సిస్టల ........ 29
22. MATRIMONIALS .......... 31
23. కొత్త కోడలు వచ్చేసారా.. కథ.. యర్రగుంట్ల రఘునాథ శర్మ.. 32,33
25. ఒక ప్రేమ కథ... కథ... పాలూరు వెంకట లక్ష్మీ రామకృష్ణ.. 32,33
26. పరుగుపందెం... కథ.. చిక్కాల కృష్ణారావు... 34,35
27. News & letters .......... 36
28. ANSWERS TO 20 questions ...... 37



EDITORIAL COMMITEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.



ADVERTISEMENT DONATIONS:

Inside Full Page: $300, Half Page: $175, Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.

The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.

# అతనికింటెఘనుడు

ఒక త్రాగుబోతు రోజూకంటే కాస్త ఎక్కువగా త్రాగటంవల్ల అతనుండే కాలనీలో ఇళ్ళన్నీ తలక్రిందులుగా కనిపించసాగాయి!

అయినా అతను జాగ్రత్తగా బయటి తలుపుల మీది నెంబర్లు దగ్గరగా వెళ్ళి చూస్తూ కంటి చూపు ఆనక నానా బాధ పడుతూ వున్నాడు.

ఇంతలో ఇంకో తాగుబోతు ఇలాగే వెతుకుతూ కనబడి పలకరించి "ఒకరికంటే ఇద్దరం వెతకటం తేలిక! మా యింటి నెంబరు అరవై ఆరు మీయింటి నెంబరు తొంభయి తొమ్మిది కదా! ఈ లైనులో నా నెంబరు కనిపిస్తే నన్ను కేక వేసెయ్! నీ నెంబరు కనిపిస్తే నిన్ను కేక వేస్తాను!" అన్నాడు.

ఇద్దరూ ఆ ఒప్పందంతో బయలుదేరారు. చివరికి మొదటివాడు తన ఇంటి నెంబరు గుర్తించి తలుపు కొట్టాడు. చీకట్లో తలుపు తెరిచిన మనిషి భార్యేనని అనుకుని "సారీ డార్లింగ్! వెధవలు చిన్నపార్టీ అని-తొందరగానే ముగిద్దామని రౌండ్స్ పెంచేశారు!" అన్నాడు. ఆ మాటలు వింటూనే ఆ స్త్రీ అప్పటికే సిద్ధంగా వున్న చన్నీటి బొక్కెన అతని నెత్తిన గుమ్మరించి- "ఎటూ తెల్లారిందిగా! ఆ పాలబూత్ కెళ్ళి పాలపాకెట్ పట్టుకు తగలడాలని తెలియదూ!" అంది రెండు రూపాయలు చేతిలోపెట్టి కనీసం అప్పటికైనా తన ఇల్లు దొరికినందుకు సంతోషించిన మొదటివాడు పాలపాకెట్ కోసం పోతుంటే ఓ తలుపు బయట పడుకున్న రెండవ వాడు కనిపిస్తే ఆ ఇల్లే అతనిదని గుర్తించిన మొదటివాడు...."ఏం బ్రదర్ ఈ యిల్లేగా! బయట పడకేశావేమిటి?"....అన్నాడు.

"మా ఆవిడ నామీద కోపంతో ఇంటికి తాళంవేసి పుట్టింటికి వెళ్ళి వారంఅయ్యింది! ఇంకో వారం ఇలాగే సర్దుకోవాలి!" అన్నాడు ముడుచుకు పడుకుంటూ.

—యం. డి. సౌజన్య


*WE ARE #1 AND THE OLDEST GOLD DEALER IN TOWN*

**JEWELS INDIA INC.**
**at Sam & Raj**

The Trendsetters in diamond & Gold jewelry

**24 KT. Bangles**
CHAINS & KARA BARS & COINS
**22 KT. Jewelry**
CORAL JADE PEARLS ETC.



Gold $20.00 oz over the London Closing Rates
All merchandise sold will even be guaranteed & approves in India by
**Jewels de paragon** Bangalore - 560 001

GOLD LINES
(718) 507-1222
(718) 507-1523

MAIL ORDERS ACCEPTED
Closed Tuesdays

**In case of any problem, just tell us and we will make good your loss even after you return from India.**
**We trust and respect your word why go somewhere else?**
**DO NOT SETTLE FOR LESS—BUT THE BEST**

**37-08 74th Street, Jackson Heights, NY 11372**

*While You Are in India Visit:*
**JEWELS DE PARAGON**
Diamond Merchants, Jewelers & Manufacturers
Ranthnam's Complex, 10/5 Kasturba Road
(Opp. Mahatma Gandhi Park) Bangalore-560 001
TEL: 577024 - 579636




JEWELRY PIONEERS IN U.S.A. & INDIA


SNOW CLOUD
- Roman Gupta, age 13
Dallas, TX

It takes very little strength
to pull the drawstring
but it takes all I have.
The dusty curtains open.
Light hits my face
like a laser cutting through.
As I shut my eyes,
a flash of white streaks past
with a pain that surprises me.

My eyes open,
as did the curtains
and there,
nothing but a white cloud
to greet them.
Everything is gone,
swallowed by the cloud.

I go outside where
I'm almost knocked down
by the cold harsh wind.
I am walking on air,
and feel that any minute
I will fall,
but I don't.
And as I look around
at this deserted land
I wish I had never
opened those curtains.

తెలుగు జ్యోతి ఇంటింటా
వెలుగు జ్యోతి

## LAKSHMI PALACE

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

- ★ SAREES
- ★ GROCERIES
- ★ COSTUME JEWELREY & SEMI-PRECIOUS STONES
- ★ 110 / 220 VOLTS SMALL APPLIANCES

VIDEO MOVIE RENTAL IN HINDI, TELUGU, TAMIL,MALAYALAM, KANNADA, PUNJABI, GUJRATI & BENGALI

VIDEO RENTAL OF MOVIES BY MAIL

24 kt GOLD BARS, BANGLES, COINS & CHAINS
STORE HOURS: WEEKDAYS 5 - 8 P.M., SAT. 12 - 6 P.M.
SUN. 12 - 5 P.M

(201) 227-3564





## Livingston Pediatrics

(Limited to infants; children & adolescents)

RAMALAKSHMI YERRAMILLI M.D.

*****************************************
VISIT OUR NEW OFFICE IN EAST BRUNSWICK, NJ
*****************************************

BY APPOINTMENT

| | |
|---|---|
| 345 LIVINGSTON AVE. | 85 BRUNSWICK WOOD DR. |
| NEW BRUNSIWCK | EAST BRUNSWICK |
| NJ 08901 | NJ 08816 |
| (201) 246-7171 | (201) 238-6644 |

WEEKEND AND EVENING HOURS AVAILABLE



YOUR INDIAN LIAISON
ASSIGN US, WE DO IT BETTER

## PACIFIC CONTRACTS, INC

- * **Imports/Exports**
- * **Offshore Manufacturing**
- * **Offshore Film Production**

Parsippany Plaza Offices
239 New Road, Unit C-3
Parsippany, NJ 07054

Tel: (201) 808-3323, Fax: (201) 808-7016
Tlx: 7101104027

**Srinivas Polavarapu**



## KAMALA ENTERPRISES

### INDIAN GROCERY STORE

(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901

(201) 246-8262
Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocer
*Jewelry (Semi-Precious Stones, Crystals etc
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

OPEN SEVEN DAYS A WEEK
RAIN OR SHINE
STORE HOURS:
8:00 A.M. TO 8:30 P.M.

# ట్రీట్‌మెంట్

—శ్రీధర శ్రీరామకృష్ణ



జేబులోంచి ఫిల్టర్ సిగరెట్ తీసి వెలిగించి, రెండు దమ్ములు లాగి కింద పడేసి, నన్నెవరూ గమనించడం లేదని నిర్ధారణ చేసుకున్న తర్వాత, ఆ వీధిలోకి దారి తీసాను. ఆ వీధిలోకి వెళ్ళడం నాకు కొత్తేమీ కాదు. అలాగని మరీ అలవాటూ కాదు. సరళ పుట్టింటి కెళ్ళి నెలల తరబడి తిష్టవేస్తే ఏదో రకంగా ఆమె లేని లోటు తీర్చుకోవడం కోసం అప్పుడప్పుడు ఇలా రావడం తప్పనిసరి అవుతోంది. 'సరళకి ద్రోహం చేస్తున్నానా' అన్న ఆలోచన నాకు రాకపోలేదు. కానీ నా బలహీనత ఆ ఆలోచనను దాటివేసే వేయడంతో ఎలాగోలా మనసుకు సర్దిచెప్పుకుంటూంటాను.

ఈ రోజు మధ్యాహ్నమే సరళ దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది. వాళ్ళ అన్నయ్య పెళ్ళికి ముహూర్తం నిశ్చయమైందట. అందుకని ఈ నెల కూడా అక్కడే వుండి పెళ్ళయ్యాక ఏకంగా ఒకేసారి వస్తుందట. నన్ను కూడా పెళ్ళికి రమ్మని ప్రేమతో ఆహ్వానించింది. వెడ్డింగ్ కార్డులు ప్రింటయ్యాక పంపుతుందట. నేను తిండి శ్రద్ధగా తింటూ, క్లినిక్ రెగ్యులర్‌గా తెరుస్తూ, జాగ్రత్తగా వుండాలట. ఇదీ ఉత్తరం లోని సారాంశం.

నిజంగా సరళ మీద గ్రీకలదాకా కోప మొచ్చింది. నా అలవాట్లూ, బలహీనతలూ సరళకు బాగా తెల్సు. అయినా తను రావడం ఆలస్యం చేస్తోందంటే ఏమనుకోవాలి? వచ్చేసి, పెళ్ళికి మళ్ళీ వెళ్ళకూడదూ!

'బాగున్నారా బాబూ!' పలకరించాడు ఏసోబు నా ఆలోచనా ప్రవంతికి అడ్డుకట్ట వేస్తూ.

'ఊ!' ఆలోచనల్లోంచి తేరుకుని 'ఏంటోయ్ బిజనెస్ ఎలా వుంది?' బాగుండదని అడిగాను.

'ఏం బిజినెస్ బాబూ! రాబడిలో చాలా మట్టుకు పోలీసోళ్ళే మింగేస్తున్నారు' అన్నాడు. వాడి బాధ వాడిది.

జేబులోంచి ఐదు నోటు తీసి ఏసోబు కిచ్చాను.

'నడవండి బాబూ! ఇప్పుడే వచ్చేస్తాను' అంటూ ఏసోబు ముందుకు కదిలాడు.

అసలీ ఏసోబుతో పరిచయం ఒకసారి అనుకోకుండా జరిగింది.

* * *

ఆ రోజు సరళని గోదావరి ఎక్స్‌ప్రెస్ ఎక్కించి, సెకండ్ షో చూట్టానికని 'సరస్వతీ థియేటర్' కెళ్ళాను. టిక్కెట్లివ్వటానికి ఇంకా టైముండడంతో, సిగరెట్ కొనుక్కుందామని కిళ్ళీకొట్టు దగ్గరకు వెళ్ళబోతుండగా, నా కాళ్ళు అప్రయత్నంగా ఓ చోట ఆగిపోయాయి. ఓ నలభై ఏళ్ళ మగ మనిషితోబాటు నలుగురు అమ్మాయిలు నుంచుని వున్నారు. వాళ్ళల్లో వాళ్ళు కబుర్లు చెప్పుకుంటూ విరగబడి నవ్వుకుంటున్నారు. కొద్దిగా పూర్వానుభవం వుండడం వల్ల వాళ్ళు అదే 'ట్రేడ్ మార్క్' అని ఇట్టే పసిగట్టేసాను. జనం చాలామంది వుండడంతో, ఓ పక్కన నుంచుని ఓరకంటితో వాళ్ళని గమనిస్తూ, గమనించనట్టు నటించసాగాను. కానీ ఆ అమ్మాయిలకు తోడుగా వచ్చిన ఆ నలభై ఏళ్ళ మనిషి నన్ను గమనించినట్టున్నాడు. దగ్గరకు వచ్చాడు. అతనితో మాట్లాడ్డం నాకు సుతరాం ఇష్టం లేదు.

'నా పేరు ఏసోబు బాబూ' తనను తాను పరిచయం చేసుకుంటూ విరునవ్వుతో అడిగాడు — 'అగ్గిపెట్టె ఓసారిస్తారా!' అని.

అగ్గిపెట్టె అందించాను.

'ఏం బాబూ! అమ్మగారు ఊళ్ళో లేరా?' అతనే ఇనీషియేటివ్ తీసుకున్నాడు.

'అవును. లేరు..లేరు' అతని చొరవకి ఆశ్చర్యపోతూ, కాస్త తడబడ్డాను.

'అదీ విషయం. పిల్లలు బావుంటారు బాబూ! ఏ క్లాస్! సినిమా అయ్యాక సెంటర్లో నుంచోండి' ఇంచుమించు ఆజ్ఞాపిస్తున్నట్టుని, వాళ్ళని తీసుకుని థియేటర్‌లోకి వెళ్ళిపోయాడు.

వాళ్ళ వెనకాలే నేనూ థియేటర్‌లోకి నడిచాను. నా సీటు నెంబరు వేరే కావడంతో వాళ్ళు నా సీటుకి దూరంగా కూర్చున్నారు. సినిమా అయిపోయాక ఇంటి కెళ్ళిపోదామనిపించింది. కానీ సెంటర్‌దాకా వెళ్ళేటప్పటికి అడుగులు ముందుకు పడలేదు. అలా అనడం కన్నా నా బలహీనత నన్ను ముందుకు సాగనివ్వలేదు అనడం సబబు.

ఓ రెండు నిముషాల తర్వాత ఏసోబు ఆ నలుగురిలో కాస్త అందంగా వున్న అమ్మాయితో బాటు నా దగ్గరగా వచ్చాడు. నేను రిక్షా ఎక్కి ఏసోబుకి ఓ వంద నోటు అందించాను. ఆ అమ్మాయి రిక్షా ఎక్కడం, రిక్షా ముందుకు సాగిపోవడం ఒకేసారి జరిగాయి.

* * *

'ఏం బాబూ! ఇక్కడే నిలబడిపోయారు?' మళ్ళీ ఏసోబు పలకరింపుతో ఆలోచనల్లోంచి తేరుకుని ముందుకు నడవసాగాను. ఇంతలో ఇంకో గిరాకీ రావడంతో నన్ను వదిలేసి వాళ్ళతో మాటల్లో పడ్డాడతను. మళ్ళీ సిగరెట్ వెలిగించి ముందుకు నడవసాగాను. షోకేసులో బొమ్మల్లా రోడ్డు కిరువైపులా గుమ్మాల మీద చాలా మంది ఆడాళ్ళు నుంచుని వున్నారు. వాళ్ళ మొహాల్లో నిర్లిప్తత, నిర్లక్ష్యం లాంటి భావాలు ఎన్నెన్నో వున్నాయి. చివరి ఇంటి దగ్గరకు నడిచి, గేటు తీసి లోపలికి అడుగుపెట్టాను.

నన్ను చూడగానే ఓ నడివయస్కురాలు లేచి నుంచుంది. నుదుట అర్ధరూపాయి కాసంత కుంకం బొట్టు, స్లీవ్‌లెస్ జాకెట్టు జారిపోయిన కండలు, జడలో మల్లెపూల దండ, తాంబూలం ఎక్కువగా నమలడం మూలంగా ఎర్రపడ్డ పెదాలు, దగ్గరయ్యేకొద్దీ ఆమె వంటిమీంచి వెలువడే ఖరీదైన సెంటు వాసన, ఆమె ఆ ప్రొఫెషన్ కంపెనీకి వోనరని చెప్పకనే చెబుతున్నాయి.

'బేగం! లక్ష్మీ! మేరీ! అందరూ బయటకు రండి' బొంగురుగా వున్న గొంతుతో అరిచిందామె. చిలిబిలిమంటూ ఓ పది మంది వచ్చి, నా ఎదురుగా నుంచున్నారు.

'చూసుకోండి బాబూ!' అందామె.

విచిత్రమైన కట్టూ బొట్టుతో వాళ్ళందరిలో ఒక రకమైన ఆకర్షణ కనబడుతోంది. వాళ్ళందరిలోకి చివరగా నుంచున్న అమ్మాయి నా కళ్ళకు బాగా నచ్చింది.

ఆ అమ్మాయిని పంపమన్నట్టు సైగచేసి, నేను లోపలికి నడిచాను.

'గదిలోకి నడవండి' అందా అమ్మాయి నా వెనకాలే వస్తూ.

ఎదురుగా వున్న గదిలోకి దారి తీసి, ఆ గదిని ఒకసారి పరికించి చూసాను. సున్నం వెలిసిపోయినట్టున్న గోడలు, ఓ పాత కాలం మంచం, దాని పైన బాగా మాసిపోయిన పరుపు, ఆ పరుపు మీద అక్కడక్కడా చిరిగిపోయి, మరకలతో వున్న ఓ దుప్పటి, ఓ పక్క స్టూల్ మీద మూత పెట్టిన ప్లాస్టిక్ వాటర్ జగ్, ఓ గాజు గ్లాసు వున్నాయి. గూట్లో వత్తి బాగా తగ్గించి వెలిగించిన దీపం వుంది.

ఇంతలో తలుపు గడియవేసి దగ్గరగా వచ్చిందామె.

'నీ పేరేమిటి?' అడిగాను.

'లక్ష్మి' అందామె.

నిజానికి లక్ష్మి అందగత్తే. కానీ ఎందుకో

(మిగతా వచ్చేలో)

(తెలుగు కళా సమితి న్యూజెర్సీ ప్రజోత్పత్తి ఉగాది కథల పోటీలో రూ. 300/-లు గెలుచుకున్న కథ)

# అమ్మ



చుక్కల అద్దాలు కుట్టిన నల్ల చీరలా ఆకాశం ... పిల్లలిద్దర్నీ గుండెల మీదేసుకుని పైకి చూస్తూ పడుకున్న విమల కళ్ళు ఆమెకి తెలియకుండానే వర్షిస్తున్నాయి.

'రెండు నెలల క్రితం ... ఇదే వేళకి తను భర్తతో నవ్వుతూ కబుర్లు చెప్పింది... ఇప్పుడు అతను లేడు. ఏముందిప్పుడు? పెద్ద శూన్యం. గాఢమైన వెలితి, కోరికలు మనసుని చురుక్కుమన్పించింది చాలా తక్కువ. అంతకు మించిందేదో ... ఏదో జీవం... బలం... బ్రతుకు మీద ఆశపోయి ఆరిపోయిన అనుభూతి మాత్రం మిగిలింది. చీకటి పడుతూంటే ... ఇంటికి కాస్త దూరంలో వుండగానే ... అతని అడుగుల చప్పుడు... గుండె వీణని మీటుతూ... రసగంగ ప్రవాహానికి ఆనకట్ట తెగ్గొడుతున్నట్లు ఉప్పొంగడం... రాత్రి మూసిన తలుపుల వెనక... పిల్లలూ అతని మధ్య భవిష్యత్తుని ఊహల బాణాల్తో తడుముతూ ... ఏదీ ఆ ఆనందం? 'అతను లేడు' అన్న నిజంతో తన పోరాటాన్ని భరించలేక పోతోంది. అతన్తో పాటు తన ఆశలు ... కలలు ... ఆనందం... యవ్వనం అన్నీ... అన్నీ మాడి మసైపోయాయి. కనబడని ఆ సతి సహగమనం... తర్వాత ఈ కట్టెని ఎన్ని రోజులు ఈ భూమ్మీద నిలబెట్టడం? చాలా కోపం కూడా కలుగుతోంది... ఈ పుణ్యభూమి మీద మగాడితో ఆడదాన్నెందుకింత బలంగా ముడి వేయాలి? మెదడులో చెరిగిపోని ముద్రల్ని ఎందుకు వెయ్యాలి? ఆలోచిస్తున్న విమల ... మెడమీద వెచ్చని స్పర్శకి ఉలిక్కి పడింది.

'నేను విషాదమైన కలలో మునిగాను... నా భర్త తిరిగొచ్చేశాడు'అన్న భ్రమలో ఆమె మనసు పెనుగులాడింది... ఒక్క క్షణం ... భ్రమవిడిన తర్వాత... ఎదురుగా నిలబడ్డ వాస్తవాన్ని చూసి వణికి పోయింది.

ఆ ఆకారం మీద వెలుతురు చార పడుతూంది. గుబురు మీసాల క్రింద ఆ పెదవులు ... నాలికలు బైటకి పెట్టి లోపలికి తీసుకుంటున్నట్లు కనబడుతూ ... ఆ వెలుగు పొడలో మచ్చల పాములా ... అతను బావగారు! భుజాల మీద నుంచి వేతులు యవ్వనపు పొంగుల మీదకి జారుస్తూ ... బాగా వంగి ... తన పెదవుల్ని ముద్దు పెట్టుకుంటూంటే ... విమల రక్తం నీరై పోయింది. లేవడానికీ, అరవడానికీ లేదు, గుదిబండల్లా పిల్లలూ, ఆ మగాడూ!

నిస్సహాయత... అసహ్యం.... కోపం... జుగుప్స ... కల్పిన కన్నీళ్ళు. చెవి దగ్గర నెమ్మదిగా చెప్పాడు రంగారావు. "రేపు రాత్రికి ఆఫీసు గదికొచ్చెయ్. అనవసరంగా హైరానా పడితే అనుభవిస్తావు."

విమలకి బలమైన షాక్. ఆలోచనల్నీ ఇసుక రేణువుల్లా మారి మెదడులో గిరగిరా తిరుగుతూ ఎడారిలో చెలరేగిన భయంకరమైన ఇసుక తుఫానులా ... ఏదో హోరు... రొద. ఎప్పటికో ఆ తుఫాను తీవ్రత నెమ్మది నెమ్మదిగా తగ్గింది. తగ్గిన తర్వాత ఆవేశం కొరడాలా మనసుని ఝుళిపించింది. దగ్గర్లోనే వున్న గునపం అందుకోవడానికి విసురుగా లెస్తూంటె ఆమె వంటి మీద నుంచి దొర్లిన పసి బిడ్డలు నిద్రలో కదిలి "అమ్మా... అమ్మా..." అని కలవరిస్తూంటే విమలలో వివేకం మేల్కొంది. చప్పున మంచం మీద కూలబడింది. దోసిట్లో మొహం దాచుకుంది.

అంత వరకు భర్తలేని లోటుకి ఏడ్చు కుంటున్న విమలలో ఆ బాధని డామినేట్ చేస్తూ బ్రతుకు భయం బయల్దేరింది. అందుక్కారణమూ వుంది. అది ఉమ్మడి కుటుంబం. గొడ్డూ గోదా ... పాడీ పంటా పుష్కలంగా వున్న డబ్బున్న ఆ లోగిట్లో రంగారావు అన్నదే వేదం. చేసిందే శాసనం. నలుగురన్నదమ్ముల్లో పెద్దవాడు రంగారావు. మూడవ తమ్ముడి భార్య విమల. రంగారావు కెదురు చెప్పి ఆ లోగిట్లో పిట్ట కూడా మంచినీళ్ళు తాగలేదు. అలాంటిది ఆడపిచ్చి వున్న



-జె. స్వర్ణలత

రంగారావుని కాదని ఒంటరిదైన విమల మనలేదు. దేన్నయినా కోరుకుంటే సాధించే వరకు నిద్రపోని అతగాడి నైజం విమలకి తెలుసు.

విమలకి పెదవుల మీద విషం పూసినట్లుంది. వెగటైన బాధ. లేచి వెళ్ళి మొహం కడుక్కుని వచ్చి పడుకుంది. అయినా గొంగళి పురుగులాంటి స్పర్శ తాలూకు రోత వదలడం లేదు.

పిల్లల్ని లేపి, గదిలోకెళ్ళి, తలుపు గడియ వేసుకుని పావురాయిలా ముడుచుకుని పడుకుంది. ఏదో ఆర్తి, దిగులు ... గుండెని ముళ్ళ చక్రంలా కోరుతున్నాయి.

'రంగారావు ... ఆఫీసు గది ... ఆ ఏకాంతం ... భగవంతుడా ... ఎందుకు నాకీ శిక్ష? అమ్మా ... నాన్నమ్మా ... అమ్మమ్మా ... ఎందుకు మీరంతా నా రక్తంలో ఈ పాతివ్రత్యమనే నిషాని ఎక్కించారు? కనబడని పతివ్రతా ధర్మాల పచ్చబొట్లు ఎందుకు నా మనసు పొరల మీద వెక్కారు? ఈ సంస్కృతి నాకేమిచ్చింది? సంఘ

అమ్మ... ముగింపు

క్షణ ... ఎప్పుడూ ... మంచీ ... చెడూ ... నీతీ ... అవినీతీ ... సరిహద్దుల దగ్గర తారట్లాట ... భర్త వున్నప్పుడు శోభనిచ్చిన ఈ నీతి ... ఇప్పుడు ఊపిరి విడుస్తూంటే ... ఎవరు కాపాడ తారు? ఇప్పుడు తనేం చెయ్యాలి? పుట్టింటి ఆశ లేదు. దిక్కులేని తనానికి తలవంచి 'మూణ్ణో మిషాలు' అని కళ్ళు మూసుకోగలదా? ఆ వూహే కంపరంగా వుంది. విమల ఏడుపుతో తెల్లవారింది.

పిల్లల్ని స్కూళ్ళకి పంపించింది. చిన్నక్లాసులు చదువుతున్నారు. వాళ్ళు వెళ్ళిన తర్వాత ఏదో ఒకటి చెయ్యాలి కాబట్టి చేటలో బియ్యం తెచ్చు కుని ఏరుతూ కూర్చుంది. ఏరిపారేస్తున్న ధాన్యపు గింజల కోసం పిచ్చుకలు చేరాయి. వాటికి ఎదురుగా కనబడుతున్న గింజల్ని నోట్లో వేసుకోవాలన్న ఆరాటం... దాన్ని మించిన ప్రాణభయం ... కిచకిచ గోల చేస్తున్నాయి. వాటిల్లో ఒకే ఒక్కటి ... అతి నెమ్మదిగా దాదాపు ... విమల పాదాల దగ్గరగా వచ్చి రెండు గింజలు నోట కరుచుకుంది. విమల తలెత్తే లోగానే పారిపోయింది. దాన్ని చూస్తూ ఆలో చిస్తున్న విమల ఆలోచనలకి క్రమంగా ఓ ఆకారం ఏర్పడింది.

***

ఓ గంట తర్వాత విమల భారంగా ఈడ్చు కుంటూ రంగారావు ఆఫీసు గదిలోకి అడుగు పెట్టింది. తలెత్తి చూసిన రంగారావు మొహం మాడిపోయింది.

'రాత్రికదా నేను చెప్పింది?' తనలో తనే గొణుక్కున్నాడు. అతని చుట్టూ వున్న పెద్ద మనుష్యులొక్కసారి నిశ్శబ్దమైపోయారు. ప్రపం చంలో బాధంతా విమల మొహం మీద పరచి నట్లుంది. విశ్వ ప్రయత్నం మీద విమల, రంగా రావు దగ్గరగా వచ్చి టేబుల్ అంచు పట్టుకుంది.

''మీరే నాకు దిక్కు ... ఈ బాధ భరించ లేకపోతున్నాను. నన్ను ... నన్ను టౌన్‌కి'' తర్వాత పూర్తిచెయ్యలేక నేల మీద కూలబడి పోయింది.

రెండు గంటల తర్వాత విమల నర్సింగ్ హోమ్‌లో వుంది ... ఎగ్జామినేషన్ టేబుల్ మీద. తనకి రెండు డెలివరీలు చేసిన ఆ డాక్టర్ చేతులు పట్టుకుని, ఒకే ఒక్క కోరిక కోరింది ... డాక్టరు సహృదయంతో ఒప్పుకుంది.

దాదాపు ఇరవై రోజుల తర్వాత ఆ లోగిట్లో శుష్కించిన శరీరంతో అడుగుపెట్టింది విమల. ఆమె ఎదురుపడినా రంగారావు కన్నెత్తి చూడ లేదు. ఏముందామెలో? మూడు నెలల కడుపు పోయి ... గర్భ సంచీ రోగగ్రస్తమై సంసారానికి పనికిరాని ఆడది. అయితే విమల ఏదో ప్రేమ పొంగి పొర్లిపోతున్నట్లు చాలా శ్రద్ధతో అతని పనులన్నీ చేయడం మొదలుపెట్టింది. ముతక చీర... చేలు ముడి ... అర్ధాకలితో శరీరాన్ని దహించుకోవడం .. 'అందాల విమల' పొగ మారిన కట్టెలా అయింది కొన్ని రోజులకి. అయితేనేం ... పవిత్రతని దక్కించుకుంది.

అయితేనేం ... ఆ లోగిట్లో ఆమె పిల్లలకి అన్నీ సక్రమంగా జరుగుతూ వచ్చాయి. పెళ్ళిళ్ళు ... చదువులు ... కొడుకు పెద్ద చదువు చదివి, మంచి జీవితంలో స్థిరపడ్డాడు. కూతురుకి భారీగా కట్నమిచ్చి పెళ్ళి చేశారు. తెల్లారితే ఆ పిల్ల అత్త గారింటికెళ్ళి పోతోంది. కన్నీళ్ళతో ఆ రాత్రి తనని తనతో వచ్చెయ్యమని అడుగుతూంటే నవ్వుతూనే తిరస్కరించింది విమలమ్మ.

'మీరు సుఖంగా వుంటే చాలు ఈ అమ్మకి' తనలో తను గొణుక్కుంది. 'అమ్మ ... మాతృ ధర్మానికి అంకితమై ... తనని తను సబ్బు బిళ్ళలా అరగదీసుకున్న అమ్మ. ఈ అంకిత భావం స్త్రీలో లేకపోతే ... ప్రపంచం ఎలా వుండేది?' మరుభూమి ... అంతే.

ట్రీట్‌మెంట్ .. ముగింపు.

ఆమెలో ఉండాల్సినంత ఆకర్షణ లేదు. తల దువ్వుకుని, వదులుగా జడ వేసుకుంది. కాస్త పౌడరు రాసుకుని, నుదుటి మీద పొడుగ్గా తిలకం బొట్టు దిద్దుకుని వుంది. నేత చీర, జాకెట్టు. అంతకంటే ఎక్కువ హంగులేమీ లేవు. చేతికి సాదా గాజులు మాత్రం వేసుకుని వుంది.

ఈ పరుపు మీద, ఈ గదిలో రాత్రంతా గడపడం అంటే సాధ్యం అయ్యే పనేనా! లక్ష్మిని నాతోబాటు తీసుకుపోతే సరి! ఎలాగో నే క్లినిక్ పెట్టుకున్న బిల్డింగ్ ఊరికి కాస్త దూరంగా, ఐసొలేటెడ్‌గా వుంది. అదే బెటరనిపించింది.

'లక్ష్మీ! ఇక్కడ కాదు. నాతోబాటు వస్తావా నా రూమ్‌కి వెళ్ళిపోదాం. నేను మీ ఓనరుతో మాట్లాడుతాను' అన్నాను.

విప్పిన జాకెట్టు బొత్తాలు పెట్టుకుంటూ అంది 'కుదరదు బాబూ. ఇక్కడైతేనే వీలవు తుంది.'

'చూడు లక్ష్మీ. నీకు నా రూమ్‌లో ఎలాంటి ఇబ్బందీ కలగదు. తెల్లారి నేను స్వయంగా వచ్చి దిగబెడతాను' అభయమిస్తున్నట్టు అన్నాను.

'కుదరదు బాబూ! ఏమనుకోకండి' అందామె మళ్ళీ.

'ఏం నా మీద నీకు నమ్మకం కలగలేదా?'

'అది కాదు బాబూ! మా పెద్దబ్బాయికి వేడి వేడి కాఫీ నీళ్ళు పడి ఒళ్ళంతా కాలిపోయింది. చంటి పిల్లాడికి జ్వరం. ఇక్కడైతే మధ్య మధ్యలో వెళ్ళి ఎంటాడ్ని చూసుకురావచ్చు' అందామె. ఆమె కళ్ళల్లో కన్నీరు కదలాడింది.

'నీకు పిల్లలు కూడా వున్నారా?' బలహీనత స్థానంలో ఆత్రుత చోటు చేసుకుంది నాలో.

'అవును బాబూ' అందామె.

'మరి మీ ఆయన...'

'ఎప్పుడో నన్ను వదిలేసి, ఇంకోదానితో వెళ్ళి పోయాడు' బాధగా అందామె.

'మరి పిల్లాడికి ఒంట్లో బాగోకపోతే, ఇక్కడి కెందుకు రావడం?' కారణం తెల్సిందే అయిన ఆ ప్రశ్న అడగకుండా వుండలేకపోయాను.

'పొట్ట కోసం బాబూ! నా పొట్ట కోసం. నా పిల్లల పొట్ట కోసం' కళ్ళల్లోంచి ధారాపాతంగా కారిపోతున్న కన్నీటిని చీర చెంగుతో తుడుచు కుంటూ అందామె బరస్టయిపోయినట్టుగా.

అంతే! నాలో కోరిక పూర్తిగా చచ్చిపోయింది.

జేబులోంచి ఓ వంద నోటు తీసి, దానితో బాటు నా విజిటింగ్ కార్డు కూడా ఆమె కందించాను.

డబ్బు అయిష్టంగానే తీసుకుని, కార్డు చూపిస్తూ అడిగిందామె 'ఇదేంటి బాబూ!'

'అది నా విజిటింగ్ కార్డ్. నా పేరు, నా క్లినిక్ ఎడ్రస్సూ అందులో వున్నాయి. రేపు నీ పిల్లల్ని తీసుకుని తప్పకుండా నా క్లినిక్ రా! ఉచితంగా వైద్యం చేస్తాను' అంటూ ఆమె కళ్ళ ల్లోకి చూసాను. కన్నీటితో నిండిన ఆమె కళ్ళల్లో ఆ విచ్చిన రెండు కల్హార సరస్సుల్లో కృత జ్ఞతా భావం మెరిసింది.

నేను బయటకు వచ్చేసాను.

'కావాలని కాకపోయినా, మొత్తానికి లక్ష్మి నా రోగానికి మందు వేసింది!

ఆమె పిల్లలకి ఉచితంగా వైద్యం చేసి, కృతజ్ఞత తీర్చుకోవాల్సిన అవసరం నాకు లేదూ మరి!'

## నేల లాంటి ఓ నూలు చీర

గంటల తరబడి ఊపిరి నూలు వడుకుతూ
ఇలా ఈ గదిలో నేను
కుర్చీ యోగి మొదట్లో కునుకు నిషేధిస్తూ.
నిద్రకు బద్ధశత్రువు ఆశ
అనుక్షణ జాగ్రత స్వప్నం ఆశ.
కళ్లలో ఆశ రీళ్లలా తిరుగుతూంటే
కాలం గుడ్లప్పగిస్తుంది.
మెదడులోని ఒక్కొక్క రక్తకణం
ఓ సినిమా స్కోపు తెరవుతుంది.
అన్వయం లేని దృశ్యాలు దూకుతుంటాయి
అరికాళ్లకు బల్బులు వెలిగించుకుని.
సముద్రాల్లో అడవులు మొలుస్తాయి
అలలు సింహాల ముఖాలు తొడుక్కుని
ఆవులిస్తాయి గర్జాభినయంతో.
సముద్రం నురగలో స్నానం చేసిన మెరుపులు
తడి యిసకలో ఎండను వెలిగిస్తాయి.
ఎండలో మెరిసే తడి ఆరని అందం
ఉప్పునీటి నోటిని ఊరిస్తుంది తీయగా.
పొద్దెక్కిన గాలికి తిక్క ముదిరిపోయి
విరుచుకుపడుతుంది విసుగెత్తిన ప్రశ్నలా.
ఇమే 'జరీ' చీరలు పులుముకున్న ఊహ
వివస్త్ర అవుతుంది నగ్నసత్యం తాకిడికి.
జాలిపడ్డ కాలం అందిస్తుంది ఆ ఒంటికి
నేల లాంటి ఓ సాదా నూలు చీర.

\- డాక్టర్ సి. నారాయణరెడ్డి

# The Fastest Way For Your Savings To Grow...

## Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non Resident (FCNR – US dollars or pounds sterling) or Non Resident External (NRE – rupee) accounts.

## Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

## It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

## You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; no service charges to maintain account
* Deposits fully repatriable in dollars
* Loans freely available against fixed deposits
* Earn interest from day of deposit

CALL TOLL-FREE 1-800-227-4309

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57TH ST.) NEW YORK, NY 10022 • (212) 735-9600
42-08 MAIN STREET, FLUSHING, NY 11355 • (718) 445-3900
**LOS ANGELES:** 707 WILSHIRE BLVD., SUITE 1995, LOS ANGELES, CA 90017 • (213) 623-725(
**CHICAGO:** 19 LASALLE STREET, SUITE 200, CHICAGO, IL 60603 • (312) 621-1200



# Swarna Jewelers

284 Queen Anne Road, Teaneck, NJ 07666

**Phone: (201) 836 - 8802 Fax : (201) 836 - 4640**

*Dealers in*

**22 Kt / 24 Kt Jewelery & Gold**

Bangles
Coins
Chains
Bars
Rings
Kadas
Necklaces

We specialize in

**MAIL ORDER AND EXHIBITION SALES**

*Call for details on venue and time for*

EVENT NEAREST TO YOUR PLACE

**ALSO REGULAR PERSONALIZED SALE BY APPOINTMENT DURING WEEK DAYS BETWEEN 10 AM TO 8 PM**

**Krishna Rao & Jayabharathi Korapati**

- **Latest Designs**
- **Reasonable Price**
- **Excellent Workmanship**
- **Guaranteed Quality**

FROM ROUTE 80 E AND NJ TURNPIKE N: Take Exit 70, and follow 70B for Teaneck; Turn Left on Third Light for Queen Anne Road; FROM ROUTE 4: Take exit for Queen Anne Road. FROM NY CITY (WASHINGTON BRIDGE): Take Route 80 Local and Exit 70 and then Take Left on First Light and Left on Third Light for Queen Anne Road.

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this forum, Telugu Jyothi publishes 20 interesting questions and provides the answers elsewhere in this issue. This month's subject is SOLAR ECLIPSE. A total eclipse of the sun is always one of mature's most spectacular displays, but the one that occured recently on 7.11.91 is considered to be an extraordinary, both for tourists seeking entertainment and for scientists yearning to learn more about nature. Steve Maran of NASA said it was a "heaven sent astronomical event". Here are the questions :

1. What is an eclipse ?
2. What are occultation and transit ?
3. What is umbra and penumbra ?
4. The eclipse of 7.11.91 is considered as 'heaven sent'. Why ?
5. How many people would have watched the 'total solar eclipse' on 7.11.91
6. How often does solar eclipse occur ?
7. Why is solar eclipse seen along a south easterly path and not along any particular lattitude ?
8. When do you expect the next 'observable' solar eclipse in USA ?
9. What are Bailey's Beads ?
10. When is solar eclipse injurious to health (partial or total)?
11. Which is the best way to look at solar eclipse ?
12. When did India have solar eclipse last ?
13. When solar eclipse occurs, does it become totally dark, at least along the path of the eclipse ?
14. Earth rotates east to west. But solar eclipse appears on west first and then spreads to east. Why ?
15. What is the possible maximum duration of solar eclipse ?
16. What factors influence the duration and type (total/partial) of eclipse
17. How can scientists 'prolong' the duration of eclipse ?
18. Which is the earliest recorded solar eclipse ?
19. Indian superstitions include genetic defects produced by exposure of pregnant women to solar eclipse. Do you think so scientifically ?
20. What is 'corona' in reference to sun ?

Answers on page number.....37

$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$$

**SKYLINE**

**INTERNATIONAL TRAVEL CORPORATION**

307 East 44th Street, Suite 514
New York, NY 10017

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL
PROMPT & EXCELLENT SERVICE
COMPETITIVE AIR TRAVEL FARES

For More Information Please Call:
Mr. Vivian
Chairman

Tel: (212) 573-9016
(212) 370-9392
Tlx: (ITT) 4941370

Member of IATA

# T. RAPOOR, M.D.

Diplomate American Board of Pediatrics

**PEDIATRICS & ADOLESCENT MEDICINE**

(201) 238-6982
By Appointment

Parlin Center
777 Washington Rd.
Parlin, NJ 08859



# TINT OF GOLD, CO.

**Woodbridge, New Jersey**

(From the family of
Mangalagiri Seetharamaiah
Jewelers
Visakhapatnam, A.P. India)

Offering

CORAL BEADS
CORAL ROSES
JADE LEAVES

Wholesale & Retail Enquiries Welcome
Mail Orders Accepted
Will beat ANY PRICE

**Please call**
**(908) 855-0813**
**Evenings & Weekends**



ITS

## Independent Travel Services

We Handle:

Itinerary Planning

Airline, Hotel, and Cruise Reservations
Special Package Tours, Group and Charter Reservations
International and Domestic Tours
Rail Travel, Corporate Travel, Car Rentals
Airport- Hotel Transportation
Visas and Passports
And Club Med

We Determine The Best Rates According to Client Needs

Personal and Professional Travel Planning
Fully Computerized

We Also Provide Cruise Videos

All Major Charge Cards Accepted

Phone (215) 670-2668

1111 Independence Ct.
West Lawn, PA 19609
Prabha V. Maruvada
Travel Consultant



# MOVIE TIME

42-92 Main ST., FLUSHING, N.Y. 11355

**718 539 2214**

ORIGINAL

TELUGU MOVIES

WE DO CONVERSION:

PAL ↔ NTSC

WITHOUT COLOR DROP

WE CARRY

TAMIL, MALAYALAM & KANNADA
ALSO

WE SHIP BY U.P.S.

# మల్లెతోట

మాలతి పుట్టింటికి వచ్చి పదిరోజులైనా కాకుండానే, వనమాలి ఆమెకోసం రావడం అందరికీ బాగానే వుంది కాని, వచ్చినవాడు నాలుగు రోజులున్నా ఉండకముందే భార్యను తీసుకువెళ్తా ననడం ఎవరికీ నచ్చ లేదు. మాలతి తల్లి మీనాక్షి, కూతుర్ని చాటుకు పిలిచి "అంత మాత్రం నచ్చచెప్పలేవూ మీ ఆయనకి? వచ్చేనెల్లో పండగ వస్తూంది; తొలి పండక్కి ఎట్లాగూ మీరిద్దరూ వచ్చి భోంచేసి బట్టలు కట్టుకుని వెళ్ళాలాయె; ఇంతలో వెళ్ళడం, రావడం దేనికి? పండక్కి మీఅన్నయ్య వెళ్ళి ఆయన్ని పిలుచుకువస్తే, పండగయ్యాక యిద్దరూ వెళ్దురుగాని," అన్నది.

మాలతి 'సరే' నంది, కాని వనమాలి ఒప్పుకోలేదు- "నాకక్కడ తోచడం లేదంటే నమ్మవేం? నీకిక్కడ బాగానే తోస్తూంది లాగుంది; అందుకే వుంటా, నంటున్నావు," అని నిష్ఠూరమాడాడు. మాలతి నిస్స హాయంగా భర్త వెంట బయలుదేరింది. మాలతి తండ్రి రాజారావు సంతో షించినా, మీనాక్షికి మాత్రం ఒళ్ళు మండిపోయింది, కూతురి అసమర్థతకు.

మాలతికి పెళ్ళయి ఆరునెలలయింది. వనమాలితోడి సంసారం ఆమెకు చాలా హాయిగానే వున్నా, ఒక్కొక్కసారి, తీగమీద నడక నేర్చు కునే సర్కసు పిల్ల లాగ ఫీలయ్యేది. తండ్రి చెప్పించిన చదువుతో, నూరి పోసిన లోకరీతులతో, జీవిత సత్యాలతో మాలతి ఇరవై ఏళ్ళకే కన్యా సహజమైన హృదయలాలిత్యాన్ని కోల్పోయి మనోదార్ఢ్యాన్ని పెంచుకుంది. ఆమె ఆలోచనలు, ఆ వయసు అందరి ఆడపిల్లల వూహల్లాగా ఆకాశంలో తేలిపోయేవి కావు. పాతిపెట్టిన స్థంభాల్లాగా నిజమైనవిగా, నిలిచేవిగా వుండేవి. వనమాలి సంగతి వేరు. ఆడవాళ్ళలోనే అపురూపమైన భావ సౌకుమార్యం అతనికి జన్మతో వచ్చిన సంపద. పిల్లగాలికైనా కదిలి పోయే చిగురుటాకులాంటి దతని మనసు. అతనికి గుర్తు నిలవకముందే తండ్రి గతించడం, తల్లికి ఏకైక పుత్రుడు కావడం, రెండు తరాలకు సరిపడా ఆస్తి వుండడం అతన్ని రాటుతేలకుండా చేశాయి. పెళ్ళిచూపులకు వెళ్ళిన వనమాలి కోమలవల్లికలాంటి మాలతిని చూసి ముగ్ధుడయ్యాడు.

నవ్వీనవ్వని ఆమె పెదవులు వికసితా వికసితమైన గులాబిని గుర్తు తెస్తే పారవశ్యం పొందాడు. బి. యస్సి. పరీక్ష అయిన వారానికే పెళ్ళ యింది మాలతికి. వెంటనే అత్తవారింటికి వెళ్ళింది. వేసవికాలం, మల్లె పూలలో ముంచి లేవనెత్తాడు భార్యను వనమాలి. అతడు ప్రొద్దున సాయంత్రం తోటపని స్వయంగా చూసుకునేవాడు. మాలతి కొత్త కొత్త తీరాక ఒకరోజు భర్త తోటలో వుండగా వెళ్ళింది. వనమాలి సంబరంగా ఒక సంపెంగపువ్వు కోసి భార్యకిచ్చాడు. క్రమంగా ప్రతిరోజూ భర్తకు తోటపనిలో సాయం చెయ్యడం అలవాటయ్యింది మాలతికి.

ఓ రోజు గాలిపాటుకు మాలతి చీరచెంగు గులాబిముల్లుకు తగులు కున్నది. ఎవరో లాగినట్లు కాగా 'అబ్బా' అన్నది. వనమాలి మురిపెంగా ఆమె కొంగు విడిపిస్తూ, భార్యను నిలువెల్లా పరికిస్తూ: "మాలతీ, సుగాత్రీ!" అన్నాడు తన్మయంగా. ప్రొద్దున, సాయంత్రం స్వయంగా పూలు కోసి భార్య కిచ్చేవాడు. "మాలతీ! ఏడు వారాల సొమ్ములు యివ్వ

విజయలక్ష్మి రామకృష్ణన్.. RAPID CITY
SOUTH DAKOTA

లేను కాని, ఏడు వారాల పువ్వు లివ్వగలను నీకు," అనేవాడు, తన తోట లోని రకరకాల పూలను గర్వంగా చూస్తూ. శుక్లపక్షాన ఒకనాటి సంధ్య వేళ వనమాలి తోటలోని అన్ని రకాల పూలుకోసి, భార్యకిచ్చి, 'మాల కట్టి పెట్టుకో' మన్నాడు. మాలతి పూలు కడుతుంటే కన్నార్పకుండా చూస్తూ, "పూలు కట్టడం యింకో రకంగా రాదా నీకు? రోజూ ఇల్లాగే కడతావేం?"

మాలతి తెల్లబోయింది. "మీరు మరీనూ, పూలు యింకెట్లా కడతారండీ?" అన్నది.

వనమాలి దిగ్గున లేచివెళ్ళి, అల్మారాలోంచి ఒక పుస్తకం తీసు కొచ్చాడు. కాసేపు వెదికి ఓ పేజీ తీశాడు. అట్టమీద పేరు చూసింది మాలతి. విశ్వనాథవారి ఏకవీర. ఏకవీర రెండుదారాలతో బిగించినదట పూలన్నీ. ఒక దారం లాగితే మాల పెద్దదై అన్ని పూలూ కనపడతా యట. రెండో దారం లాగితే మాల కుదించుకుని చిన్నపూలన్నీ పెద్దపూల చాటున దాక్కుంటాయట! కనిపించని పూల వాసనకు ఆశ్చర్యం కలగదూ?

మాలతి నవ్వి "ఇదంతా నిజమంటారా-కవి చమత్కృతి గాని! ఏమో! యిటువంటి పూమాల నే నెరుగను. నా దగ్గర వున్న చేతిసంచులు మాత్రం యిట్లాగే ఒక దారానికి తెరుచుకుని, ఇంకో దారానికి మూసు కుంటాయి." అన్నది.

ఓ సాయంత్రం వనమాలి మొల్లపూలు కోసుకొచ్చి భార్య చేతి కిచ్చాడు. మాలతి మాల కడుతూ "ఇది తెలుగు పువ్వుకాదు, మద్రాసు పువ్వు," అంది.

వనమాలికి ఒళ్ళుమండి, "ఔను, మొల్ల రామాయణం అరవంలో వ్రాసింది!" అన్నాడు. అతని కోపానికి నవ్వు వచ్చింది మాలతికి. "ఔను మాలతీ! మొల్లపూలే కుందపుష్పాలు. కుందమాల నాటకం చది వావా నువ్వు? తెలిగ్గా బిడ్డను ఎత్తుకుంటే రోజూ ఒక కుందమాలను కాను కిస్తానని గంగానదికి మ్రొక్కుకుందట నెలలు నిండిన సీత. వాల్మీకి, ఆశ్రమంలోని స్త్రీలకు, స్నానాలవేళ పురుషుల కళ్ళబడకుండా వరమిచ్చా డట. ఒకరోజు రాముడు ఆ దారిన వస్తుంటే స్నానం చేస్తున్న సీత భర్తను చూసిందట. ముఖం కడుక్కుని మంచినీళ్ళు త్రాగుదామని రాముడు గంగనీళ్ళు దోసిలి పట్టాడట. గంగా తరంగాలు కుందమాలను రాముని దోసిటిలోకి చేర్చాయట. ఆయనకు సీత తనూస్పర్శ గుర్తుకు వచ్చి ఒళ్ళు ఝల్లుమందట. కుందమాలను ఆశ్చర్యంగా చూస్తూ, యిట్లా పూలు కట్టడం నా సీతకు తప్ప ఎవరికీ రాదే! యిట్లా వచ్చిందిక్క డకు?' అనుకున్నాడట. భార్యను తల్చుకుని వాపోయాడట. అంతటి దీర్ఘ వియోగంలో కూడ భర్తకు తనమీద అనురాగం అంతరించలేదని తెలుసు కున్న సీత సంతోషాన్ని వూహించుకో!" అన్నాడు వనమాలి.

మాలతి భర్తవంక చూస్తూ, "అన్నిటికన్నా విచిత్రం - మీరింతటి సాహిత్యాభిలాషులు, సౌందర్యారాధకులూ కావడం; నేను ఫిజిక్సులో డిగ్రీ తీసుకోవడం!" అన్నది.

"ఔను, నీ కంఠ మాధుర్యానికి మీ నాన్నగారు నీకు సంగీతం చెప్పించి వుంటే, లోకానికి సేవచేసి వుండేవారు! ఐనా ఫిజిక్సయితే నేం, కెమిస్ట్రీ అయితేనేం, ప్రకృతి సౌందర్యంలో ఆసక్తి కలిగి వుండడానికి ఏమి అడ్డు? ఆ మధ్య సి. వి. రామన్, గులాబిపూల రంగుల గురించి ఒక పెద్ద వ్యాసం వ్రాశారు: అందాన్ని చూడగలగాలే కాని అన్ని పూలూ అందమైనవే! ఎంకి గరిటపూలు మాలకిస్తేదట!" అన్నాడు వనమాలి.

పువ్వు తావిలాగ కలసిపోయిన కొడుకు కోడళ్ళను చూసి మురిసి పోయింది వనమాలి తల్లి.

సుఖం, ధనంకన్నా చంచలమైనది. రెండేళ్ళు తిరక్కుండానే మాలతి నుదుటి బొట్టు చెరిగిపోయింది. స్నేహితుని పెళ్ళికోసం ప్రయాణ మైన వనమాలి పెళ్ళిల్లు చేరకుండానే రైలు ప్రమాదంలో మరణించాడు. "మామిడిచెట్టు-మాధవీలత" చందమైంది మాలతి బ్రతుకు. వనమాలి తల్లి మీనాక్షితో "కొడుకు పోయినా కోడలు నాకు బరువు కాదు. కాని ఒకరి కెదురుగా ఒకరం కూర్చుని ఏడవడంకన్నా చేసేది ఏముంది? తీసుకు వెళ్ళండి. మళ్ళీ చదివిస్తారో, మళ్ళీ పెళ్ళి చేస్తారో మీ యిష్టం! ఎక్కడైనా అది సుఖంగా వుంటే చాలు," అన్నది.

మాలతి పుట్టింటికి వచ్చి ఆరునెలలైనా దుఃఖం నుంచి తేరుకో లేదు. మాలతి అన్న ప్రకాశానికి చెల్లెలి దుఃఖం భరించరానిదిగా తయా రైంది. ఏకైక పుత్రిక వైధవ్యం అసహనమయిపోయింది మీనాక్షికి. ఎన్నడూ భర్త మాటకు బదులాడని మనిషి చీటికి మాటికి భర్తమీద విసు క్కుని కోపం చల్లార్చుకోడం మొదలుపెట్టింది. రాత్రిళ్ళు రెండు గంటల దాకా చదివే కూతుర్నీ, అందుకు ప్రోత్సహించే భర్తనూ చూచి "ఆడ పిల్లలు ఆడుతూ పాడుతూ చదివితే చాలదుటండీ? క్లాసు రాకపోతే కొంప అంటుకునే దేముంది?" అనేది.

రాజారావు "ఎట్లాగూ చదువుతున్నది కనుక ఆ డిగ్రీ కాస్తా గట్టి గానే వుండడం మంచిది. ఏరోజు ఎట్లా వస్తుందో ఎవరికి తెలుసు? మా అక్కను చూడు మీ చెల్లెల్ని చూడు. మన పిల్లకటువంటి కష్టాలు రాకూ డదు," అనేవాడు. రాజారావు అక్క బాలవితంతువు; జీవితమంతా రాజా రావు పెద్దన్న యింట్లో వంట చేస్తూనే గడిపింది. మీనాక్షి మరిది త్రాగి వచ్చి భార్యను కొడుతుంటే, ఆ యిల్లాలు పడలేక పిల్లలతోసహా పెళ్ళి పుట్టింట్లో స్థిరపడిపోయింది. "చిన్నప్పటినుంచి మీ మనసులో, మాటలో మీ అక్క గతి మెదలి మెదలి నా బిడ్డకు అదే గతి పట్టింది. అంతా మీ నోటిచలవే!" అని పోట్లాడేది మీనాక్షి భర్తతో. రాజారావు కూతుర్ని జీవించడానికి తయారుచెయ్యకుండా, జీవితాన్ని ఎదుర్కోడానికి తయారు చేశాడు. చివరకు పూర్తిగా ఓడిపొయ్యాడు. పదేళ్ళు తండ్రి యిచ్చిన శిక్షణ అంతా రెండేళ్ళ భర్త సాహచర్యభాగ్యాన, నామరూపాలు లేకుండా పోయింది. ఆడపిల్లలకోసం డబ్బే కాదు, బుద్ధి ఖర్చుపెట్టడంకూడ దండగే! కూతుర్ని యం. యస్సి. చదవమంటే, చదవనని భీష్మించుకు కూర్చుంది. తండ్రి నయానా, భయానా చెప్పినా వినలేదు. రాజారావు కళ్ళ నీళ్ళు తిరగ్గా భార్యతో "చచ్చిన పాముని మీనా! ఎందు కింకా నన్ను కొడతావు?" అన్నాడు.

మాలతి అన్న ప్రకాశం, చెల్లెల్ని బుజ్జగించగా, బుజ్జగించగా ఒక నాడు, "అన్నయ్యా! మనింటి ప్రక్క ఖాళీస్థలానికి కొత్త చుట్టూ ముళ్ళ తీగ వేయిద్దామా?" నాకు మల్లెతోట వేసుకోవాలనుంది," అన్నది. ప్రకాశం ఆశ్చర్యంగా "హాయిగా యం. యస్సి. చదవకుండా మల్లెతోట ఏమిటమ్మా?" అన్నాడు.

మాలతి కళ్ళనీళ్ళు ఆపుకుంటూ "అన్నయ్యా! నన్ను వాన్ని, వారికి కాళ్ళు కడిగి కన్యాదానం చేశారు: యింకేమి హక్కుంది మీకు నా మీద? యం. యస్సి. చదివితే పుట్టింటికి విశ్వాసపాత్రురాల నవుతాను. మల్లెతోట పెంచితే నా భర్తకి 'లాయల్టీ' చూపిన దాన్నవుతాను" అంది. ప్రకాశం తన చెల్లెలు యింత గాఢంగా భర్తను ప్రేమించినదని వూహించ లేదు. ఎట్లయినా ఆమె మనసు కొత్త బాగుండడమే కావలసినదని మల్లె తోట వెయ్యడానికి ఏర్పాట్లు చేశాడు. చెల్లెల్ని వెంటబెట్టుకుని నర్సరీ లన్నీ తిరిగి, రకరకాల మల్లెలు, జాజులు, పారిజాతాలు తీసుకువచ్చి నాటించాడు తోటలో. రోజూ రెండుపూటలా తోటపని స్వయంగా చూడ్డంతో మాలతికి ఆకలై, మామూలుగా భోంచెయ్యడం మొదలు

పెట్టింది. మీనాక్షి కిచే పదివే లనిపించింది. ఆరునెల లయ్యేప్పటికి ఒక జొడుమల్లె అంటు మొగ్గ తొడిగింది. మాలతికి పట్టరాని సంతోషం కలిగింది. మొగ్గ పెద్దవుతుంటే రోజుకు పదిసార్లయినా వెళ్ళి చూసేది. తన గదిలోకి వెళ్ళి వనమాలి ఫొటో ముందు నిలబడి, యింకా వారం రోజులాగు, ఇంకా నాలుగురోజు లాగు, ఇంకొక్క రోజాగు, నా మొదటి మల్లెను నీకు చూపిస్తా; నీ కిస్తా" నసేది. వేరే ధ్యాస లేకుండా, అస్తమానం తోటచుట్టూ తిరిగే కూతుర్ని చూచి "రెండేళ్ళ కాపరానికి ఒక నలుసైనా కలిగివుంటే, యింత పిచ్చనబడేది కాదు," అనుకునేది మీనాక్షి కళ్ళు తుడుచుకుంటూ.

ఒకసారి ప్రకాశం ఏదో పనిమీద ఢిల్లీ వెళ్ళివస్తూ ఒక మల్లెలంటు తెచ్చిచ్చాడు చెల్లెలికి. దాని ఆకులు క్రోటన్ ఆకుల్లాగా పైన పచ్చగా అడుగున ఎర్రగా వున్నాయి. పేరు 'నక్షత్రమల్లె' అని చెప్పాడు. తొట్టిలో నాటింది మాలతి. వారం రోజులకే ఆకులన్నీ రాలిపోవడం, కొత్తచిగురు రాకపోవడం చూచి బెంగపడింది మాలతి. ప్రకాశం ఎగ్రికల్చరల్ కాలేజీలోని పేథాలజిస్టుకు చూపించాడు మల్లెమొక్కను. ఆయన పరీక్ష చేసి "దీనికి జబ్బేమీ లేదు. మీరు తొట్టిలో పోసిన మట్టి దానికి సరిపడదులాగుంది. యీ జాతిమల్లెకు ఏరకం మట్టి కావాలో హార్టికల్చరిస్టు నడగండి, చెప్తారు," అన్నాడు. ఆ సాయంత్రం హార్టికల్చర్ ప్రొఫెసరు డాక్టరు మురారిని యింటికి తీసుకువచ్చి చూపించాడు. ఆ తోట చూసి ఆయన "కమర్షియల్ పెంపకమా?" అనడిగాడు. ప్రకాశం ఒంటరిగా మురారికి చెల్లెలి దీనగాథ వినిపించాడు.

మురారి శ్రద్ధవలన నక్షత్రమల్లె చిగురు వేసింది: మాలతి సంతోషంగా మాస్టారూ, మీ మేలు మర్చిపోలేను;" అంది. మురారి ఆశ్చర్యంగా "ఏమిటమ్మా అంత సీరియస్‌గా తీసుకుంటావు. పోనీ ఆ అంటు చచ్చిపోయిందే అనుకో: దానికి బెంగపడ్డం దేనికీ?" అన్నాడు.

"అట్లా అనకండి మాస్టారూ! నేను బ్రతికుండగా ఈ తోటలో ఒక్క మల్లెమొక్క గూడ చావగూడదు," అంది మాలతి.

ఆ యింటి స్నేహితు డయ్యాడు మురారి. తరచు వచ్చి తోట చూసివెళ్ళేవాడు. మాలతికి మల్లెలంటు త్రొక్కడం గ్రాఫ్టు (grafting) చెయ్యడం నేర్పాడు. నక్షత్రమల్లె పూసింది. కాని రోజు నాలుగు పూలకంటే ఎక్కువ పూసేది కాదు. మురారి ఆలోచించి సమృద్ధిగా పూసే తీగమల్లెను, నక్షత్రమల్లెను కలిపి గ్రాఫ్టు చేసేడు. క్రొత్త అంటు పూలకు వచ్చి, ఆకు కనపడకుండా పూలు పూసింది. మాలతి పొంగిపోయింది. "దీనికి ఏం పేరు పెడదాం మాస్టారూ?" అనడిగింది.

మురారి "అడుగు మల్లె" అన్నాడు.

మాలతికా పేరు నచ్చలేదు. "అదేం పేరు?" అన్నది.

"ఔనమ్మా! అడుగుకు మించి ఎదగకుండా పూలుపూసే మల్లె మరి" అన్నాడు. ఒకనాడు మురారి రెండు మల్లెజాతులను క్రాస్‌చెయ్యడం చూసిన మాలతి ఆతడు వెళ్ళిం తర్వాత మరి రెండు జాతులు తను క్రాస్ చేసి, మర్నాడు మురారి రాగానే ఆ సంగతి చెప్పింది. మురారి నవ్వి "నువ్వు చేసింది దండగ పని!" అన్నాడు.

"అదేమిటి మాస్టారూ?" అంది మాలతి.

"ఔను మాలతీ! మల్లెల్లో నాలుగయిదు రకాల్లోతప్ప గింజ పట్టదు. గింజపట్టని జాతుల్ని నువ్వు క్రాస్‌జేసి ఏమి లాభం? నువ్వు గ్రాఫ్టు చెయ్యటం బాగా నేర్చుకో" అన్నాడు. మాలతి కష్టపడి చేసిన ప్రయోగాల్లో ఒక్కటి మాత్రం ఫలించింది. జాజిపువ్వు, మొల్లపువ్వు కలిపి చేసిన చెట్టు బ్రతికి మొగ్గ తొడిగింది. జాజికన్నా చిన్న పువ్వు, మొల్ల కన్నా పెద్ద పువ్వు. రెండు పరిమళాలు జోడించుకుని పువ్వుపూసింది. ఆ అంటుకు మాలతి "వనప్రియ" అని పేరు పెట్టింది. మురారి కళ్ళు చెమ్మగిల్లాయి. "యింత గాఢమైన అనురాగాన్ని పొందగల్గిన నీ భర్త ఎంత అదృష్టవంతుడో, అంతటి అనురాగాన్ని అనుభవించలేక పోయినందుకు అంతటి దురదృష్టవంతుడు?" అన్నాడు. మాలతి గాలి తాకిన లతలాగా కదిలిపోయింది. "మాస్టారూ! ఒక నిజం చెప్తాను మీకు-కన్‌ఫెషన్ అనుకోండి. నా భర్త నన్ను ప్రేమించారు; ఆరాధించారు. ఆయన వున్నపుడు నేను చూపింది కేవలం కృతజ్ఞత. పెళ్ళయినపుడు నా మనసు రాయికన్నా భిన్నమైనది కాదు. లోకంలో దాంపత్యమే నిజం. అందులో స్నేహ సౌహార్ద్రాలు సహజం. కాని ప్రేమ చాలా అరుదైనదనుకున్నాను. ఒక్కోసారి ఆయన నా కోసం పడే ఆరాటం, నాకు అర్థం లేనిదిగా, విసుగ్గా అనిపించేది. కాని ఆయన కళ్ళలోని ఆరాధన, వేడుకోలు చూస్తే కృతజ్ఞత, జాలీ పొంగివచ్చేవి నాకు నా కిష్టంలేని ఎన్నో పనులు నోరు మూసుకుని చేసేదాన్ని ఆయన సంతృప్తికోసం: ఆయన నిద్రపోయేటప్పుడు నామీద నాకు అసహ్యం కలిగేది- 'ఎందుకింత బానిసగా తయారవుతున్నా నని!' మళ్ళీ తెల్లవారి లేస్తే వారి కళ్ళు నన్నూ, నా మనసునూ జయించేవి. క్రమంగా వారి సాహచర్యంలో నా హృదయం కరిగిపోయింది. నాకు ప్రేమించడం అంటే ఏమిటో తెలిసివచ్చింది. ప్రేమ పొందడంకన్నా ప్రేమించడం ఎంత బాగుంటుందో తెలిసింది. సరిగ్గా ఆ తరుణంలోనే వారు నాకు లేకుండా పోయారు. కరిగిన నా హృదయం మళ్ళీ ఘనీభవించలేదు. బ్రతికుండగా ప్రేమించలేకపోవడం నా దురదృష్టమో, వారి దురదృష్టమో నాకు తెలియదు. పాపపరిహారంగా నా శేషజీవితాన్ని వారి స్మృతితోనే నింపుకోవాలనుకున్నాను." తన్నది ఏడుస్తూ. పాతికేళ్ళన్నా నిండని మాలతి వైధవ్య దుఃఖం మురారి మనసును కలచివేసింది.

ఒకనాడు మురారి వచ్చి అరగంటైనా, మాలతి గదిలోంచి బైటకు రాలేదు. ప్రకాశం చెల్లెల్ని పలుసార్లు పిలిచాడు. ఆమె రాలేదు. ఆశ్చర్యంగా మురారిని వెంటబెట్టుకుని "రండి చూద్దాం. ఏం తపస్సు చేస్తోందో," అని వెళ్ళి చెల్లెలి గది తలుపులు దబదబా బాదాడు. కాసేపటికి మాలతి తలుపు తీసింది. ప్రకాశం, మురారి మ్రాన్పడిపోయారు. మాలతి మాట్లాడకుండా గదిలోకి వెళ్ళిపోయింది. సరిగంచు పట్టుచీర కట్టుకుంది. జడలో మల్లెపూలు పెట్టుకుంది. నుదుట బొట్టు పెట్టుకుంది. ప్రకాశం నెమ్మదిగా తలుపులు చేరవేసి వెళ్ళిపోయాడు. మురారి మళ్ళీ నాలుగో రోజు వచ్చాడు. మాలతితో, తోటలోకి వెళ్ళాడు. కాని ఆమెతో సహజంగా మాట్లాడలేక పోయాడు. మాలతి నవ్వుతూ "మాస్టారూ! ఏమి టాలోచిస్తున్నారు? మొన్నటి నావేషం గురించా?" అంది.

మురారి వింతగా చూచాడామె వంక. బదులు చెప్పలేదు. "మాస్టారూ! ఆ రోజు మావారి పుట్టినరోజు. వారి కిష్టమైనట్లు అలంకరించుకుని; వారి ఫోటోకు ఒక మల్లెదండ వెయ్యడంకన్నా నేను వారికేమివ్వగలను చెప్పండి? ఆరోజు కట్టుకున్న నెమలికంఠం చీరంటే వారికి యిష్టం. అది కట్టుకున్నరోజు 'మాలతీ మయూరీ' అని పిలిచేవారు ముద్దుగా. వారి పుట్టినరోజున ఏడుస్తూ ఎట్లా కూర్చోను? ఎప్పుడైనా నా కళ్ళ నీళ్ళు తిరిగితే వారికి బోలెడంత కోపం వచ్చేది, చిరాకు పడిపోయే వారు: నిజం, ఆ రోజంతా నేను ఏడవలేదు. నవ్వుతూ వారి ఫోటో ముందు కూర్చుండిపోయాను" అన్నది మాలతి.

మాలతికి మురారి దగ్గర గతించిపోయిన అనుభవాలు బిగ్గరగా గుర్తుకు తెచ్చుకోవడం అలవాటయింది. "అస్తమానం నన్ను పిలుస్తుండేవారు మాస్టారూ! ఒకసారి 'ఎందుకండీ అట్లా విసుగులేకుండా పాస్తుడూ పిలుస్తూనే వుంటారని' విసుక్కున్నాను. దానికి 'ఏం పిలిస్తే? నాకునువ్వంటే యిష్టం, నీ పేరంటే యిష్టం! నామీద దయదలచి మీ అమ్మా నాన్నా నీకు చాలామంది తెలుగువాళ్ళ లాగ ధనలక్ష్మి, గజలక్ష్మి వెంకటలక్ష్మి అని పేరు పెట్టలేదు. నీ పేరు ఎంత బాగుంది? కాళిదాసుక్కూడా యిష్టంమాలతీ పుష్పాలంటే; ఆయన నాయికలు లోధ్రపుష్పాల పుప్పొడిని చెక్కిళ్ళ కద్దుకునేవారట. కదంబపుష్పాలు, మాలతి మొగ్గలు తల్లో ధరించేవారట. కర్ణాభరణాలుగా ధరించిన శిరీషపుష్పాల కేసరాలు ఆ ముద్దరాళ్ళ చెక్కిళ్ళను తాకుతుండేవట. చేత్తో తామరపువ్వు పుచ్చుకుని ఒయ్యారంగా నడిచేవారట. మాలతీ! ఋతుసంహారం చదివావా నువ్వు? ఎన్నిరకాల చెట్లు - ఎన్ని పుష్పాలు-ఎన్ని పరిమళాలు! మన దేశంలోని ప్రకృతి సౌందర్యాన్నంతా దోచుకుని కావ్యాలు వ్రాశా డాయన.' అన్నారు. వారికి ఊళ్ళు తిరగడం అంటే సరదా: ఎన్ని ఊళ్ళు తిరిగామో లెఖ్ఖలేదు. చూసిన ఒక్కొక్క వూళ్ళోనూ గుర్తుకు ఒక చీరో, గాజులో, ఆఖరికి చెప్పులైనా కొనేవారు నాకు. ఓనాడు తొమ్మిది గజాల పూనాచీర కచ్చపోసి కట్టుకోమన్నారు. కట్టుకుని వస్తే, రాళ్ళకమ్మలు తీసి ముత్యాలకమ్మలు పెట్టుకోమన్నారు. ఇంకోరోజు అద్దాలఢాకా చీర బెంగాలీ కట్టు కట్టమన్నారు. కాళ్ళకు పారాణి పెట్టుకుని క్రొత్తచీర కట్టుకున్నాను-మురిపెంగా చూస్తూ, బల్లమీదున్న తాళాలగుత్తి తీసి నా చెంగుకు ముడివేశారు. ఇంకోరోజు తిరువనంతపురంలో కొన్న సరిగంచు పంచె వల్లెవాటు వేసుకున్నాను. జడ విప్పి జారుముడి వేసుకో అన్నారు. నా తల్లోకి పూలు వారే కోసిచ్చేవారు మాస్టారూ! ఒకరోజు గులాబులు, ఇంకోరోజు సంపెంగలు, ఇంకోరోజు మొగలిరేకులు, మరునాడు పొగడపూలు, సాయంత్రాలు మాత్రం మల్లెలూ, జాజులే యిచ్చేవారు. ఒకరోజు సాయంత్రం జుట్టు దువ్వి క్రొత్తరకంగా ముడి వేసుకుని ఒక ప్రక్కగా కటక్ ఫిలిగ్రీ పనిచేసిన వెండి తామర పువ్వు గుచ్చుకుని తోటలోకి వెళ్ళాను. వారు నన్ను చూచి వెండి పువ్వు తీసేసి అక్కడ ఒకేఒక పెద్ద మల్లెపువ్వు పెట్టారు. నేను చిన్నపుచ్చుకున్నానేమోనని నా కళ్ళల్లోకి చూస్తూ, 'మగువ తల్లోని ధవళపువ్వును శిఖరాగ్రాన చంద్రోదయంతో పోలుస్తాడొక కవి' అన్నారు. వారికి రసగుల్లా అంటే మహాఇష్టం మాస్టారూ! అందుకని తరచు చేస్తుండేదాన్ని. ఒకరోజు నేను వంటింట్లో వుండగా వచ్చా రాయన. విరిగిన పాలు మూట కడుతుండగా చూశారు. 'అదేమిటి, పాలుఅన్నీ విరిగి పోయాయా' అనడిగారు. 'విరగలేదు, నేనే విరిచాను. పాలు విరగ్గొట్టకుండా రసగుల్లా లెట్లావస్తాయి? అన్నాను. ఆయన బాధగా 'అమృతంలాంటి పాలు విరగ్గొట్టి చేస్తారా రసగుల్లాలు? అవెంత రుచిగా వున్నాసరే, యిహ నేను తినను' అన్నారు. చూడండి మాస్టారూ! మాయింట్లో వాళ్ళక్కూడా చెప్పని సంగతులన్నీ మీకు చెప్తున్నా. నేను వెకిలిదాన్ననీ, సిగ్గులేనిదాన్ననీ అనుకోరుగదా?" అనడిగింది మాలతి.

కొంచ ఆశ్చర్యంగా "సరేగాని మాలతీ! నాతోమాత్రం ఎందుకు చెప్పాలనిపించింది నీకు?" అన్నాడు మురారి.

నవ్వుతూ, "నేను నిజం చెప్తే మీరేమీ అనుకోరుగదా! యీ

కబుర్లే మా అమ్మకు చెప్పాలనుకోండి-మాఅమ్మ సంతోషించదు, ఏడుస్తుంది. ఆ సరదాలు యీరోజు లేకుండా పోయినవన్న విచారమే ఆమె అనుభవించగలదు; గాని, ఆరోజుల్లోని అందాన్ని, ఆనందాన్ని గుర్తించి సంతోషించలేదు. మీరు నాకు పరాయివారు కనుక యీ విషయాల్లో మీకు విషాదం తోచ దనుకున్నాను." అన్నది; దిగులుముఖం పెట్టి మాలతి.

"మీరు పరాయివారు" అని ముఖం యెదట చెప్పగలిగిన ఆమె మనస్శుద్ధికి మురారి సంతోషించాడు. భర్తతో గడిపిన అనుభవాలు యితరులతో చెప్పుకుంటే ఆమెకు మళ్ళీ అనుభవించిన ట్లుండేమోనని భావించాడు.

మురారి సలహాలతో అభివృద్ధి చెందిన మల్లెతోట ఊరంతా ప్రసిద్ధమయిపోయింది. పూర్వం మురారికి ఫలజాతుల్లోనే తప్ప పూల మొక్కల్లో అట్టే ఆసక్తిలేదు. మాలతికోసం పడిన శ్రమలో అతడు మల్లెజాతిగురించి చాలా చదివాడు; చాలా ప్రయోగాలు చేశాడు; చాలా నేర్చుకున్నాడు. ఒకనాడు అర్ధరాత్రి ఆకస్మికంగా ఒక ఆలోచన వచ్చిందతనికి. ఆ తర్వాత ఆరునెలలు కష్టపడి "మల్లెలు-జాజులు" అని ఒక పుస్తకం వ్రాశాడు. అచ్చయింది. తొలిపల్లుకులో "ఆ పుస్తకం వ్రాయటానికి ఉత్సాహం, మాలతి ప్రోత్సాహంవల్ల కలిగిన"దని వ్రాశాడు. అది మొదలైంది చెడ్డరోజులకు. యూనివర్సిటీలో విద్యార్థులు, తోటి అధ్యాపకులు, క్రమంగా ఊళ్ళోవాళ్ళు గుసగుసలు, వ్యంగ్యోక్తులు, నవ్వుకోడాలు మొదలుపెట్టారు. "విరజాజుల అందం వితంతు వ్యవహారంలో తెలిసొచ్చిందట పాపం!" అన్నారంతా. మురారి భార్య నానా ఏడుపు ఏడ్చి 'మీరింక వాళ్ళింటికెళ్ళి ఆ పిల్లను చూస్తే నేను నూతిలో దూకుతాను.' అన్నది. వారం తిరక్కుండా ప్రకాశం మురారిదగ్గరకెళ్ళి "ఇంత పెద్ద వారు మీరు. మీకు లోకరీతులు నేను చెప్పవలసినవాణ్ణి కాదు. నా చెల్లెలి బ్రతుకు ఎంతటి దీనమైందో మీకు తెల్సు. దాన్నిట్లా నలుగురిలో నవ్వులపాలు చెయ్యడం భావ్యమా? పెద్దవారు మీరు, మీ కూతురికి వుండదగ్గ వయస్సు దానికి! మీ కీ చాపల్యమెలా కలిగింది?" అన్నాడు.

మురారికి ప్రకాశాన్ని చూస్తే అసహ్యమేసింది.

"ప్రకాశం! నాలుగురోజుల క్రిందట నా భార్య నాతో యీ విషయమై పోట్లాడింది. అట్టే చదువుకోనిది, అర్భకురాలు అని సరిపెట్టుకున్నాను. నువ్విలా మాట్లాడ్డం వింతగావుంది నాకు. మాలతి నా జీవితంలోకి రాకపోతే నాకు మల్లెలఅందం, జాజుల పరిమళం నిజంగానే తెలిసేవికావు. ఆమాట వ్రాయడం ఆమెకు నా కృతజ్ఞత చెప్పుకోవడంగా భావించాను. నిజంగా నాలో చాపల్యమే వుంటే, అట్లా వ్రాయగలిగే సాహసం నాకుండేదికాదు. భయపడకు, మీ యింటి ఛాయలకు రానులే యింక." అన్నాడు మురారి.

పదిరోజులుగా మురారి రాకపోవడంతో మాలతికి తోచలేదు. క్రొత్తగా చేసిన గ్రాఫ్టు మురారికి చూపించాలనుకుంది. విరజాజికి ఏదో పురుగుపట్టి ప్రతిమొగ్గా వంకర తిరిగిపోతున్నది. బెంగపడ్డది మాలతి. అన్న దగ్గరకు వెళ్ళి "మాస్టారొచ్చి చాలారోజులయిం దన్నయ్యా, వెళ్ళి పిల్చుకు వస్తావూ?" అంది.

చిరాకుతో "మాలతీ బుద్ధి వుందా నీకు? మాస్టారు రాకపోతే మల్లెతోట వుండదా? వుండకపోతే నాశనం గాన్లియి! ఊరువాడంతా నవ్వుతున్నారు ఆయన్నీ, మనల్నీ చూసి. ఆయనతో నువ్వు అంత చనువుగా ఎందుకుండాల్సివచ్చింది? మాస్టారింక మనింటికి రారు. రాకూడదని ఆయన భార్య ఆంక్ష పెట్టిందట. నేన్కూడా చెప్పాను-యిహ మనింటికి రావద్దని." అన్నాడు ప్రకాశం.

ప్రకాశానికి అనుకోకుండా ఒక రోజు చూచిన మాలతి తిలకపుష్పధారణ గుర్తుకువచ్చింది. చెల్లెలు మళ్ళీ సుమంగళి అయితే సంతోషించగల ప్రకాశం, ఆ ప్రేరణ మురారి స్నేహంవల్ల కలిగిందేమోనని చిరాకుపడ్డాడు. మబ్బులేని పిడుగుకు తట్టుకోలేకపోయింది మాలతి. గదిలోకి వెళ్ళి తలుపు మూసుకుంది. భర్త ఫోటో ముందు కూర్చుని ఏడ్చింది. "చూడు వనా! నువ్వు భేని అలుసు చూసుకుని మసిపూస్తున్నది నాకు లోకం! మల్లెపువ్వులో మధువే కాని విషముంటుందా వనా? నే నేం చెయ్యను? నువ్వు నాకు దక్కలేదు. నీ స్మృతిగా నిలుపుకున్న మల్లెతోట కూడ నాకు దక్కదా? రోజూ ని న్నలంకరించే యీ మల్లెల పరిమళంలో మార్పు తోచిందా ప్రభూ! నే నేం చెయ్యాలి చెప్పు?" అని ఏడుస్తూ సొమ్మసిలిపోయింది.

మరునాడు తెల్లవారి కాఫీకి రాలేదు మాలతి. మీనాక్షి కూతురి గదిలోకి వెళ్ళి కెవ్వున కేకవేసింది. రాజారావు, ప్రకాశం పరిగెత్తారు మాలతి గదిలోకి. మీనాక్షి మాలతిమీద పడి ఏడుస్తోంది. మాలతి మంచం ప్రక్కనే టీపాయ్‌మీద ఉత్తరం కనపడింది. ప్రకాశం చేతులు వణుకుతుంటే విప్పి చదివాడు.

'అన్నా!

చెయ్యకూడని తప్పు చేశావు. నన్నే అనుమానించావు. యింకేమి చేసినా నిన్ను క్షమించగలిగేదాన్ని!

మల్లెతోట, మీ బావకు ప్రతిరూపం నాకు; అది కళలు తరిగి నశించితే నేను బ్రతికుండి చూడలేను. నేను పోతే మీరంతా ఏడుస్తారు. మల్లెతోట పోతే నేను ఏడుస్తాను. నాకు స్వార్థం హెచ్చు.

మనం మనుష్యులం. బ్రతికున్న వాళ్ళను సంతోష పెట్టడానికి సాధారణంగా కష్టపడం. పోయినవాళ్ళ ఆత్మశాంతికోసం ఏమైనా చేస్తాం. నేను పోతున్నాను కదా! నా ప్రియసోదరుడివిగా నా కోరిక తీరుస్తావా? మల్లెతోట నాశనం కాకుండా మాస్టారికి అప్పగించు-మాస్టారు మనింటికి రావడానికి అడ్డు తీరిందిగా! అమ్మను, నాన్నను ఓదార్చు.

నీ

సోదరి, మాలతి'

ప్రకాశం పిచ్చివాడే అయ్యాడు. నెల్లాళ్ళ తర్వాత ప్రకాశం మురారికి జాబు వ్రాశాడు. మల్లెతోటను అతని "ఎక్స్‌పరిమెంటల్ గార్డెన్"గా చేసుకోమని బ్రతిమాలుతూ వ్రాశాడు. మాలతి ఆఖరి జాబు కూడ జతపరిచి పంపాడు. స్వయంగా వెళ్ళి మురారిని చూడ్డానికి ముఖం చెల్లలే దతనికి. ప్రకాశం వుత్తరాన్ని వెనక్కి త్రిప్పి జవాబు వ్రాసి పంపాడు మురారి.

'ప్రకాశం,

మా అమ్మ, నాన్న పోయి చాల ఏళ్ళయింది. తద్దినాలు పెట్టడంలో నాకు నమ్మకంలేదు. పెట్టే అలవాటు లేదు.

నీ

మురారి.

మాలతి సంవత్సరీకం వచ్చేటప్పటికి మల్లెతోట సగానికి పైగా ఎండిపోయింది.

—o—

# అక్షరంపైని ఆశ చావదు

అక్షరంపైని ఆశ చావదు
మరణిస్తున్న రోజుల నుంచి అక్షరాలు ప్రభవించాలని

పొగలు కక్కే ఆమ్ల ద్రవాలు, క్షారజలాలు
వ్యాధి పట్టి నల్లబడిన నెత్తురు
చీము స్రవించే కలలు, చర్మం మూలుగులు...

బాధలన్నీ వశిస్తాయని
ఒక్క ఆశీర్వచనం
ఒక్క శుభ్ర సూర్యకిరణంలా వచ్చి నా శయ్యపైన
పుష్పిస్తుందని

సుగంధ తైలాలు లేత చివుళ్ళు
మిలమిలల వెండి జాబిల్లి
గాలికి వూగులాడే నది ముంగురులు
చిక్కుకున్న జడపాయల్లో
ఆకాశపు ఆ చివర విచ్చుకున్న ఒకే ఒక్క తార...
జీవితం
ఒక్క అక్షరంగా పునరుజ్జీవిస్తుందని

అన్నీ అబద్ధాలేనని, చెరిగిపోయేవేనని
ఈ అవమానాలు అవరోధాలు కావని
చివరికి మిగిలేది
అక్షరమేనని, ఒక్క అక్షరమేనని
అడవి అంతటా, వింగి విందుగా
రాత్రులన్నిటా, రోజులంతటా
అక్షరాలేనని, అక్షరాలేనని......

—వాడ్రేవు చినవీరభద్రుడు

తెలుగువారికి ప్రత్యేక వసతులతో తెలుగులో వ్యవహారం

**TASNEEM, M.D.,**

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

**LAKSHMI VADAPALLI, M.D.**

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Always Welcomed

Accept Co-Med, Medicare, Pro-Care, Healthways

**(201) 821-0873**

**1950 Highway 27**
**North Brunswick, NJ 08902**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

**WITH BEST COMPLIMENTS FROM**

Dr. PRASAD R. GUDAVALLI

and

GOOD CARE NURSING AGENCY

1 Hanson Place, Suite 1412
Brooklyn, NY 11243

**(718) 622-4300**

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

*NEETHA CORALS*

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**

## గళ్ళనుడికట్టు .. బంగారు సరోజిని

EAST HILLS, NY



**ఆధారాలు ... అడ్డము**

1. సగుణ నిర్గుణ పరబ్రహ్మ
2. ప్రేమ
8. మురళీ నాదం .. అక్షరాల మార్పు
10. గజరాజును రక్షించినవాడు
13. హాస్యాది రసములు .. ..... భరితము
14. పండు కాదు
15. నాటిక - మొదటి అక్షరము లేదు.. తిరుగబడినది
16. గుర్రము పై వేయునది.
17. భగవానుని నామములలో ఒకటి .. తిరుగబడినది
18. చెక్క — — — .
19. పుణ్యక్షేత్రము.
20. గోడకు చేరవేసే పేట.

**ఆధారాలు ... నిలువు:**

1. ఒకనాటి వేదము ననుసరించి
2. కాముని — — — . (కలగాపులగము)
3. విలువైన నగలు.
4. సైన్యము - తిరుగబడినది.
5. ఏకాదశి వ్రతనిష్ఠుడైన రాజు
7. పామును పడకగా గలవాడు
11. వస్త్రము - తారుమారయినది.
12. పాపములు
14. హైదరాబాదు శైలమార్గము లోనున్న ఊరు.
17. కన్యా - - రాశులలో ఏదైనా సరే, ధాన్యపు..

(జవాబు 24వ పేజీలో)

---

సిరిపురపు రామకోటేశ్వరరావు

మనం తెలివాడుల మైనందువల్ల మనకు క్రమమైన దృక్పథం ఉన్న విషయం వాస్తవమే! అయితే తెలుసుకోవలసినది ఇంకొకటి ఉన్నది. అది - ఇతరవాడుల దృష్టి కూడా సక్రమంగానూ, మరియూ తెలివాడులకు కనిపించే క్రమం అంతయూ వెడుగా కనిపించడం!

## సమయమైంది!!

క్షమించండి! డాక్టర్! నన్ను చనిపోనీండి!
నాకు తెలుసు! నా శరీరంలో వేడి ఉన్నంతవరకు
బ్రతుకు దానికి ఊపిరి ఉండేలా మీరు చూడగలరని
అయితే! వినండి! డాక్టర్! రవ్వంత నా గతం కూడా
నా తల్లిని నేనే బూడిద చేసితిని
నా సంతానం పెద్దవాళ్ళయ్యారు
వాళ్ళకూ పిల్లలు!
నా స్నేహితులూ పోయారు!
నాకు కూడా పోవాలని ఉంది
ఇక ఏ మొక్కుడూ నన్నుంచుకోడు!
ఉంచుకున్నాడంటే! అతని పొరపాటే!
అందుకే ఇక ప్రశాంతంగా నిష్క్రమించే హక్కు నాది
అసలు నా పని పూర్తయిపోయింది.
మరియూ పూర్తిగా అలసిపోయాను.
మీ ఆశయం గొప్పదే! అయితే నేనిప్పుడు ప్రార్థించేది
నా నేత్రాలనే చదువమని
ఎందుకంటే! నా పెదవులు చెప్పలేవు!
నా గుండె చప్పుడు వినండి!
అప్పుడు దాని రోదన కూడా వినగలరు!
అందుకే క్షమించండి! డాక్టర్
నన్ను చనిపోనీండి!!!!!

— సిరిపురపు రామకోటేశ్వరరావు
FLUSHING, NY.

PROFESSIONAL QUALITY CONVERSION OF VIDEO CASSETTE THROUGH:
**DIGITAL SYSTEM**
PAL to NTSC, NTSC to PAL, SECAM to NTSC, VHS, BETA, U-MATIC (¾")
R.K VIDEO DUB — PAL • NTSC • SECAM
ASK FOR BELANI
**R.K. VIDEO DUB, INC**
60-15 ROOSEVELT AVE., WOODSIDE, N.Y. 11377
(718) 639-2881 • 1-800-734-0880 (Within N.Y.S.)
1-800-851-8514 (Outside N.Y.S.)
Or visit any of our following locations
QUEENS: R.K. VIDEO DUB. INC at SAM & RAJ
37-08 74th St., Jackson Heights, NY 11372 (718) 803-1013. Ask for LILU
MANHATTAN: 1182 Broadway, Suite 1607, N.Y., N.Y. 10001
(212) 213-8457 11AM-5PM
BOMBAY, INDIA: 483832, 481468. Ask For PRATAP

తెలుగు కళాసమితి న్యూజెర్సీ ప్రజోత్పత్తి ఉగాది కథల పోటీలో రూ. 300/-లు గెలుపొందిన కథ

# ప్యారిస్ కుక్కపిల్ల



— పసుపులేటి మాధవరావు

సాయంత్రం ఆరు గంటలయింది. రామిరెడ్డి ఆఫీసులో ఏవో ఫైల్సు చూసుకుంటున్నాడు. అతని ఏకాగ్రతని భంగపరుస్తూ ఇంటర్‌కమ్ మ్రోగింది.

"యస్" అన్నాడు రామిరెడ్డి ఇంటర్‌కమ్ అందుకొని.

"ఈ రోజు 7-30కి మినిష్టర్ గారింట్లో పార్టీ వుంది సార్" గుర్తు వేశాడు **P.A.** రఘు.

"యస్...యస్ బయలుదేరుతున్నాను కారు రెడీ వెయ్యమని డ్రైవర్‌కి చెప్పు" అని ఫైల్సు సర్దటం మొదలెట్టాడు.

రామిరెడ్డి గొప్ప వ్యాపారవేత్త. కోట్ల మీద వ్యాపారం. అలానే ఆస్తులు కూడా. వ్యాపార రంగంలోనే కాక రాజకీయ రంగంలో కూడా మంచి పలుకుబడి కలిగిన మనిషి. ఆ ఊళ్ళో రామిరెడ్డి పేరు వినని వారంటూ వుండరంటే అతిశయోక్తి కాదు.

అతను ఆఫీసు నుండి బయటికొచ్చేటప్పటికి కారు రెడీగా వుంది. రామిరెడ్డితోపాటు రఘు కూడా కారెక్కాడు. వెంటనే వేగంగా దూసుకుపోయింది బ్లూ మారుతి. ఓ పది నిముషాల్లో రామిరెడ్డి ఇంటికి చేరింది.

"మిస్టర్ రఘూ, నేను స్నానం చేసి ఓ గంటలో మినిష్టరు గారింటికి వెళతాను. మన కొత్త ప్రపోజల్ పేపర్సు తీసుకొని నువ్వు కూడా అక్కడికి రా" అంటూ కారు దిగాడు రామిరెడ్డి.

"యస్ సార్" అని శలవు తీసుకున్నాడు రఘు.

రోజూ రామిరెడ్డి కారులోంచి కాలు కింద పెట్టగానే తోకాడించుకుంటూ గెంతుతూ హుషారుగా పరుగెత్తుకొచ్చే 'డాలీ' ఆ రోజు రాలేదు. 'డాలీ' ముద్దులొలికే తెల్లటి కుక్కపిల్ల. దానిని ప్యారిస్ నుంచి తెప్పించాడు సరదాకోసం.

"డాలీ ఎక్కడ?" పక్కనే చేతులు కట్టుకుని నిలబడి వున్న పనిమనిషిని అడిగాడు.

"మధ్యాన్నంనించి నలతగా వుంటే సుందరయ్య ఆస్పత్రికి తీసుకెళ్ళాడండి" చెప్పాడు పనిమనిషి. సుందరయ్య కుక్కల అటెండెంటు. డాలీ కాక మరో నాలుగు సింహాల్లాంటి కుక్కలున్నాయి ఆ ఇంట్లో.

డాలికి అనారోగ్యం అనగానే మనసులో బాధ కలిగింది రామిరెడ్డికి. డాలీని తలచుకుంటూ నెమ్మదిగా లోపలికి వెళ్ళాడు.

* * *

రామిరెడ్డి రిఫ్రెష్ అయి బయలుదేరబోతుంటే "ఏమండీ, ఇవాళ సినిమాకి వెళదామనుకున్నానండీ. పార్టీకి వెళ్ళకపోతే ఏం వుండకూడదూ" అన్నది అనునయంగా రామిరెడ్డి భార్య.

"చూడు! ఊరు చివర వున్న మన బంజరు చుట్టుపక్కల బాగా ఇళ్ళు తయారైనాయి. దాన్ని ప్లాట్లు వేసి అమ్మితే అన్నీ డబ్బులే. అయితే దానికి కొన్ని ఫార్మాలిటీస్ పూర్తి చెయ్యాలి. అవి పూర్తి కావాలంటే దానికి మంత్రిగారి సహాయం కావాలి. అందుకు ఈ పార్టీ మంచి అవకాశం. సినిమా ఇంకో రోజు చూద్దాంలే" అని భార్యకు నచ్చజెప్పి బయలుదేరాడు రామిరెడ్డి.

* * *

రామిరెడ్డి పార్టీ నుండి బయటపడే టప్పటికి అర్ధరాత్రయింది. మందు బాగా పుచ్చుకున్నట్టు అతని ముఖం చూస్తే తెలుస్తున్నది రఘుకి. "ఎక్కడ చచ్చాడీ డ్రైవర్" అంటూ మత్తుగా కారులో కూర్చున్నాడు రామిరెడ్డి. డ్రైవర్ అప్పటి దాకా చూసి చూసి భోజనం చేసి వస్తానని రఘుకి చెప్పి వెళ్ళాడు.

"ఇప్పుడే వస్తాడు సార్. ఒక్క 5 నిమిషాలు ఆగుదాం" అన్నాడు రఘు.

"నో! నో! వాడు తరువాత వస్తాడులే! మనం పోదాం" అంటూ కారు స్టార్ట్ చేశాడు.

కారు జోరుగా పోతోంది. అతని ముఖంలో మత్తు చూస్తుంటే రఘుకి భయంగా వుంది. అవసరమయితేనే తప్ప మాట్లాడని రామిరెడ్డి నోటికొచ్చిందల్లా మాట్లాడుతుంటే ఆశ్చర్యంగా కూడా వుంది రఘుకి. 'మందు ప్రభావం అలా వుంటుంది కాబోలు' అనుకున్నాడు తాగే అలవాటు లేని రఘు. కారు స్పీడు ఇంకా పెరిగింది. ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకు కూర్చున్నాడు రఘు. రామిరెడ్డి ముఖ కదలికల్నే గమనిస్తూ. ఉన్నట్లుండి సడన్ బ్రేకు పడి కీచుమని అరుచుకుంటూ నాలుగయిదు గజాలు వెళ్ళి ఆగింది కారు. ఆ దెబ్బతో మత్తు కాస్త దిగినట్టయింది రామిరెడ్డికి. ఉలిక్కిపడిన రఘు గాబరాగా కారు దిగాడు. అతడు భయపడినంతా జరిగింది.

పక్కనే బక్క చిక్కిన బడుగు ముసలివాడొకడు ఘోరంగా మూలుగుతూ పడి వున్నాడు. ఒళ్ళంతా రక్తం కారుతోంది.

"సార్ సార్!

మన కారు కింద ఒక ముసలోడు పడ్డాడు సార్! చచ్చేటట్టున్నాడు. ఈ దగ్గర్లోనే ఆస్పత్రి వుంది. అక్కడికి తీసుకెళదాం సార్" అన్నాడు రఘు కంగారుగా.

అది వినబడనట్లుగా "బండికేమన్నా దెబ్బ తగిలిందా" అన్నాడు రామిరెడ్డి.

"లేదు సార్"

"అయితే కారెక్కు"

"సార్" అని ఏదో చెప్పబోయాడు రఘు.

రామిరెడ్డి చిర్రుమన్నాడు. "ముందు కారెక్కు" అని అరిచాడు. రఘు కారెక్కి కూర్చున్నాడు.

"మన అదృష్టం! ఎవరూ చూడలేదు. వాడ్ని ఆస్పత్రికి తీసుకెళ్ళి కోరి కోరి కేసులో ఇరుక్కోమంటావా! పిచ్చివాడా!" అంటూ కారు వేగాన్ని పెంచాడు రామిరెడ్డి.

* * *

మరునాడు సాయంత్రం రామిరెడ్డి ఆఫీసుకు

ఫోను చేశారు పోలీసులు.

"హలో! రామిరెడ్డిగారున్నారా" అడిగిందది పోలీసు కంఠం."

"లేరండీ! ఒక అరగంటలో వస్తారు"

"ఎవరు మాట్లాడుతున్నది" పోలీసు కంఠం.

"నేను రెడ్డిగారి పి.ఏ.ని"

"నేను ఎస్.ఐ.ని మాట్లాడుతున్నాను పోలీస్ స్టేషన్ నుంచి. ఇవాళ మధ్యాహ్నం ఓ ముసలతను కారు యాక్సిడెంట్‌లో చనిపోయాడు. అతణ్ని గుద్దిన కారు నెంబరు చెప్పాడతను. ఆ నెంబరు రామిరెడ్డిగారి కారు నెంబరులా వుంది. అందుకని ఫోను చేస్తున్నా. రెడ్డిగారు రాగానే ఒకసారి నాతో మాట్లాడమని చెప్పండి"

ఆ ముసలివాడి మరణ వార్త వినగానే మనసు చివుక్కుమన్నది రఘుకి. ఒక్క క్షణం ఆగి "ఓ.కె! అలాగే" అని ఫోను పెట్టేశాడు. 'అప్పుడే ఆస్పత్రిలో చేర్చి వుంటే బతికేవాడేమో' అనుకున్నాడు మనసులో. రామిరెడ్డి రాగానే ఎస్.ఐ. ఫోను గురించి చెప్పాడు రఘు. వెంటనే అతను ఎస్.ఐ.తో మాట్లాడి రఘుని అతడి దగ్గరికి పంపించాడు కేసు మాఫీ చేయించటానికి.

* * *

ఇంటి ముందు గార్డెన్‌లో ఈజీ చైర్‌లో కూర్చుని పేపరు చదువుతున్నాడు రామిరెడ్డి. 'డాలీ' పరుగుతీస్తూ అతని దగ్గరికి వచ్చింది. "కమ్! కమ్! చాలా రోజుల తరువాత నీలో హుషారు చూస్తున్నా మళ్ళీ" అంటూ చేతుల్లోకి తీసుకున్నాడు డాలీని. "ఏరా సుందరయ్యా! ఏమన్నాడు డాక్టరు. పూర్తిగా తగ్గినట్లేనా డాలీకి" అని అడిగాడు. దగ్గరకొస్తున్న సుందరయ్యను చూసి. "అవునయ్యా! ఇంకేం బాధ లేదన్నారండి. ఇదుగో రూ॥ బిల్లు పంపించారండి డాక్టరు గారు" అని బిల్లు అందించాడు. బిల్లు చూశాడు రామిరెడ్డి. ఎనిమిది వేల నూట యాభై రూపాయలు! "ఇక్కడ దొరక్కపోతే ఫారిన్ నుంచి తెప్పించారంటండీ మందులు. అందుకని బిల్లు కొంచెం ఎక్కువయిందని చెప్పారండి డాక్టరు గారు" వివరించాడు సుందరయ్య. "ఇట్సాల్ రైట్, ఇది రఘుకి ఇచ్చి చెక్కు ఏర్పాటు చెయ్యమని చెప్పు" అంటున్నాడు రామిరెడ్డి. అంతలోనే రఘు వచ్చాడు నమస్కారం చేస్తూ.

"గుడ్ న్యూస్ సార్ కారు యాక్సిడెంట్ కేసు పూర్తిగా మాఫీ అయిపోయింది" అన్నాడు రఘు. "ఐసీ!" అని, ఎంత ఖర్చయిందన్నట్లుగా చూశాడు రామిరెడ్డి.

"ఎనిమిది వేలయింది సార్ మొత్తం ఖర్చు. పోలీసుల ఖర్చులూ అవీ 5 వేలు. ఆ ముసలాడికి పెళ్ళి కావలసిన ఒక కూతురుంది. ఆ పిల్లకి దిక్కు ఇంకెవరూ లేరంట. అయిదు వేలన్నా ఇవ్వమని ఆ పిల్ల తరుపు వాళ్ళు అడిగారు. అసలు మా సార్‌ది తప్పేం లేదు! మేం పైసా కూడా ఇవ్వక్కర్లేదు ఏదో జాలితో ఇస్తున్నాం అని మూడు వేలతో సరిపెట్టాను సార్" చెప్పాడు రఘు.

"ఎనీ హౌ, ఇట్ కాస్టెడ్ మి హెవీలీ" అని నిట్టూర్చాడు రామిరెడ్డి.

# మహానిష్క్రమణం

—జయప్రభ

పరమ శాంతంగా
సూర్యుడు
కొండ మరుగై పోతున్నాడు
అలిసిపోయి
చేపల కోసం ఏటి కొంగలు
రెక్కలార్చుతూ
ఇంకా అలల అద్దాలని గాలించే వేళ
నిశ్శబ్దంగా సూర్యుడు ఆకాశం దిగిపోతున్నాడు
ఆ మూడు తాటిచెట్లూ... నేనూ తప్ప
ఎవరికి పట్టింది దృశ్యం??
కాకులన్నీ గూళ్ళు వెతుక్కునే సమయానికి
ఏకాకిగా సూర్యుడు తనగూడు చేరుకుంటున్నాడు
ఎంత బాధతో ఉన్నాడో
ఎర్రటి గాయాలని మోస్తూ!
ఒక్కసారి స్పర్శించనా?
చందనాన్నై మై పూత కానా?
అతని ఆశల లోకానికి నేనూ వెంటపోనా?
అనుకుంటాను.

ప్రతిరోజూ అదే చిత్రం! అదే విషాదం!
అతను వెళ్ళిన జాడ ఆకాశంలోనే కాదు
నా మనసులోనూ చెరిగిపోదు
శ్మశానం పొదల నుంచి చీకటిని విడుదల చేస్తూ
వైరాగ్యాన్ని పాడుతుంది!
తాటి ఆకుల మధ్య చల్లగాలికి
పక్షి కూనలు తల్లి రెక్కల్లో ముడుచుకుంటాయి
ఆ కొండ వెనకే సూర్యుడికీ ఇల్లుందని ఊహించుకుంటాను.
అదొక తమాషా!!
ఏ సాయంత్రమూ ఒక్కలా ముగియదు!

ఏ పొద్దూ పడమటి ఆకాశం ఒకే రంగు పూయదు!
పేదరాశి పెద్దమ్మ కుంకుమారబోసిందని
అమ్మ వళ్ళో అన్నం తింటూ
చిన్నప్పుడు విన్న కథలన్నీ నాలో ధ్వనిస్తాయి
సూర్యుడికో అమ్మ వుందని
పేదరాశి పెద్దమ్మేనని అనుకుంటే అదో ఊరట!

ప్రతి సాయంత్రమూ
వెలుగు చీకట్ల విభాత సంధ్య
రాజుకున్న కుంపటిలా వుంటుంది
తుపాకీ దెబ్బతిన్న వీరుడి మరణ వేదనలా వుంటుంది.
ఆకాశం! అదొక ఆవేశం!
అపరిమిత దుఃఖం ఆ దృశ్యం!

ఇంతలో చల్లగా వెన్నెల్లా నవ్వుతూ
చంద్రుడొస్తాడు!
రాత్రి ఏకాంతంలో నక్షత్రాలు పాడతాయి
నన్నటి వెలుగు చిమ్మే అద్దుకుని
పారుతూ నీళ్ళు అంబాడా నృత్యాలు చేస్తాయి!
ఎదురింటి పూ పొదల్లోంచి గాలి
గంధాన్ని ఎత్తుకొస్తుంది!
పులకరించే జ్ఞాపకాల మెత్తటి స్పర్శతో
మల్లె నా మెడని ముద్దాడ బోతుంది!

అయినా!
అంత అందమైన రాత్రిలో కూడా
నా కంటిలో
ఆ ఆఖరి సూర్యకాంతి చెరిగిపోదు!
చిక్కటి రక్తంతో తడిసినట్టు
చిత్రవర్ణ సమ్మేళనంతో
నిశ్శబ్దంగా ... అతి నిశ్శబ్దంగా
సూర్యుడి మహానిష్క్రమణం
నా మనసుని సంధ్యాకాశం చేస్తుంది!

అప్పుడు మాత్రం అనిపిస్తుంది ఎంతగానో...
నేను అంబులెన్స్‌నైనా కాలేనే అని!!

తెలుగు కళాసమితి న్యూజెర్సీ వారు నిర్వహించిన కార్టూన్ల పోటీలో రూ. 75/-లు బహుమతి పొందిన కార్టూను




## దాంపత్య రహస్యం

వత్సా! వంట వచ్చి వండని భార్యగలవాడు వంటరాక వండే భార్యగల వానికన్నా వెయ్యిరెట్లు అదృష్టవంతుడు అని తెలుసుకో!

గ్రోక్షైల్ నుండి




• 22 kt. GOLD SETS

EXCLUSIVELY DESIGNED
With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

## A Message From The Bank Non-Resident Indians Like To Call Their Own....

**Watch Your NRI Deposits In India Grow Fast With Our Highly Competitive Interest Rates!**

EARN:

**Upto 17.92% Per Annum On Your Non-Resident Rupee (NRE) Deposits**
(Yield for a 5-year deposit with reinvestment plan)

**Upto 11.34% Per Annum On Foreign Currency Non-Resident (FCNR) Deposits**
(Yield for a 3-year deposit with reinvestment plan)

Your Deposits Are:
**REPATRIABLE.**
**FREE** of income tax and wealth tax in India.
**FREE** of gift tax for gifts to close relatives.

With our **Personalized Service** we can provide you with details on many more attractive schemes to suit your particular needs. Just contact any of our nearest overseas branches, or one of the 1900 branches in India.

Current Effective FCNR Rates (In US$)

| PERIOD | SIMPLE INTEREST | EFFECTIVE ANNUAL YIELD |
|---|---|---|
| 6 Months | 9.50% | 9.50% |
| 1 Year | 9.75% | 9.99% |
| 2 Years | 10.00% | 10.77% |
| 3 Years | 10.00% | 11.34% |

बैंक ऑफ़ इंडिया
(भारत सरकार का उपक्रम)

Bank of India
(Government of India Undertaking)

HEAD OFFICE: Express Towers, Nariman Point, Bombay 400021, India
NEW YORK BRANCH: 277 Park Avenue, New York, NY 10172 • (212) 753-6100
SAN FRANCISCO AGENCY: 555 California Street, Suite #4444, San Francisco, CA 94104 • (415) 956-6326
WEST INDIES BRANCH: P.O. Box 694, Grand Cayman, Cayman Islands, West Indies
FOR FDIC INSURED LOCAL DEPOSITS & NON-RESIDENT INDIAN DEPOSITS
PLEASE CALL OUR TOLL-FREE NO: 1-800-232-2828

## FROM THE PRESIDENT.....

The traffic stopped, people stared and many wondered if they were transferred to another era by a "time machine." It was Atlanta downtown. The eighth TANA conference. Thousands of Telugu women in expensive sarees and jewelry walking with their husbands and children between hotels and the World Congress Center where the conference was held must have been a historical event during July 5-6 in Atlanta. Overall, the arrangements for the 3500 participants of the conference were excellent. Entertainment, panel discussions, art and commercial exhibits, meeting old friends or just hanging around -- whatever they did, many seem to have enjoyed themselves. I am sure you have already heard or will be reading about the details of the program in the TANA magazine, so I will not attempt to cover them here. However, I want to mention three events we should be proud of as they were presented by our members.

TFAS presented the exhibit on Telugus which was previously shown at our 1990 Deepavali function, except this was an expanded and improved version. It included an outline of the Telugu history, famous Telugu people (pictures and biographies), selected poetry through 19th century, geography of Andhra Pradesh (districts, universities, temples, crops, ores, etc.), and pictures of some historical events. We received many compliments written by the delegates that the exhibit was interesting, informative and should be expanded for future TANA conferences. We were excited from the experience. Thanks to Indira Kolli and Bharati Bhavaraju for their major efforts in preparing the exhibit. Kalpana Chamarti and Eswara Venugopal also helped with parts of the exhibit. A number of people helped at the conference moving the exhibits from the bus to the hall and volunteering to represent TFAS at the exhibit (when I went back to the exhibit after lunch, one young lady from Atlanta watching the TFAS desk started explaining to me about TFAS and Telugu Jyothi and stopped abruptly when I thanked her and mentioned that I am the President of TFAS.)

Next, we are proud of the drama "Putukku Jarajara Dubukku Mey" presented by our members Appajosyula Satyanarayana (director, actor), Tadikonda Sivakumara Sarma, Madduri Bala, Yarraguntla Raghunatha Rao, Burra Nagendrudu, Kalidindi Sanyasiraju and K.V.R. Chary (music). We took our drama equipment and setup the background scene showing two neighboring houses. Being a hilarious drama, it made the audience respond with chuckles throughout. Thanks to the group for working hard and going to Atlanta to present the drama.

The third event was the play "Mastari Patlu" by Morristown Telugu School. It was written by Surendra Reddy and directed by Satyaveni Rao and Prema Reddy. The cast included Surendra Reddy, Krishna Atluri, Prasanti Reddy, Pranati Reddy, Lakshmi Sharma, Anju Rao, Padmaja Bommareddy, Vamsi Atluri, Sriram Kosuri and Prita Kuchakulla. As implied in the title, this showed the difficulties the teacher faces in teaching Telugu to our children in a humorous way and entertained the audience as well. We are proud of the group, particularly of the children for practicing and speaking Telugu in the drama. Thanks for going to Atlanta representing children from this area.

Most people went by car or plane, but about 48 of us went by a bus arranged by Prabha Maruvada, a member of TFAS. Overall, the bus trip was fun and allowed us to take the heavy drama equipment and the exhibit material.

**Our future programs include the following:**

**Meet Arudra, the well-known poet, historian and movie songs writer - August 31, 1:30 pm, Mt. Lakes Public Library (phone for further information 201/334-4586, 201/335-0118, 914/357-1196, 908/463-0876.)**

**Light and devotional music by Vedavathi Prabhakar and Group - Sept 8 (details to be announced)**

**Deepavali function - November 9 (dinner, drama and other entertainment)**

**TFAS dues will be increased as follows effective November 15.**

| | current | new |
|---|---|---|
| Life Membership | $125 | $150 |
| Family, per year | 20 | 25 |
| Single, per year | 15 | 20 |
| Student, per year | 10 | 15 |

Please renew your membership before the increase and save. Even better become a Life Member and avoid the need to renew your membership every year.

We are sorry for the delays in Telugu Jyothi mailing in June and July due to some unavoidable reasons. Also, as you know, we save mailing expenses by using third class bulk mail which takes days to weeks to reach you depending on many factors.

Murty P. Bhavaraju
President-TFAS

# ఏకైక భూమండలం



మార్ఖ్యావ్ దగ్గరున్న యాపిల్ ఉడ్ గార్డెన్‌కి స్ట్రాబెరీ పికప్‌కి వెళ్ళింది నీల. ఒక వైపు ఎండకు చెమట పోస్తోంది. అయినా గార్డెన్‌లో ఒక్కొక్క చెట్టు దగ్గరా వంగి... ఎర్రగా ముదర పండిన స్ట్రాబెరీస్ ఒక్కొక్కటే కోస్తూ... ఆ కోసిన వాటిని ఒకటి తన దగ్గరున్న ఫ్రూట్ బాస్కెట్ లోకి... మరోటి నోట్లోకి

## దటీజ్

కుప్పాల వెంకట సుబ్బారావు

మాణిక్‌లాల్ అండ్ కంపెనీలో క్లార్కు పోస్టులకు ఇంటర్వ్యూ జరుగుతోంది. కంట్రోలర్ ఆఫ్ అకౌంట్స్ గిరిధర్, చీఫ్ పర్సనల్ ఆఫీసర్ మురళి ఇంటర్వ్యూ కండక్ట్ చేస్తున్నారు. ప్యూను ఒక్కొక్కళ్ళ పేరే పిలుస్తున్నాడు. బయట బెంచీలమీద కూర్చొనున్న కేండిడేట్స్ నుంచి ఒక్కొక్కరే లేచి వెళ్తున్నారు. లోపలనుంచి ఒక్కో కేండిడేటు తిరిగొస్తున్నప్పుడల్లా, అతని చుట్టూ కొంతమంది ప్రోగయి, "ఏమేం అడుగుతున్నారు" అని అడుగుతున్నారు. అతను చెబుతున్నాడు. అడుగుతున్నవి రెండుమూడు ప్రశ్నలే అయినా, అన్నీ కష్టమైనవే. ఇంటర్వ్యూ చాలా టఫ్‌గా వుంది అని అందరికీ అర్థమయిపోయింది.

"కె. కేశవరావ్ అని కేకేశాడు ప్యూను.

కేశవరావు షర్టు బటన్స్ అవీ సర్దుకొని లోపాకెళ్ళాడు.

"గుడ్ మార్ని

వినయంగా.

"టీ సీటెడ్" అ

"థాంక్యూ సర్"

కేశవరావు.

"మిస్టర్ కేశవ

గురించి చెప్పొచ్చు

మనిషెలాంటి వాడ

చెప్పొచ్చు. అలా

నువ్విప్పుడు చెప్పా

— కె. సరోజ

TORONTO, CANADA.

రినవాటితో బుట్టలు నింపుకుని... తూకం వేయించి... డబ్బు చెల్లించి ఆనందంగా ఆ పళ్ళ బుట్టలతో కార్లెక్కడం పరిపాటే...

స్ట్రాబెరీస్ చెట్లు మామిడి చెట్లలా వుంటాయని ఊహించిన నీల ఆ చెట్లు నేలబారుగా ఉండటం చూసి... కొంచెం నిరుత్సాహపడింది. కానీ... పెద్ద ఉసిరికాయల సైజులో... కళ్ళు చెదిరిపోయే ఎర్రని రంగుతో... చెట్ల నిండుగా వున్న పళ్ళు చూసి... ఆమెకు సంతోషం కలిగింది. ఉత్సాహం ఉరకలు వేసిం దామెలో. ఎప్పుడూ పండ్లు కొనుక్కొని తినడమే కానీ... ఇలా చెట్ల నుంచి డైరెక్ట్‌గా కోసుకుని తినడంలో వున్న ఆనందం ఆమె కింతగా తెలియదు. ఆ పండ్ల రుచి అమోఘంగా వుంది. కొద్దిగా జామ పండ్ల రుచి కూడా వచ్చింది.

చిన్నప్పుడు జామ పళ్ళు... సపోటాలు, సీమ చింతకాయలు కోసుకుని తిన్నా ఇలాంటి అనుభూతి ఎప్పుడూ కల్గినట్లు లేదు. బహుశా! ఇది పెద్ద తోట కావటం వల్ల కాబోలు! అనుకుంటూ కడుపు నిండా స్ట్రాబెరీలు తిని... నాలుగు బుట్టల నిండా తీసుకుని... పది డాలర్లు చెల్లించి... హుషారుగా ఆ బాస్కెట్స్ తీసుకుని కార్లోకొచ్చి... స్టీరింగ్ ముందు కూర్చుని, సీటు బెల్ట్ వేసుకుని కారు స్టార్ట్ చేసింది.

ఆమె ఇంటికి వచ్చేటప్పటికి సమయం మధ్యాహ్నం రెండున్నరైంది. ఇల్లు చూసేటప్పటికి నీరసం ముంచుకొచ్చింది. ఇంట్లోకి రాగానే... ఉస్సూరంటూ... రెండు గ్లాసుల మంచినీళ్ళు పట్టించి...

"స్ట్రాబెరీ పిక్ చాలా సరదాగా వుంది. ఈవేళ నా భోజనం స్ట్రాబెరీలతోనే అయింది. ఇంక ఆకలిగా లేదు. నువ్వు 'లంచ్' చేసెయ్యి. నేను రెస్టు తీసుకుంటాను" అంటూ భర్త సమాధానం కోసం ఎదురు చూడకుండానే మంచమెక్కింది.

"హు! నీకు కడుపు నిండని చెప్పడూ!

నేనో పిచ్చి వెధవని కాకపోతే నీ కోసం ఎదురు చూస్తూ ఉండటం ఏమిటీ! తను వచ్చేటప్పటికి పిజ్జా చేసి వుంచమంది కదా! అది చేశాడు. స్ట్రాబెరీస్ పికింగ్ అంటే తనకు విసుగు. యాపిల్స్ లాంటివైతే సరదానే. అందుకు ఆమెను వెళ్ళమన్నాడు. రాగానే 'లంచ్' చేయాలని, ఈ మొగుడుగారు తన కోసం కడుపెట్టుక్కూర్చుంటాడని... ఆలోచించే ఓపికా, తీరికా నీం కెక్కడిది!

పడేస్తోంది. అలా ఫలాలు భక్షిస్తున్న ఆమె పెదవులు కూడా స్ట్రాబెరీస్ రంగులో... ఎర్రగా... 'లిప్‌స్టిక్' కంటే అందంగా వున్నాయి. మిగిలినవాళ్ళందరూ కూడా అలా తింటూవుండటం నీలకు ముచ్చట గొల్పింది.

టొరంటోలో వేసవి కాలంలో స్ట్రాబెరీస్ విరివిగా పండుతాయి. సరదా వున్న వాళ్ళం దరూ తోటలకు వెళ్ళి... తిన్నన్ని తిని... మిగి



...గ వర్స్" అన్నాడు

...ఎడు గిరిధర్.

...అంటూ కూర్చున్నాడు

...! ఇల్లు చూసి ఇల్లాలు

...వారు. మొఖం చూసి

... కూడ కొంతవరకు

... కావిన్న వాళ్ళ పేర్లు

సీ. ఒక కిళ్ళీ కొట్టు!.. ఇద్దరు వ్యక్తులు సిగరెట్లు కొనుక్కోవడానికి అక్కడ కొచ్చారు. "అలంకార్"లో ఏం ఆడు తోంది!" కిళ్ళీ కొట్టు ఓనరు అడిగాడు అందులో ఒకడిని. వాడేదో చెప్పాడు. రెండవవాడు "అది కాదు" అంటూ మరేదో చెప్పాడు "కాదు" అన్నాడు మొదటివాడు. "ప్స్ నీకు తెలీకపోతే వూర్కో" అన్నాడు రెండవవాడు. వాగ్వివాదం పెరిగి పోయింది "ఎవడ్రా నువ్" అంటూ

మొదటివాడు జేబులోంచి చాకుతీసి రెండవ వాడి కడుపులో ఒక్కపోటు పొడిచాడు. అంతే! ఒక్కక్షణం ఆలస్యం చేయకుండా రెండోవాడు అక్కడే అరటి గెలకు గ్రుచ్చి వుంచిన కత్తి తీసుకుని మొదటి వాడి డొక్కలో పొడిచాడు. ఇద్దరూ అక్కడికక్కడే చచ్చిపోయారు. అక్కడ ఏమీ జరగనట్టు కిళ్ళీకొట్టు ఓనరు అవ్వటికి కిళ్ళీకొట్టు కట్టేసి. మామూలుగా ఇంటి కెళ్ళిపోయాడు భోంచేసి రావడానికి. కెన్

యూ టెల్ మీ విచ్ ప్లేస్ ఈజ్ దట్ ఇన్ ఆంధ్రా!"

"దటీజ్...." కేశవరావు చెప్పాడు.

"వెల్ ఒక సిటీ బస్సు స్టాప్. అయిదు

సిటీబస్సులకు సరిపడా జనం వున్నారక్కడ. ఆత్రంగా బస్సుకోసం ఎదురుచూస్తున్నారు. పది నిముషాలకో బస్సుందంటారు అధి కారులు. కానీ అరగంటకో బస్సు రావడం కూడ గగనమే. మొత్తానికో బస్సువచ్చింది.

"మరి ఏడవ మంటావా! నీ మాటలకు!! నేనిప్పుడు నీ రక్షణలో లేక బాయ్ ఫ్రెండ్‌తో పారి పోయానా?"

'అది కూడా అవుతుందేమో, రోజులు పెరుమాళ్ల కెరుక!' అనుకున్నాడు జయంత్ "నాయుడో పండితుడో, పండిత పుత్రుడో పని పాటా లేకుండా వర్ణించాడు. పనికి మాలిన నీతులన్నీను. అంతగాక అవి వ్రాసి కొన్ని వేల సంవత్సరాలైంది, యుగాలు కూడా మారింది. మనుషులూ ఆలోచనలూ మారాయి. ఆడకో రూలూ మగకో రూలూ అనే రోజులు పోయాయి.

"ఇది ఇరవయ్యవ శతాబ్దం తెలుసా! అవసరైనా సోదంతా యిప్పుడెందుగ్గానీ ... ... అగ్గి పెట్టె తీసుకొచ్చి సిగరెట్ వెలిగించు" అంటూ సిగరెట్ నోట్లో పెట్టుకుంది.

"మరీ ఏమిటంతకి తెగిస్తున్నావ్!"

"మాడు మైడియర్! ఇండియాలో నీ ఫ్రెండ్ మహేష్ సిగరెట్లు నోట్లో పెట్టుకుని... భార్యను వెలిగించమనేవాడు. ఆమె వచ్చినట్లు వెలిగించేది. తప్పతాగి వచ్చి ఆమెను చావ చితక్కొట్టేవాడు. ఇవన్నీ నీకు తెలియని విషయాలా! నేనింకా నయం నిన్ను తన్నడం లేదు.

మరి మగవాడికి లేని తప్పు ఆడదానికెక్కడ్నించి వచ్చిందీ!

మా ఫ్యాక్టరీలోనే నయం. మగవాళ్ళెంతో మంది నా సిగరెట్ కూడా వెలిగిస్తారు."

"సిగరెట్టేం ఖర్మ! ఏదైనా వెలిగిస్తారు. వాళ్ళకేం! నువ్వు అమ్మ వెనక పుట్టావినా? నాన్న వెనక పుట్టావినా? ఎవరికి నష్టపోయేది నువ్వు! పతనమయ్యేది నువ్వు. ఈ వెలుగులన్నీ కలిసి ఓ అగ్ని గుండమై నిన్ను నిలువునా దహించేస్తాయి."

"ఓహ్! షటప్ ఐ సే. యూ డోన్ట్ నో హౌటూ ఎంజాయ్ లైఫ్.

డోన్ట్ యూ పోక్ పై బిజినెస్..."

"నీలా! నేను తాగి తందనాలాడి క్లబ్బుల వెంట పడి ఫూటకో అమ్మాయితో గడిపే రకమైతే నువ్వెట్లా మాట్లాడినా అందరి వందనం"

"అదే నేనూ అంటున్నాను.

అక్కడ మహేష్ భార్య తాగదు. యిక్కడ నీల భర్త తాగడు. ఆమె వుండే సొసైటీ ఆడవాళ్ళు తాగకూడదని ఆంక్షలు విధించే పక్త పాతపు సొసైటీ.

కానీ ... ... ఇదీ ఫ్రీ సొసైటీ!

ఫ్రీ... ... ఫ్రీ... ..." ఆ ఫ్రీ అనే పదం నొక్కి పలికింది నీల. "అసలైనా నీకిక్కడి ఆనందం గురించి బొత్తిగా తెలియదు జయంత్. నీలాంటివాళ్ళు బతకడం కష్టం ప్చ్..."

"అయ్యో రాత! నీకెట్లా చెప్పేది నీలా!"

తల బాదుకున్నాడు జయంత్.

నిలావంగా సిగరెట్ పొగ రింగులు రింగులుగా వదుల్తూ "నిన్నూ, మన భారత దేశాన్ని ఎవ్వరూ బాగు చేయలేరు" అంటూ నవ్వింది నీల.

మొహం పక్కకి తిప్పుకున్నాడు జయంత్.



* * *

"నీలా! బాయ్ ఫ్రెండ్‌ని కూడా వెంటేసుకొస్తావా?" ఎంత సున్నితంగా చెప్పినా విపరీతమైన ఆవేశం తొంగిచూస్తూనే వుంది అతని స్వరంలో.

"వాట్ ఈజ్ రాంగ్! ఐయామ్ ఎ యంగ్ ఎనర్జిటిక్ అండ్ బ్యూటిఫుల్ గర్ల్. ఐ విష్ టూ మూవ్ ఎరౌండ్ విత్ బాయ్ ఫ్రెండ్స్. నా ఇష్టమది. కావాలంటే నువ్వూ వెతుక్కో గర్ల్ ఫ్రెండ్స్‌ని"

"అమ్మో! నేను కూడా అట్లా చేస్తే సంసారం నాశనమవుతుంది దివ్యంగా" విరక్తిగా నవ్వాడు జయంత్.

"ఓ నో ... ... ఐ కాంట్ హెల్ప్ ఇట్. యూ ఆర్ హోప్‌లెస్ నా"

"అయ్యో! నీలా! మనం కెనడా వచ్చినందుకు ఫలితమా ఇది! నా చెయ్యి దాటిపోయావ్ నువ్వు.

ఇంక నీకు చెప్పటం శుద్ధ దండగ.

నా శ్రమ అంతా బూడిదలో పోసిన పన్నీరైంది కదా!

వినాశకాలము దాపురించినవారు హితుల మాటనూ, దీప నిర్వాణ గంథమునూ కనరూ, వినరూ, మూర్కొనరూ అన్నాడు మహానుభావుడు చిన్నయసూరి.

> ఉన్నతంగా ఆలోచించేవారి కెన్నడూ ఒంటరితనం ఉండదు. వారి ఆలోచనలే వారికి నేస్తాలు, మిత్రులు.
>
> —సి.సిడ్నీ

అది నిజం.

ఈ మాటలన్నీ జయంత్ పెదవులు దాటి బయటికి రాలేదు.

అలా మరి కొంత కాలం గడిచింది.

నీల కొందరు తెల్లవారి స్నేహ ప్రభావంతో మరీ విచ్చల విడిగా తయారైంది.

రోజుకో బాయ్ ఫ్రెండ్‌తో తిరగ సాగింది. వెరైటీ వెరైటీ అంటోంది.

"నీకు నేను నచ్చకపోతే ఎవర్నో ఒకర్ని ఎన్నుకుని జీవితం సుఖమయం చేసుకో నీలా! అంతే కానీ... ఇట్లా రోజుకొకడితో గడపటం నేను సహించలేకపోతున్నాను." అంటూ ఆమెకు మరోసారి హితోపదేశం చేశాడు గానీ...

అది చెవిటివాడి ముందు శంఖం ఊదిన చందమే అయింది.

జయంత్‌లో సహనం మచ్చుకి కూడా మిగల్లేదు.

ముగ్గురూ ర్యాత్ తీవ్రంగా ఆలోచించి ఒక నిర్ణయాని కొచ్చాడు. తను కష్టపడి సంపాదనతో కొన్న డెబ్బై వేల డాలర్ల ఖరీదైన ఇంటిని నీల పేర వ్రాశాడు.

చట్టరీత్యా ఇద్దరూ విడిపోయారు.

పిల్లలు తండ్రి రక్షణలోనే మిగిలారు.

తల్లికి దూరమైన బాధ రవ్వంత కూడా వాళ్ళలో లేదు.

వారం రోజుల్లోనే జయంత్ రూపం పూర్తిగా మారిపోయింది. పెరిగిన గడ్డమూ - మాసిన బట్టలూ, పూచిక పుల్లలా అయిపోయిన శరీరమూ అన్నీ కలిపి అతనికి పిచ్చివాలకాన్ని తెచ్చిపెట్టాయి.

పదిహేను రోజులు ఒక స్నేహితుడింట్లో గడిపి... 'ఇక్కడ నాకేం మిగిలింది చివరకు?' అని తనను తాను ప్రశ్నించుకుని

కోటాను కోట్ల ముక్కలైన మనస్సుతో - పుట్టెడు దుఃఖాన్ని మూటగట్టుకుని పిల్లలతో సహా మాతృ దేశానికి తరలి వెళ్ళాడు జయంత్.

నీల గురించి ప్రశ్నించిన వారందరికీ ఒకే జవాబు.

"నీకున్న కంపెనీ మనకు సరిపడేది కాదు.

వీక్ మైండెడ్ పీపుల్ మీద కొన్ని విషయాలు చాలా త్వరగా ఇన్‌ఫ్లుయెన్స్ అవుతాయి.

ఎండమావులను చూసి మంచినీరని భ్రమపడింది. ఆ భ్రమతోనే తన జీవితాన్ని మరో మలుపు తిప్పుకుంది. ఆమెకు వచ్చిన కెనడియన్ ఫ్రెండ్ తో వుంటోంది. యింతకు మించి చెప్పేం అడక్కండి" అంటూ తప్పించుకు వెళ్ళిపోతాడు.

* * *

కాల గర్భంలో రెండేళ్ళు గిర్రున తిరిగిపోయాయి.

జయంత్‌కి మంచి ఉద్యోగం వచ్చింది. పిల్లలిద్దరూ చక్కగా చదువుకుంటున్నారు.

గతాన్ని పీడకలగా భావించి... భవిష్యత్‌ని తీర్చి దిద్దుకునే ప్రయత్నంలో వున్నాడతను.

ఈమధ్యనే ... ..."తగిన వధువు కావలెను" అని పేపర్లో ప్రకటన కూడా వేసుకున్నాడు.

నీలకు స్మోకింగ్, డ్రింకింగ్ అతి కావటం వల్ల థ్రోట్ క్యాన్సర్ వచ్చింది.

ఆమె జీవిత కాలం మరొక్క 'మూడు నెలలు' మాత్రమేనని డాక్టర్ ఖచ్చితంగా చెప్పేశాడు.

ఆమె దగ్గర డబ్బు ఎక్కువ లేదు.

ఇల్లు అమ్మేసింది.

ఆమెకు లేచి తిరగటం కూడా అసాధ్యమైపోయింది.

ఆమెను 'అందాల రాశి' అని పొగడి ఆమె అందాన్ని, వయసునూ తనివితీరా అనుభవించిన బాయ్‌ఫ్రెండ్స్‌లో ఒక్కడు కూడా ఆమె స్థితి తెలిసినా ఆమెను చూడలేదు సరికదా సానుభూతి కూడా చూపలేదు. అప్పుడు నీలకు జ్ఞానోదయమైంది.

కనుపించని భగవంతుణ్ణే స్మరించుకుంది. అమ్మా-నాన్న, భర్త-పిల్లలూ అందరూ కళ్ళ ముందు మెదల సాగారు. ఒక్కసారి వాళ్ళందర్నీ క్షమాపణ కోరాలి.

ఎట్లాగూ తను బతకదు. అది తనకూ - డాక్టరుకీ రూఢిగా తెల్సు. పోయే ముందు తన దేశానికి వెళ్ళాలి! అవును వెళ్ళాలి.

ఆమె కళ్ళు చెమర్చాయి. కళ్ళు నిజలాలయ్యాయి.

---

ఆగకుండానే పోయింది. మరో గంటకి రెండు బస్సులొచ్చాయి ఒక్కసారే. అప్పటికి పది బస్సులకు సరిపడా జనం పోగయి వున్నారు. గమ్మత్తుగా అందరు బస్సుల్లోకి ఎక్కారు. ఒక్క పుట్‌బోర్డు మీదే ఓ బస్సుకు సరిపడా జనం వ్రేళ్ళా డుతూ వున్నారు. అలాగే కిటికీలు పట్టు కొని.... బస్సులు బయలుదేరాయి అక్కడక్కడా ఆగివున్న వాహనాలను తప్పు కుంటున్నప్పుడు. వాహనాలను ఓవర్ టేక్ చేస్తున్నప్పుడు గోతుల్లోంచి ప్రయాణం చేస్తున్నప్పుడు పుట్ బోర్డు మీద జనం. కిటికీలకు వ్రేళ్ళాడుతున్న జనం పిట్టలా నేలరాలిపోతున్నారు. కాళ్ళు. చేతులు విరిగిన వాళ్ళకు విరుగుతున్నాయి. చచ్చిన వాళ్ళు చస్తున్నారు. అయినా ఎవరూ పట్టించుకోవడం లేదు కెన్ యూ... "

"దటీజ్...." చెప్పాడు కేశవరావు.

"లాస్టిలీ.... ఓ అరడజను మంది మను షులు. ఓ వ్యక్తిని వెతుక్కుంటూ ఓ హోటల్‌లోకి వెళ్ళారు. సదరు వ్యక్తి మరో పార్టీకి చెందినవాడు. ఈ మధ్య జరిగిన ఎలక్షన్సులో అవతల పార్టీకి అతను చేసిన సేవ వల్ల ఆ పార్టీ గెలిచింది. అలాంటి వాడిని ఇప్పుడు వాళ్ళు పట్టుకోవాలి. ఒకడి చేతిలో సైకిలు చైను. మరొకడి చేతిలో ఇనుప రాడ్. అలాగే మిగిలిన వాళ్ళ చేతుల్లో ఏవో మారణాయుధాలు వున్నాయి. తమకు కావలసిన వ్యక్తి హోటల్లో లేక పోవడంతో, అక్కడే వున్న సినిమా హాలు లోకి వెళ్ళారు. అక్కడా దొరకలేదు.

# హైందవ వనిత - నాడూ - నేడూ - టి.సావిత్రి... SCARSDALE, NY

వేదకాలంలో స్త్రీ స్థానం మహోన్నతమైనది.

"యత్ర నార్యస్తు పూజ్యన్తే రమంతే తత్ర దేవతాః
యత్రైతాస్తు నపూజ్యన్తే సర్వాః తత్ర ఫలాః క్రియాః"

"ఎక్కడ స్త్రీలు పూజింపబడుతారో అక్కడ దేవతలు సంతోషిస్తారు. ఎక్కడ పూజింపబడరో అక్కడ తలపెట్టిన కార్యములు విఫలమగునని శ్లోకార్థము."

అంటే ఇక్కడ ప్రస్తుత కాలానికి సరిపోయేటట్లు భావార్థం తలంచాలి. పూజ అంటే నిజంగా పుష్పాలతో పూజించే యవసరం లేదు. ఉచితపద్ధతిలో గౌరవించబడుట అని అర్థం.

ప్రబంధ యుగంలో ప్రబంధ కవి భావం కూడా.... "కలకంఠి కంట కన్నీరొలికిన"... అది శుభం కాదు అని చెప్పేడు. "గార్గి", "మైత్రేయి" వంటి స్త్రీలు ఉన్న కాలం వేద కాలం. వారు విద్యావంతులు. నాటి స్త్రీలకు పరనార్యత ఉండేది. అది రాను రాను లోపించింది. స్త్రీలకు వేదకాలంలో ఉన్న స్థానం కంటే మధ్యకాలంలో అంటే 19వ శతాబ్దారంభం దాకా కొన్ని ఆంక్షలు పెట్టబడ్డాయి. సాంఘిక, రాజకీయ, నైతిక పరిస్థితుల ప్రభావం ప్రజల జీవనం మీద ముద్ర వేసింది. దాని ఫలితమే యీ మార్పు.

10వ శతాబ్దం తరువాత "గజని - ఘోరీ"ల దండయాత్రకు లోనైంది భారతం. ఖిల్జీలు, సయ్యదులు, తుగ్లకులు, లోడీల పాలనా కాలంలో దేశం కొంత అరాజకతకు చోటు చేసుకుంది. పిల్లకల్లోలాలు పుట్టాయి. శాంతి భంగపడింది. మొగలాయీలకు స్థానం ఏర్పడింది. తురుష్కుల పాలన - వారి ప్రవర్తన ప్రజలకు - ప్రత్యేకంగా హిందువులకు అంత సుఖంగా లేదు. స్త్రీలకు రక్షణ లేదు. అందమైన వనితలను ఎత్తుకపోయేవారు. చూస్తూ వారిని తిరిగి స్వీకరించే వీలు దుర్లభం — సమాజంలో గాని, కుల మతాల్లో గాని లేదు. నాటి సాంఘిక కట్టుబాట్లు అటువంటివి.

మరి స్త్రీలను రక్షించుకోవడం ఎలాగ?

దాంతో స్త్రీలు బయటకు రాకూడదన్నారు. ఉన్నత చదువులు అక్కర లేదన్నారు. యుక్తవయస్కులు కాగానే చదువు మాన్పించేవారు. ఆడవారికి చదువెందుకు? ఉద్యోగాలు చెయ్యాలా? ఊళ్ళు ఏలాలా? అనే స్థితికి దిగింది ప్రజల భావం. స్త్రీల చదువు మొదటి ప్రపంచ యుద్ధం దాకా చాకలిపద్దు దాకానే పరిమితమయిపోయింది. రాను రానూ మార్పు వచ్చింది. కందుకూరి, గిడుగు, గురజాడ వంటి మహా కవుల ద్వారా సాహిత్య విప్లవం కలిగింది. స్త్రీ పునర్వివాహాన్ని ప్రోత్సహించారు. జాతిపిత గాంధీజీ women Franchise కు అవకాశం కలిగించారు. స్వాతంత్ర్యము వచ్చింది. స్త్రీకి విద్య అవసరమా అని చర్చించే రోజులు పోయి నిస్సందేహంగా స్త్రీకి విద్య అవసరము అనే సుదినాలు వచ్చాయి. ఎన్నో రంగాల్లో స్త్రీ ముందంజ వేసింది. ఉన్నత విద్యావంతులై, రాజ్యపాలనాధ్యక్షులై ఉద్యోగాలు చేస్తున్నారు. నవనాగరికతా ప్రపంచాలలో జీవిస్తూ అనేక సుఖాలు పొందుతున్నారు. తీరు తీరుల కేశాలంకరణాలతో, చెక్కిళ్ళ కెంపులు, అధరపు కాంతులతో అందాన్ని యినుమడింపజేస్తూ సంతోషంగా జీవిస్తున్నారు — ప్రవాసాంధ్రులుగా చాలా చోట్ల... చాలా సంతోషం.

కానీ, ఎక్కడో... అంతరాంతరాల్లో చిన్న వ్యథ. చిన్న అసంతృప్తి. అందంలో మనల్ని ఆకర్షించిన గులాబి నికొయ్యబోతే ముల్లు గుచ్చుకుంటుంది. ప్రతి మంచిలో ఒక చెడు - ప్రతి సుఖంలో ఒక దుఃఖం యిమిడి వుంటాయి. విదేశాలలో మన భారతీయులు ఎక్కడ తిరిగినా వారి 'కట్టు - బొట్టు' చూసి మనం చెప్పకుండానే గుర్తుపట్టగలుగుతారు. ఒకవేళ ఆ 'కట్టు - బొట్టు" విస్మరించే మనుకోండి. మన రూపురేఖల్లో మన భారతీయ సాలివిద్యా దెబ్బతిన్నట్టే. మార్పు పురుషుల్లో ఎక్కువ కనబడదు. స్త్రీలలోనే ఎక్కువగా కనబడుతోంది.

మన సంస్కృతిని, మన ఆచారాలను పాటించకుండా మరచిపోతూ ఉంటే, అది బాధే మరి. ఒక్క నిముషం భగవంతుణ్ణి స్మరించడం, పరిచయస్థులను కలిసినప్పుడు "హాయ్"కి బదులుగా 'నమస్కారమండి' అనడం, కనీసం తెలుగు సభల వంటి సందర్భాలలోనైనా చీర ధరించడం లాంటి అలవాట్లు మచ్చుకైనా కనిపించడం లేదు.

ఫ్రెంచి, లాటిన్, గ్రీక్, జర్మన్ వంటి భాషలెన్నో ప్రవాసాంధ్రులు తమ పిల్లలకు నేర్పిస్తున్నారు. మాట్లాడడం వచ్చిన తెలుగును కనీసం ఇంట్లోనైనా మాట్లాడేటట్లు పిల్లలకు తర్ఫీదు నివ్వడం లేదు. వాళ్ళు భారతదేశానికి వచ్చినప్పుడు పెద్ద తరం వారైన ఏ అమ్మమ్మతోనో - నాయనమ్మతోనో మాట్లాడాలంటే వాళ్ళకు తెలుగు రాదు. వారికి ఇంగ్లీషు రాదు. భావవ్యక్తీకరణకు మాధ్యమం లేదు. దాంతో అనురాగాలు, ఆత్మీయతలు దూరమవుతాయి.

స్త్రీలు యింట్లో కొన్ని నియమాలు పెడితే, అవి తప్పకుండా పిల్లలు పాటించి తీరుతారు. పిల్లలకు తల్లితో ఎక్కువ సన్నిహితత్వం వుంటుంది గనుక వస్తాయి. స్త్రీకి సమాజంలో ఎప్పుడూ గౌరవం వుంది. ఆ గౌరవాన్ని సంపాదించుకోవడం, నిలుపుకోవడం, పోగొట్టుకోవడం వారి చేతుల్లోనే. కనుక సాంప్రదాయ పద్ధతులను విడనాడకూడదు. ఈ బాధ్యత "స్త్రీలే ఎందుకు పాటించాలి?" అని అనుకోకూడదు. స్త్రీత్వంలో గల ప్రత్యేక శక్తి అది. కోడి గుడ్డును పొదిగే శక్తిని పెట్టకే ఎందుకిచ్చాడు భగవంతుడు? "మాతృదేవో భవ" అనడం తల్లికే ముందు స్థానం ఎందుకిచ్చింది? స్త్రీ సహనం, నేర్పు, ఓర్పుకి మారు పేరు.

అందుకే తల్లి మార్గదర్శకురాలై తన దేశం గురించి - తన మత గ్రంథాల గురించి, పిల్లలకు తెలియచెప్పి ఆదర్శ స్త్రీగా తానుంటే పిల్లలకు అవన్నీ వస్తాయి. వారు ప్రస్తుత విధానాలను విడనాడ నక్కర లేదు. కాని జననీ ఎంత ముఖ్యమో, జన్మభూమి కూడా అంతే ముఖ్యమని - మాతృభాష మాట్లాడాలని చెప్పడం చాలా సమంజసం - ఎందుకంటే మనం గార్గి, మైత్రేయి, సావిత్రి, అనసూయ వారసులం గనుక. . . .

# పర్సనల్ ఫైల్స్

-మూర్తి ఎస్. దూర్వాసుల

గోపాల్రావుకి కంప్యూటరంటే గొప్ప పిచ్చి. మొదట్లో హాబీగా ఉండేది కాస్తా రానురాను ముదిరి మరీ ఎడిక్షన్‌గా తయారయ్యింది. సర్వకాల సర్వావస్థల్లోనూ అతగాడికి కంప్యూటర్ ఆలోచన్లే! ఈజాడ్యం ఎంత ముదిరిందంటే ఏదైనాసరే కంప్యూటర్లోకి ఎక్కించకపోతే నిద్రపట్టని స్థితికొచ్చింది. లాస్టియర్ ఉద్యోగంలో ప్రమోషన్ రావడంతో చేతిలో కొంచెం డబ్బులు కనిపించాయి. వెంటనే ఓ లాప్‌టాప్ కంప్యూటర్ కొనేశాడు. దాన్నంతా ఒక ఎన్‌సైక్లోపీడియాగా తయారుచేసిపారేశాడు. హార్మనీ పెట్టె పుచ్చుకున్న సంగీతంమాష్టారిలా ఆ కంప్యూటర్ చంకలో పెట్టుకుని ప్రత్యక్షం ఎక్కడికైనా సరే!

ఓరోజు సాయంత్రం ఆఫీసునించి ఇంటికి బయలుదేరుతుంటే వాళ్ల మేనేజరు లిఫ్ట్ ఇస్తానంటే సరేనన్నాడు. ఇంకా ఏం! గోపాల్రావు కంప్యూటర్ టెక్నాలజీ మీద మేనేజర్ని వాయించేస్తున్నాడు కారులో! డ్రైవ్ చేస్తున్న మేనేజరు కాస్సేపయాక "అది సరేనయ్యా! మన పనికేమైనా ఉపయోగిస్తున్నాయంటావా ఈ కంప్యూటర్లు? " అంటూ గోపాల్రావుకేసి తిరిగాడు ఒక్కక్షణం! అంతే! 'ఢాం!' అని పెద్ద చప్పుడైంది. ఎదురుగావస్తున్న లారీని కొట్టేసింది కారు. మేనేజరు కొద్దిలో బైటపడ్డాడు గాని గోపాల్రావు మాత్రం హరీ! అన్నాడు. అక్కడే కాసుక్కూర్చున్న యమభటులు వెంటనే గోపాల్రావుని లాక్కుపోయారు హడావుడిగా తమ లోకానికి.

యమధర్మరాజు సభ తీర్చి కూర్చున్నాడక్కడ. చిత్రగుప్తుడు సీరియస్‌గా చిట్టాలన్నీ తిరగేస్తూ, తలెత్తకుండా లెక్కలేసుకుంటున్నాడు. ఆసమయంలో యమభటులు గోపాల్రావుని పట్టుకొచ్చారు సభలోకి. గోపాల్రావుని చూడగానే యముడు చికాగ్గా "వీడెవడు? పెట్టె బేడతోసహా వచ్చాడు!" అంటూ విసుక్కున్నాడు. "ప్రభూ! వీడు ప్రమాదంలో చచ్చాడు! వీణ్నీ, వీడి సరుకునీ విడదీసే సమయంలేక అలాగే లాక్కొచ్చేశాం!" అన్నారు యమభటులు వినయంగా. వెంటనే గోపాల్రావు అందుకుని "సార్! మీభటులు పొరబాటుపడ్డారు. నేనింకా కుర్రాణ్ణి. చాలాకాలం బతకాల్సిన వాణ్ని. బహుశ మామేనేజరు బదులు నన్ను తెచ్చేసుంటారు! నన్ను తిరిగి భూలోకం పంపెయ్యండి!" అన్నాడు ప్రాధేయపడుతూ. చిత్రగుప్తుడు తలెత్తి "వీడి విషయంలో ఏమాత్రం పొరబాటులేదు మహాప్రభూ! వీడి పాపాలు రెండుగ్రంధాలు దాటాయి. ఇంట్లో ఎవరికీ సాయంచెయ్యక చాలా బాధపెట్టేవాడు. వీడి యజమానితో కుట్రచేసి ప్రజలసొమ్ము స్వాహా చేశాడు. ..." అంటూ చెప్పుకు పోతున్నాడు. గోపాల్రావు అదంతా నిజం కాదనీ, కావాలంటే తన కంప్యూటర్‌తో నిరూపిస్తానన్నాడు. "కంప్యూటరా! అదేమిట్రా!"- అని గద్దించాడు యముడు. ఇంకేముంది! 'దొరికాడురా! గురుడు!' అనుకుని గోపాల్రావు కంప్యూటర్ మీద ఓ లెక్చరు దంచేశాడా యమసభలో! వాళ్లకర్థమైందో లేదో గాని, చివరికి యముడు చిత్రగుప్తుడితో "ఏమయ్యా! చీకిపోతున్న ఈతాటాకులు పుచ్చుకు వేళ్లాడకపోతే అదేదో ఆ కంప్యూటర్ని వాడకూడదటయ్యా!" అని నిలదీశాడు. "చిత్తం! వీటిసంగతి మనకింకా ఎక్కువ తెలియదు ప్రభూ! అయినా వాటిని కొనడానికి ప్రస్తుతం తగినంత ధనం లేదు తమ కోశంలో!" అని సర్దేశాడు చిత్రగుప్తుడు.

"ఏదేమైనా నువ్వు చేసిన నేరాలకి శిక్ష అనుభవించాల్సిందే! నిన్ను తిరిగి భూలోకానికి పంపే ప్రసక్తి లేదు!" అని తీర్పిచ్చేశాడు యమధర్మరాజు. గోపాల్రావింకా మొండిఘటం. అంత తేలిగ్గా దేన్నీ వదలడు. మళ్లీ అందుకున్నాడు. "స్వామీ! చదువుకోవడానికే నాకు సమయం చాలడంలేదు. ఇక ఇంట్లోవాళ్లకి సాయం చేసే తీరికెక్కడిది? తమరే సెలవీయండి! జ్ఞానం కోసం శ్రమపడ్డం నేరం అంటారా? ఇక మామేనేజరు బెదిరిస్తే కంప్యూటర్ మీద చిన్నమార్పులు చేసి, మేనేజర్ని సంతోషపెట్టాను. ఆయనిచ్చిన బహుమానం పుచ్చుకుంటే తప్పేమిటో తమరే చిత్తగించండి! ఇంతకంటె ఘోరాలు చేసినవాళ్లెందరో ఈసభలోనే దర్జాగా కూర్చుని ఉండగా.." "ఏం కూశావురా! నరాధమా! ఎంత ధైర్యం నీకు! ధర్మసభనే అవమానిస్తావా! నీవన్నది నిరూపించకపోయావో...!" అంటూ పళ్లు పటపటలాడించాడు యముడు. "చిత్తం! తమ ఆజ్ఞ!" అంటూ గోపాల్రావు నెమ్మదిగా చంకలోంచి కంప్యూటరు ఓపెన్ చేసి 'యమధర్మరాజు' అని టైప్ చేసి, స్క్రీన్‌మీదున్నదాన్ని చదవసాగాడు.

నివాసం: యమలోకం

వృత్తి: చచ్చినవాళ్లని ఇంకా చంపడం

చేసిన పనులు:1. కృష్ణునికి భయపడి సాందీపమహర్షి కుమారుణ్ణి వదిలెను. 2. ఒక స్త్రీపై అభిమానంతో అల్పాయుష్కుడైన ఆమెభర్త ప్రాణాలిచ్చి, పైన ఇంకో రెండు వరాలిచ్చెను.

ఇంకా చదవబోతూంటే యముడు "ఆగు! మానవుడివైన నీవు మాచర్యల్నే విమర్శిస్తున్నావురా! ఎంత కావరం నీకు!" అని గద్దించాడు. గోపాల్రావేం తక్కువ తినలేదు. "స్వామీ! ధర్మం ఎవరికైనా ఒకటే కదా! దేవతలకో ధర్మం, మనుష్యులకింకో ధర్మం ఎలా ఉంటుంది! ధర్మసంరక్షకులైన తమరే సెలవీయండి!" అంటూ సమవర్తినే ఇరకాటంలో పెట్టేశాడు. సభంతా అవాక్కయింది. యముడు కొంచెంసేపాలోచించి "ఏమైనా సరే! నిన్ను భూలోకానికి పంపడం కుదరదు! ప్రస్తుతానికి కొంతకాలం స్వర్గానికి వెళ్లిరా! తర్వాత ఆలోచిస్తా నీ సంగతంతా!" అని భటుల్ని ఆపనికై ఆజ్ఞాపించాడు. యమభటులు గోపాల్రావుని తీసికెళ్లి సరాసరి స్వర్గంలో ఇంద్రసభ ముందొదిలిపెట్టేశారు.

ఆ ఇంద్రసభలో యక్షులు, గంధర్వులు, దిక్పతులు, మహర్షులు. .. ఎందరో కూర్చున్నారు. రంభ అత్యద్భుతంగా నృత్యం చేస్తోంది. ఇంద్రుడు మహానందంగా ఉన్న ఆసందర్భంలో గోపాల్రావు ప్రవేశించాడా సభలోకి చంకలో పెట్టెతో సహా. మహేంద్రుడికి ఒళ్లు మండిపోయింది. "ఎవడవురా నువ్వు? ఇలా సభలో ప్రవేశించడానికి

అనుమతించిందెవడు?" అంటూ ఎగిరేశాడు. గోపాల్రావు అతి వినయంగా "అయ్యా! నేనొక సామాన్యమానవుణ్ణి. యమభటులు పొరబాటున నన్ను యమలోకానికి పట్టుకుపోయారు. నాసంగతి విచారించి యమధర్మరాజుగారు నన్నిక్కడికి పంపారు." అని బదులుచెప్పాడు. "నీవేం జగదేకవీరుడివా ఏంటి నరకంనించి స్వర్గానికి వచ్చెయ్యడానికి! తక్షణం వీణ్ణి బైటకి గెంటండి!" అంటున్న మహేంద్రుడి మాటకి అడ్డంవచ్చి నారదుడు "దేవేంద్రా! తొందరపడకు! అతని చేతులో ఉన్న పెట్టెలో ఏమన్నా మహత్తుందేమొ!" అని సందేహం వెలిబుచ్చాడు. "నరాధములకి భయపడేవాడు కాదీ మహేంద్రుడు నారదా! అయినా నువ్వంటున్నావు కాబట్టి కనుక్కుందాం దాని సంగతి!" అని గోపాల్రావుకేసి తిరిగి "నీ దగ్గరున్న పెట్టె కధేమిటి?" అని గర్జించాడు ఇంద్రుడు.

"పిట్ట వల్లోపడింద"ని మురిసిపోతూ గోపాల్రావు కంప్యూటర్ గురించి నరకంలోలాగే ఇంకో ఉపన్యాసం దంచేశాడు. ఇంద్రసభంతా డంగయి పోయింది ఒక్కసారి! ఈ పెట్టెలో అందరిగురించీ సమాచారం ఉందన్నాడు గోపాల్రావు. ఇంద్రుడు కాస్తంత చల్లబడి, "అయితే నాగురించేం ఉందయ్యా అందులో!" అన్నాడు వేళాకోళంగా! గోపాల్రావు కంప్యూటర్ ఓపెన్ చేసి "మహేంద్రుడు" అని టైపుచేసి "తమగురించి పెద్దగ్రంధమే ఉంది మహేంద్రా!" అని ఇలా చదవసాగాడు.

నివాసం: స్వర్గలోకం
వృత్తి: తిని తిరగడం
చేసినపనులు: 1. విశ్వామిత్రుని తపోభంగానికై మేనకను పంపెను. 2. కర్ణుని మోసగించి కవచకుండలాలు సంగ్రహించెను. 3. గౌతమ మహర్షి ఆశ్రమంలో అహల్యను . . .

"ఆపు! నీ అసందర్భ ప్రేలాపనలు! ఈనరాధముణ్ణి వెంటనే బంధించండి!" ఆజ్ఞాపించాడు మహేంద్రుడు కోపావేశంతో.

పక్కకి తిరిగి నారదునితో "ఇదేంటి నారదా! వీడెవడో దేవాంతకుడిలాగున్నాడే! ఇప్పుడు గత్యంతరం ఏమిటి?" అనడిగాడు. నారదుడు "మహేంద్రా! వీణ్ణి బంధిస్తే ఏం లాభం! నీగుట్టంతా ఆపెట్టెలోకెక్కేసిందప్పుడే! ఇంకా ఇక్కడివాళ్ల కధలన్నీ బైటపడకుండా చూడు!" అని బెదిరించి, ఇంద్రుడి చెవిలో రహస్యంగా ఏదో చెప్పాడు. గోపాల్రావుని బంధిస్తున్న భటుల్ని ఆగమని కళ్లతో సైగచేసి దేవేంద్రుడు సభనుద్దేశించి "సభాసదులారా! ప్రజ్ఞ ఎక్కడున్నా గౌరవించవలసిందే! పూర్వం వీరుడైన ఒక మానవునికి నాకుమార్తె నిచ్చి వివాహం చేసిన విషయం మీకు తెలిసిందే! ఎంతోకాలంగా నేనొక కార్యదర్శి కోసం లోకాలన్నీ గాలిస్తున్నాను. అన్ని అర్హతలూ ఉన్న ఈ మానవుణ్ణి ఈక్షణంనుంచే నా కార్యదర్శిగా నియమిస్తున్నాను." అంటూ లేచాడు సింహాసనం మీదనించి, సభ ముగింపుకు సూచనగా!!

**********

(ఆస్ట్రేలియా తెలుగు పలుకునుండి
కృతజ్ఞతలతో.



**Congratulations to Ushasri Raghunathan on the occasion of her Bharatanatya Rangapravesam. The performance was given on Saturday June 29,'91 at New Brunswick High school in New Brunswick, New Jersey.**

It was a great day at a school just large enough to hold the onlookers of 700 family and friends, all who have either known Usha for a long time or just recently have had the pleasure of her acquaintance. This performance was traditional in its selection of dances, but quite new to many in its style and interpretation. However, the applause suggested that the audience were pleased with what they saw. If I may add a bit more of my "non-dancer" opinion, I think the reason for Usha's success is her dedication to the culture in which she was raised. Usha's ability to understand Telugu and Indian music well, undoubtedly enhanced her performance. This could be seen in her physical interpretation of the music and in her facial expressions and in the fact that she seems to have enjoyed herself up on the stage. Of course, it goes to show you what hard work and/or a lot of talent can produce as well!

The best part of any rangapravesam is the coming together of friends to appreciate talent and hard work. The organization and behind the scene work were very efficient and done from the heart, as if all involved were part of Usha's family. I think everyone in the auditorium that day wants to congratulate Usha once again, for a job well done! - Rajita Bhavaraju

(**Ushasri Raghunath**, daughter of Kidambi and Prabha Raghunath, TFAS life members, has had her dance debut in Bharatanatyam on June 29, 1991. Her guru is Selvi Chandranathan of Edison, NJ. She has had also her training for a couple of months from the guru of Selvi, Kalaimamani, Padmasri Adyar Lakshman of Kalakshetra, Madras, who also performed Nattuvangam. The vocalist was Prabha. Dr. Arudra and Smt. K. Ramalakshmi, the chief guests, while congratulating the artist predicted a bright future for Usha. Smt. Yeddanpudi Sulochanarani, the novelist, also attended the performance.)

# Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue
Edison, NJ 08820

201-396-4860
201-530-9312

25 Mechanic Street
Red Bank, NJ 07701

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

Rated "One of the Best" Indian Restaurants in New Jersey by the *New York Times* & "Very Good" by the *Star Ledger*

# CHAND PALACE

**79 Washington Street (Rt. 24 W.)**
**Morristown**

## 539-7433

FINE EXOTIC INDIAN CUISINE
A MAGICAL DINING EXPERIENCE
**Featuring Seafood • Vegetarian • Meat Dishes**
Prepared With Mild, Medium Or Hot Spices
Discover & Enjoy The Exotic New Flavors From Our Tandoor (Clay) Oven

Open For Dinner 7 Days
•••••
Open For Lunch Mon-Sat 11:30am - 2:30pm
•••••
We Arrange For Private Parties, Birthdays, Weddings
•••••
Full-Service On & Off-Premise Catering
•••••
Parties & Corporate Functions - All Occasions
•••••
Complete Take-Out Service




## 50% OFF

**Second Dinner of Equal or Lesser Value (Minimum 2 Dinners)**

With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

## $3 OFF

**Any Luncheon Check of $10 or More. Buffet Excluded**

With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

## $3 OFF

**Any Take-Out Order of $10 or More**

With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

# "సినిమాపిచ్చి"

విప్పర్ల సూర్యప్రకాశరావు
MORGANTOWN, WV

"ఏమండీ ఎంతండీ కలక్షన్?" ఒగరుస్తూ వచ్చి, అదుర్దాగా అడిగింది. ఒక బెల్‌బాటమ్ ఫాంటు. వయస్సు ఇరవై వుండొచ్చు. చూడ్డానికి స్టూడెంటులా ఉన్నాడు రాంగ్ నంబరేకదా అన్న ధీమాతో నేనేమీ సమాధానం చెప్పలేదు.

"మిమ్మల్నేనండి, ఎంతండీ కలక్షన్ అంటే మాట్లాడరేం!" ఈసారి కాస్త నిష్ఠూరంగా అడిగాడు. ఆయనగారు అంతలా అడుగుతుంటే నేనేదో నిర్లక్ష్యం చేసినట్టు!

"ఏ కలక్షన్?" అన్నాను చిరాగ్గా ఈసారి కుర్రాడు ఓరి వెర్రివాడా అన్నట్టు చూసాడు నన్ను. నేను కూడా ఓరి పిచ్చివాడా అన్నట్టు కిందకూ పైకి చూసాను

"ఏ కలక్షన్ అంటారేమిటండీ హాలు కెదురుగా నిలబడి? మార్నింగ్ షోది." కాస్త గట్టిగానే అన్నాడు కుర్రాడు. ఎదురుగా చూసాను.

"పిచ్చి సచ్చినోడు" సినిమా ఎదురుగా వున్న థియేటర్లో మార్నింగ్ షోతో ప్రారంభం మరి! అంటే అతని ఉద్దేశం ఆ సినిమాకు ఉదయం ఆటకు ఎంత డబ్బు వచ్చిందో ఊళ్ళో అందరూ తెల్సుకోవడం కనీస కర్తవ్యం కాబోలు. నేను నరసాపురం వెళ్ళే బస్సుకోసం హాలుకెదురుగా వున్న బస్టాప్‌లో నిలబడి అరగంట కావస్తుంది.

"నాకు తెలియదు" అని ముభావంగా చెప్పి పేపర్లో తలదూర్చబోయాను. ఆ మాట విన్న స్టూడెంట్ అబ్బాయి నేనేదో మర్డర్ చేసినట్టు చూసాడు. కోపంగా అటువైపు మొహం కూడా తిప్పుకున్నాడు.

ఇంతలో రెండు జులపాలు మరోమూడు పెద్ద బెల్టులు వచ్చాయక్కడికి. కాలేజీ అవతారాలే. వాళ్ళందరి చేతుల్లోనూ ఆంధ్రావనిని పునీతం చేస్తున్న సినిమా పత్రికలే

"ఎంతో తెల్సురా?"

"ఎంత?"

"రెండు హాళ్ళల్లోనూ కలిపి సుమారు మూడువేలు"

"ఇలా అయితే వారం రోజుల్లో రికార్డు కలక్షన్ అయిపోతుంది ఆంధ్రా అంతా కలుపుకుంటే!"

"ఏడిశావులే కష్టం. ప్రస్తుతం వారం రోజుల రికార్డ్ కలక్షన్ ఎంతో తెల్సా?"

"'నాగోల' సినిమాకి వారంరోజుల్లో యిరవై రెండు లక్షల నలభైవేల మూడొందల యిరవై, పదిహేడు పైసలు ముప్పయిమూడు థియేటర్లలో రిలీజు తెల్సా?"

"నీ మొహం. రికార్డు 'కాసుకోరా నాదెబ్బ' సినిమాది. వారం రోజుల్లో యిరవైమూడు లక్షల ఎనభైతొమ్మిదివేల తొమ్మిదివందల డబ్బయిఒకటీ అరవైమూడు పైసలు. ఏదీ మైసూరు మద్రాసు కలక్షన్లు కలుపుకోకుండా!

"ఓరి శుంఠల్లారా! మీ యిద్దరిదీ తప్పు. యింతవరకూ రికార్డ్ 'దోమ రామమ్మ' సినిమాది. అది లేబర్ బొమ్మ తెల్సా?" ఇరవై నాల్గు లక్షల తొంబయి ఎనిమిదివేల ఐదు వందల నలభైఒక్క రూపాయి కలక్షన్. మైసూరు మద్రాసే కాదు నార్త్ యిండియాలో యీ చిత్రపు హక్కులు అమ్మినందువలన వసూళ్ళలో కలపలేదు

"ఒరేయ్!

రిజర్వ్‌డు టికెట్ బ్లాక్‌లో యిక్కడ ముప్పయి రూపాయలమ్మింది తెల్సా- ఇది కూడా రికార్డేనట ఆంధ్రదేశంలో"

"అవును. ఆ సినిమాతోటేగా సినీతార "భాగ్యశ్రీ"కి సుడందుకుంది."

"ఆసినిమా ఎపుడు ప్రారంభోత్సవము చేసారో తెల్సా? భాగ్యశ్రీ' పుట్టినరోజునే. అంటే జూలై యిరవై తారీఖున యాభైమూడో సంవత్సరం శుక్రవారం."

"అందుకే అసలుపేరు అదెమ్మను మార్చేసి నిర్మాత 'భాగ్యశ్రీ' అన్నాడట. దాంతో ఆయనకు భాగ్యం అంటుకుపోయింది.

"అంటే 'భాగ్యశ్రీ'కి పాతికేళ్ళా?"

"ఒరేయ్!

హీరో నటరాజారావుగారు పుట్టిన యిరవైనాల్గు సంవత్సరాల తొమ్మిది నెలలకు ఆవిడ పుట్టింది. అంటే ఆవిడకు యిరవై రెండు కంటే ఎక్కువ వుండవు!"

"కాదు పాతికేళ్ళే పందెం"

"సరే పందెం"

"ఎంత?"

"బీర్ బాటిల్"

"బోడి బీర్‌బాటిలా?"

"పోనీ రమ్ విత్ కోక్ సారీ సెవన్టీ సెవన్............
..............................................................."

నేను చిరాగ్గా దినపత్రిక పేజీలు తిప్పుతున్నాను. మూడో పేజీలో ఐ.ఏ.ఎస్ పరీక్షా ఫలితాలు కృతార్థులైన నూటయాభైమంది అభ్యర్థులలో మూడు పేర్లు మాత్రమే తెలుగువారివిలా కనబడ్డాయి. ఒకటి రావు, రెండవది రాజు, మూడవది మూర్తి

పక్క పేజీలో వున్న ఐ పీ యస్. చూస్తే ఒకరావు మరో మూర్తి మాత్రమే

ఈ కనిపించిన రావు మూర్తుల కోసం దక్షిణాది రాష్ట్రాలు పోటీపడితే ఆంధ్రదేశానికి ఒక మూర్తో. ఒక రావో రాకపోవచ్చు కూడా!

ఇవేకాదు మరెన్నో అఖిలభారత స్థాయిలో జరిగే పోటీపరీక్షల్లో తెలుగుయువకుల పేర్లను భూతద్దంలో వెతుక్కోవాల్సి వస్తుంది. ప్రతిపోటీ పరీక్షల్లోనూ ఒకటో. రెండో పరీక్షాపత్రాలు సినిమాలమీద వుంటే తప్పకుండా మన కుర్రవాళ్ళపేర్లు ఫలితాల్లో కోకొల్లలుగా కనిపించవచ్చేమో!

ఆ ఆలోచన రాగానే నాకు బాధకలిగింది. మనసు మూలిగింది.

ఒళ్ళు తెలియక పిచ్చిగా వచ్చించుకుంటున్న ఆకుర్ర వాళ్ళను చూస్తే కోపం కంటే జాలి కలిగింది నాలో!

ఎంతయినా బడిపంతుల్నికదూ!



# కథకందని కథ..

సేయ స్పేమురళి
CLAREMONT, CA.




ఉసూరుమంటూ వచ్చి, అరిగిపోయి అవసాన దశలో వున్న పాత కాన్పూరు చెప్పులు గది మూల విడిచి పడక్కుర్చీలో కూలబడ్డాడు శ్రీధరరావు. బూజుపట్టిన గోడలు గతుకులుపడ్డ నేల బందిఖానాలాగా అనిపిస్తుంది అతనికా యిల్లు. ఆఫీసులో వున్నంతసేపే నయం, ప్రభుత్వంవారి పంకా విసిరే గాలన్నా వచ్చి తగులుతుంది. ఆ యింటికీ, గాలికీ ఉన్న వైరం ఎలాంటిదో గానీ, ఏమాత్రం వాయుదేవుడికి ప్రవేశం లేకుండా కట్టుదిట్టాలు చేశాడు ఇంటి యజమాని. ఏదేమైతేనేం ఓలి తక్కువ కదా అని గుడ్డిముండని పెళ్ళాడినట్లుంది. అయినా శ్రీధరరావుకీ ఆ యింటికీ ఓ మానసికమైన సంబంధం వుంది. అందులోకి వచ్చాకినే అతని తండ్రి చనిపోయాడు. అంటే పాపంలా పెరిగిపోయే తండ్రి రుణాలు నిలిచిపోయాయన్నమాట. తండ్రి చావుకి సంతోషించే తనయుడుంటాడా అని దవడలు నొక్కుకునేవాళ్ళుంటారు. కాని ఏనాడో చెప్పాడెవడో. తండ్రి అప్పారావు, తల్లి వ్యభిచారిణి, కొడుకు అపండితుడూ అయితే శత్రువుతో సమానం అని. మరో విలువ కూడా ఉందా యింటికి. తండ్రి పోయిన వారాంతంలోనే ఆ యింటి యజమాని నడిపే పత్రికాఫీసులో ఉద్యోగమయ్యింది శ్రీధరరావుకి.

"కాఫీ యివ్వనా" అన్నదతని తల్లి నెమ్మదిగా.

ముందు కాసిని మంచినీళ్ళిచ్చి, తర్వాత కాఫీ ఇవ్వు అంటూ కేక వేశాడతను. ఎంత వద్దనుకున్నా విసుగు ధ్వనిస్తూనే ఉంది గొంతుకలో. ఓ చేత కాఫీ గ్లాసూ, మరో చేత మంచినీళ్ళ గ్లాసూ తెచ్చియిచ్చిందావిడ. కాఫీ పొగచూరిన వాసన వేస్తున్నా దాగానే ఉందనుకుంటూ తాగేశాడు.

నెమ్మదిగా లేచి బట్టలు మార్చుకుంటున్నాడు. అతని తల్లి వచ్చి చేతులు కలుపుకొని అతనివంకే చూస్తూ నిల్చుంది. ఆవిడ ఏదో చెప్పడానికి సంశయిస్తోందని గ్రహించాడు.

ఏమిటమ్మా అన్నాడు సాధ్యమైనంత సౌమ్యంగా.

పెద్దన్నయ్య ఉత్తరం వ్రాశాడు. చంటాడికి జబ్బు చేసిందట. డబ్బులేక యిబ్బంది పడుతున్నానని వ్రాశాడు. ఆవిడ గొంతు వణుకుతున్నది. తల్లి కండ్లలోకి సూటిగా చూశాడు శ్రీధరరావు ఆమె తల వాల్చుకుంది.

"నువ్వేళ్ళాలనుకుంటున్నావా?" కోపంతో కేకలెయ్యడం అతనికిష్టం లేదు. తను వేసిన ప్రశ్న యెంత అసందర్భంగా ఉన్నదీ అతనికి తెలుసు. అయినా పెదవ మనసు విసుగు పట్టలేకపోతోంది.

"నే నెందుకురా వెళ్ళడం. వాడేం నన్ను రమ్మనలేదు. నీ వీయినంత చూసి పంపిస్తే సంతోషిస్తాడు."

శ్రీధరరావు మనసు కోపంతో భగ్గుమంది. అన్నగారు సంతోషిస్తాడు. అందుకని కొన్ని నెలలయినా మళ్ళీ ఉత్తరం వ్రాయడు. పంపలేకపోతే నిష్ఠూరాలతో నిండిన కార్డొకటి బరికిపడేస్తాడు. ఇక్కడీపెద మనసు కుళ్ళబెట్టుకుని బాధ పడుతుంది.

"సరేలేమ్మా. ఈ రోజునే నా కథ తాలూకు వచ్చే పాతిక రూపాయలందింది. రేపు పంపిస్తాలే అన్నయ్యకి." ఆ మాటలంటూంటే అతని మనసులో లక్ష భావనలు మెదిలాయి. ఆ డబ్బు అందుతుందని అతను చాలా ఎదురుచూశాడు. దానికి ఖర్చు సిద్ధంగా యోచించుకుని పెట్టుకున్నాడు. అంగి, మేకులు తేలిన చెప్పులకు బదులు కొత్త జత కొనుక్కోవాలని, చాలా అవసరంగా ఉందని అడిగిన శారదకో అయిదు రూపాయలు చేబదులుగా ఇవ్వాలని, ఇంకా మరో రెండు ఖర్చులు. వీలైతే తల్లికో నేతచీర కొనాలని కూడా అనుకున్నాడు. ఇపుడన్నగారికి పంపడం మానేసి, తల్లికి చీర కొన్నా ఆవిడ సంతోషించదు.

లుంగీ పంచ కట్టుకుని, చొక్కా వేసుకుని పెరట్లోకి కుర్చీ మార్చుకుని కూర్చున్నాడు అతను. అంత ఇరుకులోనూ కూడా అతనికా పెరడు దానిలో అల్లిబిల్లిగా పెరిగిన లతలూ అంటే యిష్టం. మనసు ఒకాగ్గా ఉన్నప్పుడూ, నిరుత్సాహంగా ఉన్నప్పుడూ అక్కడ కూర్చుంటే తియ్యటి ఊహలు వస్తాయతనికి. అదేమిటో ఆ రోజు ఎంత మర్చిపోదామన్నా తన్ను చుట్టుముట్టాలనుకున్న ఆర్థిక ఇబ్బందులు మరపుకురావడం లేదు. తల తిప్పి ప్రక్కకి చూశాడు నూతి గిలక తెగ చప్పుడు చేస్తోంది. శరీరంలోని బలం అంతా పుంజుకొని నీళ్ళు లాగుతున్న తల్లిని చూస్తే హఠాత్తుగా అతని కళ్ళలో నీళ్ళు గిర్రున తిరిగాయి. మనసంతా ఆవిడ ఆలోచనతో నిండిపోయింది.

"శ్రీధరం నా జన్మకు సుఖం రావాలంటే నువ్వు తొందరగా చదువు పూర్తిచేసుకుని ఉద్యోగం చెయ్యాలిరా." రోజూ ఓ మారన్నా అలా అనేదావిడ నిరాశను కప్పి నవ్వడానికి ప్రయత్నిస్తూ.

మారమ్మా, నే ఉద్యోగం చేసేటప్పుడు.... అంటూ మొదలుపెట్టి ఏవేవో చెప్పేవాడు అతను. అవన్నీ పసిమనసుతో చేసిన ప్రజ్ఞలు. జీవితం అంటే ఏమిటో తెలియని రోజులు. బ్రతుకంతా పుస్తకాలతో, ఆటలతో, పరీక్షలతో నిండిపోయి ఉంటుందనీ, మహాపోతే ఏ కలెక్టరుద్యోగమో చేయాల్సివస్తుందని అనుకునే అమాయకపు దినాలు. పెసాపెసాకీ ఎంత విలువుందో తెల్సిన యీ నాటికీ, ఓ కానీ ఉంటే జీళ్ళో, పిప్పరమెంట్లో కొనుక్కు తినే ఆనాటికీ ఎంత వ్యత్యాసం. అది కడుపు నిండిన బేరం. ఇది కడుపుకు వెదుక్కోవాల్సిన పరిస్థితి.

చిన్నప్పటి నుంచి శ్రీధరానికి విచారంగా ఉండటం అన్నా, ఏడవటం అన్నా చాలా చిరాగ్గా ఉండేది. ఎపుడూ నవ్వుతూ, ఆడుతూ, పాడుతూ తిరగాలని ఊహించేవాడు. అతని తండ్రి ఎపుడూ ఇంట్లో ఉండేవాడు కాడు. ఉన్న కొద్దిసేపట్లోనూ తల్లితో దెబ్బలాటే. ఆమెను కొట్టి ఇంట్లోంచి అరుచుకుంటూ వెళ్ళిపోయేవాడు. అదంతా చూస్తే ఇతనికి ఆశ్చర్యంగా ఉండేది కాదు. ఆటల్లో తనూ, తన నేస్తాలూ పేచీ వస్తే అలాగే తిట్టుకొనేవారు. అదీ అలాంటిదే అని అనుకునేవాడు. అతని ఇద్దరు అన్నగార్లూ కూడా ఇంట్లో ఉండేవారు కాదెపుడూ.

శ్రీధరానికి అపుడపుడు జ్ఞాపకం వస్తుంటుంది. తన అన్నగార్లిద్దర్నీ తల్లి అనే మాటలు – "ఏం పిల్లల్రా మీరు? నా ఖర్మకొద్దీ దొరికారు తిరిగిన వీధి తిరక్కుండా అలా అచ్చోసిన ఆంబోతుల్లా వెతనాలు సాగించకపోతే ఇంట్లో ఉండి ఆ చదువు సంగతి పట్టించుకోకూడదూ" వాళ్ళెపుడూ ఆమె మాట లెక్కించేవారుకాదు. ఇపుడా సంగతులన్నీ గుర్తొస్తే శ్రీధరానికి అన్నల మీద గొంతు వరకూ నిండుతుంది కోపం. చిన్నపుడు చదువుకోకుండా, వయసొచ్చేసరికి పెళ్ళిళ్ళు చేసుకొని, ఆ కట్టుకున్న వాళ్ళని అర్థాకలితో మాడుస్తూ చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తున్నా, వారిద్దరూ, అడపా దడపా డబ్బుకోసం తమ్ముడికి లేఖలు వ్రాయడం తప్ప వాళ్ళిద్దరికీ ఇతనితో మరేం సంబంధం లేదు.

మనసు పెడదారులు పట్టి చదువులు చెడగొట్టుకున్నారు అతని అన్నగార్లు. చదువు సాగించే తాహతు లేక మానుకోవలసి వచ్చింది శ్రీధరరావు.

అతని తల్లి [illegible] విషయాల్లో ఒకటిగా వుంటుంది అతనికెపుడూ. ఆమెను ఎవరె[illegible] బాధించినా బదులుగా వారినామె ప్రేమించిందే గానీ ఏమాత్రం ద్వేషించలేదు. ఆమె జీవితంలో ప్రవేశించిన వారంతా ఆమెను ఏదో విధంగా బాధించారేగానీ సుఖపెట్టలేదు. కానీ ఆవిడ ఎవరినీ కించిత్తు దూషించదు. కర్మ సిద్ధాంతం ఆవిడ నరాల్లోకి జీర్ణించుకుపోయింది. అని ఆమెను చూస్తే అనిపిస్తుంది సహజంగా ఆలోచించేవాళ్ళకి.

తల్లి నుంచి యీ గుణం శ్రీధరరావుకు అబ్బిందని బయటవాళ్ళు యిట్టే గ్రహిస్తారు. కానీ అతను ఎప్పుడూ తన గురించి ప్రశ్నించుకోడు. తనలో కూడా తల్లి గుణాలున్నాయని తెల్సుకోలేక పోవడం వల్లనే. అతనికావిడ ఒక పెద్ద ప్రశ్నగా ఉంటోంది. శ్రీధరరావు అందరినీ ప్రేమిస్తాడు. ఆ సంగతి మాత్రం అతనికి తెలియదు.

శారద శ్రీధరరావుకు చదువుకునే రోజుల్నుంచీ పరిచయం. ఆమె అంటూంటుంది. "శ్రీధరంగారూ, మీరు ఏమిటో మీకు తెలీదు. ప్రపంచం గురించి మీకు చాలా తెలుసు. ఈ విషయం మీ రచనల్లో నుంచి చూస్తే అర్థమౌతుంది. అయినా మీకు తెల్సినన్ని సంగతి మీరు గ్రహించరు. ఆమె అలా అన్నప్పుడల్లా అతను నవ్వుతాడు. తన రచనల్లోంచి ఒక పాత్రవచ్చి అలా అంటున్నట్లనిపిస్తుందతనికి. అంతేకాని ఆమె అనేదాంట్లో ఏదో విలువ ఏమైనా ఉందేమోనని ఎప్పుడూ తిరిగ్గా ప్రశ్నించుకోలేదు. అలా ప్రశ్నించుకుని తన వ్యక్తిత్వం మీద సరైన నమ్మకం ఉంచుకుంటే శ్రీధరం నిత్యజీవితంలో చాలా హోదా ఉన్న వ్యక్తి అయ్యేవాడు. అతను నిజ జీవితంలో సాధించలేనివన్నీ అతనికి తెలియకుండానే అతని రచనల్లో వచ్చే పాత్రలు సాధించివేస్తాయి.

"కళ్ళమ్మట నీళ్ళు పెట్టుకుంటావేమిట్రా?" అతని తల్లి మాటలు విని ఉలిక్కిపడ్డాడు. చెంపలమ్మట కారిన కన్నీళ్ళు చూసి సిగ్గుపడ్డాడు.

"ఏదో పడినట్లుంద"ని వ్యర్థమైన నవ్వొకటి నవ్వాడు.

ఆవిడ ఏదో సణుక్కుంది

సంధ్య జారుతోంది. అంతా కోలాహలంగా వుంది. పక్షులు రకరకాలుగా అరుస్తూ చెట్లమ్మట హుషారుగా ఎగురుతున్నాయి. నూతిగట్టు మీద తెల్లపిల్లొకటి తీరిగ్గా కూర్చొని చెట్లమూలకు చూస్తోంది. అంతా అర్థంపర్థం లేకుండా కనిపిస్తున్నది శ్రీధరానికి.

అతని తల తిప్పితే తల్లి ఇంకా అక్కడే వుంది. ఆశ్చర్యంగా చూశాడామెవంక.

"ఏదో కథ వ్రాస్తే అందుకు బహుమతి వచ్చిందన్నావు కదూ" హఠాత్తుగా ఆవిడ వేసిన ప్రశ్న–అంతకు ముందెన్నడూ ఆవిడని ఆకర్షించనిది. అతను విస్మయంగా కళ్ళు పెద్దవి చేశాడు.

"అవునమ్మా" అన్నాడు.

"ఏం కథ వ్రాశావు నువ్వు. ఆడవాళ్ళ గురించా ఏమిటి?"

"ఏదో పోనిద్దూ, నీకేం తెలుస్తుంది." ఆ విషయం గురించి ఎక్కువ మాట్లాడడం ఇష్టంలేదు అతనికి.

"ఎందుకు తెలీదూ! అలా ఎందుకంటున్నావు నువ్వు."

శ్రీధరానికి ఏం చెప్పాలో తోచలేదు. కాసేపుండి ఆవిడే ప్రారంభించింది తిరిగి.

"నాకు తెలుసు మీరందరూ ఏం కథలు వ్రాస్తారో. ఇంకా అనుభవం చాలదు మీకు. మీ కథల్లో వచ్చేవాళ్ళంతా విచిత్రంగా వుంటారు కదూ. వాళ్ళవి నిత్యజీవిత విషయాలు అంతగా బాధించవనుకుంటాను. అసలు వాటిల్లో భాషే నాకు గమ్మత్తుగా వుంటుంది"—ఆలోచిస్తున్నట్లుగా కొన్ని నిముషాలు మౌనం వహించిందావిడ. అప్పటికే శ్రీధరరావుకు ఆశ్చర్యం శృతిమించుతోంది. ఈవిడగాని కొంపదీసి యీ పత్రికలూ అవీ చదువుతోందా ఏమిటి? అలా అనుకోగానే అతనికి ఏదో లజ్జాభావం కలిగింది. అతని రచనలు, వాటిలో పాత్రలు ఒక సారి రీలులా మెదిలాయి మనసులో.

"శ్రీధరం? నా కథ వ్రాయగూడదూ నువ్వు." ఈసారి అతని ఆశ్చర్యం మొహమంతా వ్యాపించింది. ఆవిడ కంఠంలో ఆతృతగానీ, తడబాటుగానీ లేవు. కాని, ఏదో ఉద్రేకం అపుకుంటున్నట్లుగా అనిపించిందతనికి.

"నీ కథా?"

"ఏం వ్రాయకూడదా?" మరికొంతసేపు మౌనం రాజ్యం ఏలింది.

శ్రీధరానికి మొదటిసారిగా రచనలమీద ఒక విమర్శనా దృష్టి కలిగింది. ఈనాడు వస్తున్న రచనల్లో ఏముంది? వాస్తవికత కోసం వెదుక్కోవలసి వస్తున్నది. వ్యాపార దృష్టిలో నడుస్తున్నది సాహిత్యం. వ్రాసేవాడు డబ్బుకోసం, ప్రచురించేవాడూ దానికోసమే. ఎటొచ్చీ చదివే వాడిలో వుంది తేడా. పాఠకుల్లో చాలామంది ఉబుసుపోకకు చదువుతారు. ఇపుడు ప్రచారంలో ఉన్న సాహిత్యంలో ఎక్కువ భాగం ఉబుసుపోకకు

"అవునమ్మా" అన్నాడు.

"ఏం కథ వ్రాశావు నువ్వు. ఆడవాళ్ళ గురించా ఏమిటి?"

"ఏదో పోనిద్దూ, నీకేం తెలుస్తుంది." ఆ విషయం గురించి ఎక్కువ మాట్లాడడం ఇష్టంలేదు అతనికి.

"ఎందుకు తెలీదూ! అలా ఎందుకంటున్నావు నువ్వు."

శ్రీధరానికి ఏం చెప్పాలో తోచలేదు. కాసేపుండి ఆవిడే ప్రారంభించింది తిరిగి.

"నాకు తెలుసు మీరందరూ ఏం కథలు వ్రాస్తారో. ఇంకా అనుభవం చాలదు మీకు. మీ కథల్లో వచ్చేవాళ్ళంతా విచిత్రంగా వుంటారు కదూ. వాళ్ళవి నిత్యజీవిత విషయాలు అంతగా బాధించవనుకుంటాను. అసలు వాటిల్లో భాషే నాకు గమ్మత్తుగా వుంటుంది"—ఆలోచిస్తున్నట్లుగా కొన్ని నిముషాలు మౌనం వహించిందావిడ. అప్పటికే శ్రీధరరావుకు ఆశ్చర్యం శృతిమించుతోంది. ఈవిడగాని కొంపదీసి యీ పత్రికలూ అవీ చదువుతోందా ఏమిటి? అలా అనుకోగానే అతనికి ఏదో లజ్జాభావం కలిగింది. అతని రచనలు, వాటిలో పాత్రలు ఒక సారి రీలులా మెదిలాయి మనసులో.

"శ్రీధరం? నా కథ వ్రాయగూడదూ నువ్వు." ఈసారి అతని ఆశ్చర్యం మొహమంతా వ్యాపించింది. ఆవిడ కంఠంలో ఆతృతగానీ, తడబాటుగానీ లేవు. కాని, ఏదో ఉద్రేకం అపుకుంటున్నట్లుగా అనిపించిందతనికి.

"నీ కథా?"

"ఏం వ్రాయకూడదా?" మరికొంతసేపు మౌనం రాజ్యం ఏలింది.

శ్రీధరానికి మొదటిసారిగా రచనలమీద ఒక విమర్శనా దృష్టి కలిగింది. ఈనాడు వస్తున్న రచనల్లో ఏముంది? వాస్తవికత కోసం వెదుక్కోవలసి వస్తున్నది. వ్యాపార దృష్టిలో నడుస్తున్నది సాహిత్యం. వ్రాసేవాడు డబ్బుకోసం, ప్రచురించేవాడూ దానికోసమే. ఎటొచ్చీ చదివే వాడిలో వుంది తేడా. పాఠకుల్లో చాలామంది ఉబుసుపోకకు చదువుతారు. ఇపుడు ప్రచారంలో ఉన్న సాహిత్యంలో ఎక్కువ భాగం ఉబుసుపోకకు
తరహా. తనకే పెద్దరికం వచ్చేసరికి ఇక ఈయనకు పగ్గాలే తెగిపోయాయి. ఉన్నదంతా ఊడ్చి తన సరదాలు తీర్చుకునేవారు. ఏపూటకాపూట తిండి గింజలు కొనుక్కురావడం గూడా నాపనే. ఓసారి ఏమైందంటే...." ఆవిడ ధోరణి చూస్తుంటే అతనికి భయం వేసింది. అలా తన జీవితమంతా చరిత్రగా వల్లిస్తుందేమో అని. అందులోని భయంకరత్వాన్ని అతను భరించలేడు.

"లాభం లేదమ్మా! ఇలాంటి కథలు చదివే ఓపిక ఎవరికీ ఉండదు. దరిద్రంతో తెల్లారే బ్రతుకుల గురించి తెల్సుకోడం పాతపడిపోయింది. అతని మాటలు పూర్తి కాకుండానే పోస్టు కేక వినపడింది.

వచ్చిన ఉత్తరం చదూకోగానే అతని ముఖం సంతోషంతో విప్పారింది. అతని కథకు పత్రికవాళ్ళు మొదటి బహుమతి ఇచ్చారు.

"అమ్మా నా కథకు బహుమతి వచ్చిందమ్మా, అయిదొందల రూపాయలు వస్తాయి

ఆవిడ సంతోషం కనబరచలేదు. అక్కడ్నుంచి మౌనంగా లేచి

వెళ్ళిపోయింది. సంతోషంలో అతనా విషయాన్ని గమనించలేదు

రెండునెలలు గడిచిపోయాయి. ఈ మధ్య కాలంలో అతని తల్లి రెండు మూడు సార్లు తన కధ వ్రాయమని అడిగింది. ఆవిడ పద్ధతులు ఈ మధ్యకాలంలో మారిపోయాయి. తనలోతనే మాట్లాడుకోవడం మొదలు పెట్టింది. అతను గమనించటంలేదు కానీ అప్పుడప్పుడామె సన్నగా ఏడవడం మరో సమయంలో మెల్లగా నవ్వుకోవడం లాంటి చేష్టలు చేస్తుండేది. సాహిత్య ప్రపంచంలో శ్రీధరరావుకు పేరు పెరుగుతోంది. అతని రచనలు ప్రజాబాహుళ్యపు అభిరుచులకు అనుగుణంగా ఉంటు న్నాయి.

తల్లి మాత్రం అతనికి సమస్యగానే ఉండిపోతోంది. ఆవిడ తన కధ చెప్ప ప్రయత్నించినపుడల్లా అతను దాటవేస్తూనే ఉన్నాడు. అతని కేమాత్రం తీరిక చిక్కినా ఆవిడ ఆలోచనలు మాత్రం వదలటంలేదు. ఆందోళన పడుతూనే ఉన్నాడు. కాని అటువంటి సమయాల్లో అతని మెదడు ఎంత మాత్రం పనిచెయ్యదు. అందుకే ఆవిడ గురించి అతను కార్యరూపకమైన శ్రద్ధ తీసుకోలేకపోతున్నాడు.

ఆవిడ ఆరోగ్యం క్షీణిస్తోంది.

అతనికి హైదరాబాదు నుంచి ఆహ్వానం వచ్చింది. అక్కడ ఆంధ్రదేశపు రచయితలందరూ కలసి సమావేశం అవుతున్నారు

"అమ్మా నేనో వారం రోజులు ఊరికి వెళ్తానమ్మా" అని అతను ఆ సంగతి చెప్పాడామెకు. ఆవిడ మొఖంలో అసంతృప్తి కనపడనియ్య లేదు. "సరే" అన్నది. అతను యధాలాపంగా ఆ విషయం శారద దగ్గర ప్రస్తావించాడు ఆమె అతన్ని మందలించింది. ఏమీ జవాబియ్యలేని శ్రీధరరావు మౌనం వహించాడు. "మీరు వెళ్ళండి. ఈ వారం రోజులూ మీ అమ్మగారికి నేను తోడుంటాను," అందామె అతని బేలతనం చూచి.

శ్రీధరరావు ఊరికెళ్ళిపోయాడు. అక్కడ అతను ఆ సభల్లో కొన్ని సమయాల్లో ప్రసంగాలు కూడా చేశాడు. అతని ఖ్యాతి పెరుగు తూనే ఉన్నది. అతఃపూర్వమే పేరున్న రచయితలు గూడా అతడ్ని ప్రముఖంగానే సంభావన చేశారు. పైకిరాదగ్గ వ్యక్తిగా గణించారు. ఎన్నో కొత్త సంగతులు గ్రహించి ఏవేవో ఆలోచనలు, జ్ఞాపకాలు నిండిన మనసుతో తిరిగి బయలుదేరాడు. అతనికపుడిపుడు స్వంత వ్యక్తిత్వం గురించిన ఊహలు కూడా పుట్టుకొస్తున్నాయి.

ఇంటికి తిరిగొచ్చిన శ్రీధరరావుకు ఆ క్రొత్తదనపు సంతోషం నిలవలేదు. శారద అతన్ని మౌనంగా ఆహ్వానించింది.

అమ్మ పెరట్లో ఉందా అని అడిగాడు శ్రీధరం.

శారద అతన్ని సూటిగా చూసింది. ఆమె మొఖంలో మబ్బులు క్రమ్ముకున్నాయి కళ్ళల్లో నీరుతిరిగి, తిరిగి జారిపోతున్నది.

"ఆవిడ.... పోయారు" ఆమె గొంతు తడబడింది.

"అమ్మ చచ్చిపోయిందా శారదా ఇంత తొందరగా? నాకు తెలియ పరచలేదేం" అతనికి శారద మొఖం మసగ్గా కనిపిస్తున్నది, కళ్ళల్లో నీరు తిరిగిన దాటికి మొఖం అంతా కందిపోయింది.

"ఆవిడే తెలియబరచవద్దన్నారు మీ సంతోషానికి అడ్డు తగలవద్దని నాచేత ప్రమాణం చేయించుకున్నారు మూడు రోజులయ్యిందావిడపోయి బ్రాహ్మలచేత కర్మ చేయించాను" శాస్త్రాలొప్పుకుంటాయా అన్న తర్కం అతనికి తట్టలేదు.

"కన్నవాళ్ళెవరూ దగ్గరలేకపోతే ఆఖరికి నువ్వే కూతురువయ్యా వన్నమాట. ఏం శారదా" అతనిస్వరం హెచ్చుస్థాయిలో వుంది. ఉబుకు తున్న ఉద్రేకం ఆపాలనే యత్నంలో అలా అన్నాడు.

శారద ఏం మాట్లాడలేదు. ఆమెకు ఏడుపాగక ఎక్కిళ్ళు వస్తు న్నాయి, తేరుకుంటానికి పది నిమిషాలు పట్టింది.

ఆవిడ చనిపోయేముందు ఏమన్నారో తెలుసా? ఒక్కకోరిక కోరారు. బహుశః అలాంటికోర్కె ఎవరూ కోరరేమో! అతను తలపైకెత్తాడు ఆలోచనగా.

ఎలాగైనా మీరు తన కథ వ్రాయాలట.

శ్రీధరరావు తలకుంచించుకుపోయింది. అతనేమీ మాట్లాడకపోవడం శారదను ఆశ్చర్య పరిచింది.

అతను వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు. "నేను దుర్మార్గుడ్ని శారదా నాకు పిచ్చెత్తితే బావుణ్ను." శారద అతని తల లాలనగా నిమిరింది. ముఖాన్ని వ్రేళ్ళతో ఎత్తి చల్లగా చూసింది. ఆ చూపులో శ్రీధరరావుకు ఏదో కనిపించింది.

ఆ తర్వాత శ్రీధరరావు ఎన్నోసార్లు కథ వ్రాద్దామని ప్రయత్నించాడు. కానీ నిత్యదరిద్రంలో కలసిరాని కాపురంతో రోజు ఒక నరకం లాగా బ్రతికిన ఆవిడ కథ నతను వ్రాయనే లేకపోతున్నాడు. వ్రాసినా అది పూర్తిగా ఆవిడ కథకాదు.

ఎందుకంటే ఆవిడకథ ఒక దరిద్రం. అదో చీకటి. అసంతా కన్నీళ్ళమయం.

పత్రికలా కథలు చదివివేచ్చే ఓపిక ఎవరి కుంటుంది?

పదిబారల దూరంలో శవం పడుంటే, దాన్ని దాటుకుని తొంగి పోయే ఏ విరామంలేని నాగరికపు మనిషికి అటువంటి చీకటి గుహల్లోకి చూసేందుకు శ్రద్ధాలేదు, శక్తీలేదు, పైగా భయంకూడాను. ⊙



# ఓణీ

బాల్యపు పెళ్ళి యింటికీ
యవ్వనం విడిది యింటికీ
పరుగులు తీసే చిత్తకారి వాన ఓణీ అంటే —
ఆకతాయి తవం తలుపులు మూసేస్తూ అడ్డ గడియలా వుంటుంది
గాలాడక ఉక్కపోస్తున్న కొట్టు గదిలా వుంటుంది
మడి చీరతో మగ్గిపోయే ఛాదస్తపు హెచ్చరికలా వుంటుంది
మధ్య తరగతి బూర్జువా కొంపకి పెద్ద పిల్లలా వుంటుంది
పుష్టకం బోర్లించిన గ్లాసులో నిలవ నీళ్ళ రుచిలా వుంటుంది
రోడ్డెక్కితే చాలు అదేదో ఎలక్ట్రిక్ పోల్ ఎక్కినట్టు
ఇంటిల్లిపాదీ ఎదురు చూడ్డంలా వుంటుంది
సాహ్ అనాలో మేడమ్ అనాలో తోచనివ్వని నైలాన్ జార్జెట్ ఇంద్రజాలంలో వుంటుంది
చేదుని చీకటిని అంతదూరాన చూడగానే
కళ్ళు చెమ్మగిల్లి పోవడంలా వుంటుంది
గౌను మీద బెంగలా వుంటుంది
చీర మీద మనసులా వుంటుంది
మొహానికి మ్యానాసుకుని జుట్టు ముడేసుకుని మహా లేజీగా వున్నప్పుడు
ఇంటికెవరో హాండ్సమ్ వచ్చినట్టు వుంటుంది
తీరిగ్గా సింగారించుకుని గొప్ప గోలయిపోతుందనుకున్న రోజు అసలెవ్వరూ పట్టించుకోక పోవడంలా వుంటుంది
ఓణీ ఓణీ లానే వుంటుంది
ఓణీ కున్న లాలిత్యమెప్పుడూ
ఓణీ గొంతు విప్పనట్టు వుంటుంది
బాణీ కట్టని పాటలా వుంటుంది
రాయని పద్యంలా వుంటుంది
ఇవ్వని ముద్దులా వుంటుంది
ఒక చంచలానంద సాయంత్రం
అమ్మ ఓణీలానే వుంటుంది
నాభి నుంచి బలంగా ఒక అభిప్రాయం ఏర్పరచుకుంటూ
ఆలోచన చుట్టూ తిప్పుకుంటూ
గొలుసుకున్న రోల్డ్‌గోల్డ్ హంసకి హృదయమిచ్చినట్టు కనిపిస్తూనే
'షటప్'ంటూ భుజమ్మీంచి వెనక్కి విసిరెయ్యడంలా వుంటుంది
అది కట్టుకున్న తీరే గమ్మత్‌గా వుంటుంది.

— కొండేపూడి నిర్మల




బహుమతి కార్టూను..

"కళ్ళజోడు పెట్టుకుంటే ఆడవాళ్ళు అందంగా వుంటారా?"
"అది వాళ్ళ ప్రేముని బట్టి వుంటుంది బాబూ!".

(హాస్యప్రియ నుంచి)

## నవ్వులు - పువ్వులు

మార్క్ ట్వైన్-ఒకసారి లండన్‌లోని ప్రసిద్ధి పొందిన మేడమ్ టుసాడ్ మ్యూజియమ్‌ను చూడటానికి వెళ్ళాడు. మైనంతో తయారు చెయ్యబడిన విక్టోరియా రాణి శిల్పాన్ని ప్రశంసాపూర్వకంగా చూస్తూ నిలబడ్డాడు మార్క్‌ట్వైన్. హఠాత్తుగా ఆయన కుడి డొక్కలో ఏదో గట్టిగా గుచ్చుకొన్నట్లు అయింది. వెంటనే కోపంగా ఆయన ప్రక్కకు తిరిగి చూశాడు. ఆశ్చర్యంతో నోరు తెరిచిన వయసు మళ్ళిన ఒక బ్రిటిష్ స్త్రీ మార్క్‌ట్వైన్ వంక చూస్తోంది ఆమె చేతిలో ఓ గొడుగుంది. ఆ గొడుగు మార్క్‌ట్వైన్ డొక్కకు గురిపెట్టి ఉంది. ఆ రచయిత పక్కకు తిరిగి తనవంక కోపంగా చూడగానే ఆ స్త్రీ భయపడిపోయింది.

"బాబోయ్ ఈ బొమ్మ బతికే ఉంది!" అని భయంతో ఒక్క కేక వేసి మ్యూజియం లోంచి బయటకు పరుగుతీసిందామె.

—కొడిమెల శ్రీరామమూర్తి, ఏలూరు



# DAMA VENKAIAH ASSOCIATES

## TAXES, INSURANCE & PENSION SERVICES

(T.I.P.S)

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654
(201) 463-0876

Seminars on Taxes, Insurance & Pension Topics
CALL FOR CONVENIENT LOCATIONS

**COMPARE:** WITH U.S. Life, Metropolitan, Prudential, N.Y. Life, Equitable, MONY, Travelers, John Hancock, etc.

**Level premium (does not go up) cash value insurance**—Insurance offered by Northwestern Mutual Life Insurance Co. Home office: Milwaukee, Wis.

**Rated #1 in Low Cost** by A.M. Best's actual 20 year surrender cost index.

**NOTICE: This is not a Universal life product—we *do not* recommend Universal life products.**

| EOL Plan Age | Insurance Amount | Premium | 10th Year Cash Value* | 20th Year Cash Value* |
|---|---|---|---|---|
| 30 | $100,000 | $ 741 | $ 7,774 | $ 29,951 |
| 35 | 100,000 | 893 | 9,355 | 35,422 |
| 40 | 100,000 | 1,094 | 11,270 | 41,857 |
| 45 | 100,000 | 1,357 | 13,638 | 49,272 |
| 50 | 100,000 | 1,709 | 17,183 | 59,802 |
| 53 | 100,000 | 1,979 | 19,716 | 67,237 |
| 55 | 100,000 | 2,189 | 21,661 | 72,897 |
| 60 | 100,000 | 2,856 | 27,484 | 89,470 |
| 65 | 100,000 | 3,805 | 36,012 | 112,320 |

*Includes dividends which reflect current claim, expense, and investment experience and are not guarantees of future results.

## NEW FIVE PAYMENT PLANS

**Insurance Amount $100,000** ACL Plan

| Age | Premium | Age | Premium |
|---|---|---|---|
| 35 | 1,336 | 50 | 3,120 |
| 40 | 1,750 | 55 | 4,158 |
| 45 | 2,332 | 60 | 5,477 |

**WE HAVE PLANS WITH EVEN LOWER PREMIUMS—CALL FOR RATES**

**If you can find a truly less expensive policy we will refund your premiums. Ask for details.**

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

**MATRIMONIALS:**

**M9107212:** Match invited for well-qualified handsome professional, 38, Kamma, CT, Well employed in US. Likes reading, swimming, movies and travel. Legally divorced. Mother has 2 school children. Details with photo. No Bars.

**M9107222:** M. Andhra, 37, Doctor, Well established, Broad-minded, Easy going, recently divorced on substantial moral grounds, invite alliance from sincere, sweet natured, beautiful girs. Write with photo & particulars to 28-28, 3rd St., Berwick, LA 303442. Nothing important than a compatible match.

**M91082301:** Andhra Engineer, 45 yrs. Divorced Vegetarian, Looking for tall, slim and attractive lady. Please write to the following address.

**F9106273:** Suitable match in United States or India for Telugu Brahmin niece, 33 years old, 5'4", fair, currently a school principal in Hyderabad, M.Sc., M.Ed., divorced, no encumbrances, willing to settle abroad. From well settled men, 34-40 years. Contact Mr. Ananda Murthy, Tel No: (817)560-4722.

**F9107282:** Seeking well-placed, handsome, professional Telugu Brahmin groom for a beautiful Telugu Brahmin girl, 5'4", 28 yrs, has Master's in Botany & Education. Contact Dr. Moorthy (216) 779-4963 or brother at (408) 773-8574.

******************************

Matrimonial Enquiries & Info. TFAS-MS, 1 Woodlake Dr. Piscataway, NJ 08854. When responding to this address please respond with particulars of the respondent so that we can forward them to the advertiser. **Please note that neither TFAS, Telugu Jyothi nor any of its members are responsible for any consequences resulting out of this column.**

*******************************

PR=Permanent Resident
CT=Citizen of US

---

For Members of TFAS, the matrimonial ad will appear for three times only. If they would like us to continue the ad for 3 more times a written request is to be made. For non-members, the ad donation is $5/per insert.






# కొత్త సీసాలో పాత సారా

ఉమ్రగుంట్ల రఘునాథరావు.. EDISON, NJ

అదొక పల్లెటూరు. పొలం గట్టుమీద పోతున్నారొక తండ్రి, కొడుకు. తండ్రి కొడుకు భుజంమీద చెయ్యి వేసేడు. రెండో చేతితో పండుతూవున్న పొలాలు చూపిస్తూ అన్నాడు:

"నాయనా ప్రసాదూ! ఈ పొలాలన్నీ ఈ రోజున నావి రేపు నీవి. అయితే ఈ సంపదని నీకు అప్పజెప్పడానికి ముందు నాదో హెచ్చరిక. నువ్వు కమ్మవాడివన్న సంగతి మర్చిపోకు. మన కులగౌరవం నిలబెట్టు. మన కమ్మవాళ్ళ ఉన్నతికోసం పాటుపడు. నువ్వు అనుభవించగా మిగిలిన సంపద ఆంధ్రదేశంలో కమ్మవారిదే పై చెయ్యిగా ఉండడానికి ఖర్చుపెట్టు. మా తరం వాళ్ళం కమ్మ బ్రాహ్మల్ని సృష్టించేం. కమ్మ హాస్టళ్ళు కట్టేం. కమ్మ కాలేజీలకోసం ప్రయత్నం చేస్తున్నాం. నీ తరంవాళ్ళు కమ్మ యూనివర్సిటీకోసం పాటుపడాలి ప్రపంచంలో తన్నుమాలిన ధర్మం లేదు కదా! ఏమంటావ్?" కొడుకు అంగీకారంగా తల ఊపేడు. తండ్రి మళ్ళీ ఉత్సాహంగా చెప్పుకుపోయేడు. "ఇదంతా ఎందువల్ల చెప్పేనంటే, నువ్వు పెద్ద చదువులకి అమెరికా వెళుతున్నావు. అక్కడ నీవేవో పిచ్చి పిచ్చి ఆదర్శాలు బుర్రలోకి ఎక్కించుకొని రాగలవు. మనదేశం ముందుకి పోవడానికి కులాలు అర్థంలేని అడ్డంకాలు అని అనుకోగలవు. అది చాలా తప్పు. కులభేదాలవల్ల మనకెంత లాభమో నీకు తెలుసా? మన పొలాల్లో పని చేస్తున్న ఈ తక్కువ కులాల వాళ్ళంతా మన చెప్పుచేతల్లో ఎందుకుంటున్నారు? ఈ వెధవలు మనమంటే ఎందుకలా హడలి ఛస్తున్నారు.

కొడుకు అర్థమైనట్టు మళ్ళీ తల ఆడించేడు. తండ్రి సంతృప్తిగా నవ్వేడు.

•  •  •

అదొక పట్నం. ఆ పట్నంలోని మెయిన్‌రోడ్డు నేషనల్ హైవే మీద ఉంది. అందుచేత ఆ ఒక్క రోడ్డుమాత్రం బాగా వెడల్పుగా ఉంటుంది. ఊళ్లో మిగతారోడ్లు చాలావరకు సందులే. ఆ సందుల్ని ఊళ్లోవాళ్ళు వీధులు అని పిల్చుకుంటారు. అటువంటి సందు వీధిలో ఒక మేడ. ఆ మేడమీద గదిలో ఒక తండ్రి కొడుకు భుజంమీద ఒక చెయ్యి వేసేడు. రెండో చేతితో గది కిటికీలోంచి బయటికి చూపిస్తూ "నాయనా! ఈ మహానగరం ఎవరిది? మన రెడ్లది. కొన్ని వందల సంవత్సరాలుగా మన రెడ్డిరాజుల పాలనలోనుంచి ఈ చుట్టుపక్కల దేశం అంతా మనకింద ఉండింది."

కొడుకు శ్రద్ధగా తల ఊపేడు.

'ఈ మహానగరం ఇంతపేరు సంపాదించుకోవడానికి కారణం ఎవరు? మన రెడ్లే. ఈ ఊరునుంచి మనం ఎంతమంది మంత్రుల్ని కేంద్రానికీ, రాష్ట్రానికీ సప్లయి చెయ్యలేదు? అయితే వాళ్ళని మేము ఎలక్షన్లలో గెలిపించేముందు ఒక్కటే హెచ్చరిక చేసేం. ఎవరో కవి ఏమన్నారు? "ఏదేశమేగినా ఎందు కాలిడినా — ఏ పీఠమెక్కినా — నిలుపరా నీజాతి నిండు గౌరవము' న్నాడు. అందుచేత మీకు మంత్రులుగా అయిన తర్వాత మన రెడ్డిజాతి నిండు గౌరవాన్ని నిలబెట్టాలి. మర్చిపోవద్దు. మన రెడ్లంతా బాగుపడుతూ ఉంటే తెలుగుదేశంకూడా బాగుపడ్డట్టేకదా? తెలుగుదేశం బాగుపడితే భారతదేశం బాగుపడ్డట్టేకదా?'

కొడుకు అంగీకారంగా తలూపేడు, తండ్రి సంతోషించేడు. 'నువ్వు కలకత్తాలో పెద్ద చదువులకి పోతున్నావు. అక్కడ ఆ బెంగాలీ వాళ్ళతోనూ హిందూస్తానీ వాళ్ళతోనూ సహవాసంచేసి ఏవేవో పిచ్చిపిచ్చి ఆలోచనలు బుర్రలోకి ఎక్కించుకొని రాగలవు. మనమంతా ఒకే భారతజాతివాళ్ళం అని ఎవరైనా తెలివితక్కువవారు నీకు చెప్పగలరు నువ్వు వెంటనే ఒప్పుకో కాని నమ్మకు. మనదేశంలో నాలుగుజాతులున్నాయి. 'బ్రాహ్మణ, వైశ్య, రెడ్డి, కమ్మ. 'మాల' అని మరోజాతి ఉన్నారు. కాని వాళ్ళు సరిగ్గా మనుష్యుల్లోకి లెక్కరారు. వాళ్ళని మేమంతా జంతువుల్లా చూస్తుంటాం. అందుచేత వాళ్ళని వదిలిపెట్టేను. ఈ పరమసత్యాన్ని గుర్తుంచుకో. మన రెడ్డిజాతి ఔన్నత్యం కోసం పాటుపడు. అప్పుడే నువ్వు బాగుపడతావు ముందుకు వెళతావు.'

కొడుకు జ్ఞానోదయం అయినట్టు కళ్ళుమూసి తల ఊపేడు. తండ్రి సంతృప్తిగా నవ్వుతున్నాడు

•  •  •

అదొక కాలేజి. మేడమీద ఒకగది తలుపుమీద బోర్డు ఒకటుంది: 'ప్రిన్సిపాల్: బ్రహ్మశ్రీ బ్రాహ్మణపల్లి సుబ్రహ్మణ్యం పంతులుగారు' ఆ గదిలోపల ఒక తండ్రి కొడుకు నిల్చుని మాట్లాడుకుంటున్నారు. తండ్రి కొడుకు భుజంమీద ఒక చెయ్యి వేసేడు. రెండో చేతితో కాలేజీ ఆవరణంతా చూపిస్తూ 'నాయనా శాస్త్రీ! ఈ కాలేజీ ఈ ఊరి జమీందారుగారు కట్టేరు వారి దివానుగా ఉండేవారు మానాన్నగారు. ఆ విధంగా ఈ కాలేజీ మన బ్రాహ్మణుల హయాంలోకి వచ్చింది. ఈ కాలేజీ మూలంగా మన బ్రాహ్మణులు ఎంతమంది బాగుపడుతున్నారో తెలుసా? ఇక్కడున్న లెక్చరర్లంతా మనవాళ్ళే. నువ్వు పెద్ద చదువులకి కాశీ వెళుతున్నావు. అటు తిరిగి వచ్చేక కాలేజీలో నీకో స్థానం ఉంచుతాను. తర్వాత ఈ కాలేజీకి నువ్వే ప్రిన్సిపాల్ అవ్వాలి. అప్పుడు ఈ సాంప్రదాయాన్ని నువ్వు కన్‌టిన్యూ చెయ్యాలి. కులాలలోనూ బ్రాహ్మణులందే ఎప్పటికైనా పై చెయ్యిగా ఉండాలి. ఏమంటావ్?'

కొడుకు అర్థమైనట్లు తల ఊపేడు తండ్రి సంతోషించేడు 'బ్రాహ్మణులంటే ఎవరు? అపరబ్రహ్మలు. బ్రహ్మదేముడు మనుష్యుల్ని సృష్టించేడు, మనం కులాల్ని సృష్టించేం. మన ముత్తాతలు బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియ, శూద్ర అని నాలుగు కులాలే సృష్టించేరు. మనం అంతకన్నా ఒక మెట్టు పైకి పోయేం. 'మాల' అనే మరో కులాన్ని సృష్టించేం. బ్రాహ్మణుల్లో వైదీకులు, నియోగులు అనే ఇద్దరు బ్రాహ్మణుల్ని సృష్టించేం. చూసేవా మన ఘనత!'

తండ్రి గర్వంగా కొడుకువైపు చూసేడు. కొడుకు భక్తిభావంతో తలవంచేడు. తండ్రి మళ్ళీ ప్రారంభించేడు.

'మా తండ్రిగారి హయాంలో ఎలా ఉండేదో తెలుసా? మాదిగవాడు చెప్పులుకుట్టి తీసుకొస్తే బ్రాహ్మణవీధి చివ్వరని నిలబడి కేకెయ్యాల్సిందే. వీధిలో నడవడానికేనా అర్హత ఉండేదికాదు. ఇప్పుడా రోజులు మారేయి. మిగతా శూద్రులు బాగా మేలుకొని మనమీద తిరగబడుతున్నారు. కాని ఈ మాలవాళ్ళు మాత్రం ఇంకా మన కంట్రోల్‌లోనే ఉన్నారు. ఏది ఎలా ఉంటేనేం? మన బ్రాహ్మలకున్న పవిత్రత, నిజాయితీ మిగతా కులాల వాళ్ళకి లేవు. ఇంతకీ ఇదంతా ఎందుకు చెబుతున్నావంటే కాశీలో ఈ రెడ్లు కమ్మవాళ్ళు, మాల, మాదిగ మొదలయిన అర్థమైన వాళ్ళతో తిరిగి చెడిపోకు. వాళ్ళు మాంసాలు తింటారు, తాగుతారు. నువ్వటువంటి పాపపు పనులు చెయ్యకు. ఒకవేళ చెయ్యాలని బుద్ధిపుట్టినా చాటుగా చెయ్యి. ఎవరికీ తెలిసేటట్టు చెయ్యవద్దు. ఇంకో చిన్న విషయం, మనం వైదీకులం. అందుచేత ఈ నియోగపు ముండాకొడుకులుంటారే, వాళ్ళనికూడా ఎడంగానే ఉంచు. నువ్వు బ్రాహ్మణులకోసం పాటుపడ్డా, బ్రాహ్మణుల్లో వైదీకుల బాగుకోసం కృషి చెయ్యి. తన్నుమాలిన ధర్మం ప్రపంచంలో లేదు కదా?"

కొడుకు వినయంతో తలవంచేడు. తండ్రి కొడుకుని ఆశీర్వదించేడు.

•  •  •

ప్రసాదూ, రెడ్డి, శాస్త్రి ఒకే రైలు బండిలో కలకత్తావరకు ప్రయాణంచేసేరు. ప్రసాదు కూర్చున్న బెర్తుమీద జాగా ఉన్నా శాస్త్రి కూర్చుంటానంటే పీలు లేదన్నాడు. రెడ్డికి మరో రెడ్డి జాగా ఇచ్చేడు. ఆ తర్వాత ఒక పొడుగు జాగా చూస్తే అయిష్టంగానే ముఖం చిట్లించి హాయిగా కాళ్ళు ఎడంగా కూర్చున్నాడు. రైలింగ్‌కార్‌లో ముగ్గురూ మూడు బోగీల్లో భోజనానికి కూర్చున్నారు. టికెట్ కలెక్టర్ చెకింగ్‌కి వస్తే శాస్త్రిదగ్గర టిక్కెట్టు లేకుండా ఉన్నట్టుంది. పట్టుకోండి" అన్నాడు శాస్త్రి ప్రసాద్‌ని చూపిస్తూ. రైల్వేపోలీసుని పిలిచి "వారి సూట్‌కేసులో దొంగ నోట్లున్నట్టు అనుమానంగా ఉంది. కొంచెం తనిఖీ చెయ్యండి" అన్నాడు ప్రసాదు శాస్త్రిని చూపిస్తూ. పోలీసులు కాంట్రాక్టు బ్రిడ్జి అవడానికి రెడ్డికోసం కంపార్టుమెంటంతా వెదికేరు. కాని ప్రసాద్‌ని, శాస్త్రిని మాత్రం పిలవలేదు.

•  •  •

ఖరగ్‌పూర్‌లో ఒక తెలుగు కుటుంబం కంపార్టుమెంటులోకి ఎక్కేరు.

"మీదే ఊరండీ?" అని అడిగేడు ప్రసాదు.

"మాది తెనాలి" అన్నాడు ఖరగ్‌పూర్‌లో బండి ఎక్కిన ఆసామి.

"మీ పేరు."

"సుబ్బారావు."

"మీదే కులం?"

సుబ్బారావు భార్యవైపు చూసేడు, ఆమె నవ్వింది.

"నేను తెలుగువాణ్ణి " అన్నాడాయన కూడా నవ్వుతూ. ప్రసాద్‌కి కోపం వచ్చి ముఖం రెండో వైపుకి తిప్పుకున్నాడు. సుబ్బారావుగారి అబ్బాయి రెడ్డి దగ్గరకి వెళ్ళేడు.

"నీ పేరేమిటబ్బాయ్?" అన్నాడు రెడ్డి.

# ఓ ప్రేమలేఖ కథ

మైడియరెస్ట్ లక్ష్మి,

'ఏమిటేది మోహన్ నించి ఉత్తరం వచ్చింది' అని ఆశ్చర్య పోతున్నావా?

నిజమే. వారం క్రితం మనిద్దరి మధ్య ఆ తీవ్రమైన ఘర్షణ జరిగాక ఈ రోజు దాకా దాన్ని గురించే ఆలోచిస్తున్నాను. 'ఐయాం వెరీ సారీ' అని తెలియచేయడానికి ఈ లెటర్ రాస్తున్నాను.

మన మధ్య పెళ్లి విషయంలో ఆ పోట్లాట జరిగిన రోజు నించి ఇంత దాకా కంటికి నిద్ర, కడుపుకి తిండి లేదంటే నమ్ము. అది పూర్తిగా నా తప్పని మనస్ఫూర్తిగా ఒప్పుకుంటున్నాను.

నిజమే. నాకు వచ్చే కట్నంలో నా చెల్లెలి పెళ్లి చేయాలి అన్న కోరిక నాకుండేది. మీ నాన్నగారు నాకు కోరినంత కట్నం ఇచ్చే స్థితిలో లేరు. నా చెల్లెలి పెళ్లి కుదిరింది. నీ నించి కట్నం వస్తుందన్న ఆశతో తాంబూలాలు కూడా పుచ్చుకున్నాం. తీరా నువ్వు 'మా నాన్న పాతిక వేలిచ్చుకోలేరు. అసలు పెళ్లి ఖర్చులు తప్ప ఒక్క పైసా పెట్టలేరు' అంటే నాకు చిర్రెత్తు కొచ్చింది. 'ప్రేమ ప్రేమే, పెళ్లి పెళ్లే అని పెళ్లిళ్ల కట్నంతో ముడిపడి వున్నాయి' అని వాదించాను. అప్పటికీ నువ్వు ఎంతో నిగ్రహంతో ఈ డెలికేట్ సమస్యని చెప్పావు. కాని నేనే రెచ్చిపోయాను. నిన్నెంతలేసి మాటలన్నాను? 'కట్నం ఇవ్వలేక ప్రేమ నటించిన వ్యభిచారిని' లాంటి మాటలన్నందుకు నా కెంతో బాధగా వుంది. నిజానికి నువ్వు ఎంతో గుణవంతురాలివి, సౌజన్య మూర్తివి. ఆ క్షణంలో నాకేమయిందో, ఎందుకలా అసహ్యంగా, చదువుకోని వాడిలా, కల్చర్‌లెస్ బ్రూట్‌లా వాగానో నా కర్థం

మల్లాది వెంకట కృష్ణమూర్తి కథాకేళి.

## (కొత్త సీసాలో పాతసారా.. ముగింపు)

కుర్రవాడు అర్థంకానట్టు ముఖం పెట్టేడు. సుబ్బారావు భార్య హిందీలో 'నీ పేరేమిటని అడుగుతున్నారు చెప్పు' అంది కుర్రవాడితో.

'మేరానామ్ సురేష్ హై' అన్నాడు వాడు రెడ్డితో.

'మీ అబ్బాయికి తెలుగు రాదా?' అన్నాడు శాస్త్రి సుబ్బారావుతో.

'రాదండీ. మేము ఉత్తర దేశాల్లో చాలా సంవత్సరాలుగా ఉండి పోయాం' అన్నాడు సుబ్బారావు.

'ఉంటేపోతే మాత్రం? మీరు ఇంట్లో తెలుగు నేర్పవద్దా?' అన్నాడు శాస్త్రి.

'అంత అవసరమేమొచ్చిందీ?' అన్నాడు సుబ్బారావు.

'అవసరం ఎంతైనా ఉంది. మీ కుర్రవాడు పెద్దయ్యేక వాడికి మీరు పెళ్ళి చేయాలా? అప్పుడెవరికి చేస్తారు?' అన్నాడు శాస్త్రి.

'ఆ! అప్పటికి ఎవరో అమ్మాయి దొరక్కపోతుందా' అన్నాడు సుబ్బారావు నవ్వుతూ.

"నవ్వులాట కాదు. ఇది చాలా పెద్ద సమస్య సుబ్బారావు! మిగతా భాషల వాళ్ళెవరూ మీ అబ్బాయికి పిల్ల నివ్వరు గదా! ఇక తెలుగు రాని తెలుగువాడికి తెలుగు పిల్ల నెవరిస్తారు?"

సుబ్బారావు భార్య దిగ్గరగా వచ్చింది

"శ్రీమతి శాస్త్రి గారూ మీరెవరైనా ఉన్నారా?" అందామె. శాస్త్రి ముఖం కందింది. "నేను బ్రాహ్మణ్ణని ఎలా పోల్చేరు?" అన్నాడు కొంచెం ఆశ్చర్యంగా. సుబ్బారావు సీరియస్‌గా అన్నాడు.

"ఆ మాత్రం పోల్చలేమా? ఆ ముఖ వర్చస్సు, స్పష్టమైన మీ ఉచ్చారణ, మీ మాటల్లో ఉన్న సంస్కారం ..." సుబ్బారావు మాటల్లో వ్యంగ్యం, హేళన ఉన్నాయి. "మరో చిన్న విషయం నాదో కులం. నా భార్యదో కులం. తెలుగు నేర్చుకున్నా మా అబ్బాయికి ఏ కులంవారు పిల్ల నిస్తారు?"

• • •

కాలిఫోర్నియాలో ప్రసాద్‌ని ఒక స్నేహితుడు రిసీవ్ చేసుకున్నాడు. ఆ స్నేహితుడు ఒక నీగ్రో ఇంట్లో పేయింగ్ గెస్ట్‌గా ఉంటున్నాడు. ప్రసాద్‌కి కష్టమనిపించింది. అదేమిట్రా ఎవరైనా తెల్లవాడి ఇల్లు సంపాదించక ఈ నీగ్రోగారి యింట్లో ఉంటున్నావా? నీకేం కర్మపట్టిందిరా?' అని అడిగేడు.

'కర్మపట్టకేం? ఈదేశంలో మన ఆసియా వాసులకి తెల్లవాడి ఇల్లు అద్దెకి దొరకడం చాలా కష్టం. నువ్వీ దేశంలో ఇప్పుడే అడుగుపెట్టేవు కాబట్టి ముందుగానే ఒక హెచ్చరిక చేస్తున్నాను. నువ్వు నల్లగా ఉంటావు. అందుచేత ఈదేశంలో నిన్ను నీగ్రో కింద జమకడతారు. ఎందుకైనా మంచిది. తెల్లవాళ్ళతో కాస్త మెలకువగా ఉండు. కొన్ని కొన్ని హోటళ్ళ లోకి నిన్ను రానివ్వరు. వాళ్ళతో తగువు పెట్టుకోకు. కొందరు తెల్లవాళ్ళు నిన్ను హీనంగా చూస్తారు, పట్టించుకోకు. ఇదంతా మొదట్లో నీకు కొంచెం కష్టంగా ఉంటుంది. కొన్నాళ్ళకి అలవాటైపోతుందిలే.'

ఆరాత్రి ప్రసాద్‌కి చాలాసేపటివరకు నిద్రపట్టలేదు. ఎంతో కష్టం మీద తెల్లవారు జామున నిద్రపోయేడు. ఆ నిద్రలో అతనికో "పీడకల వచ్చింది.

ఒక మైదానంలో మూడు గుంజలకి ప్రసాద్, రెడ్డి శాస్త్రి, కట్టబడి ఉన్నారు. ముగ్గురికీ చొక్కాలు లేవు. చిరిగి, పీలికలై, మాసిన పంచెలు కట్టుకున్నారు. ఎండలో వాళ్ళ నల్లని శరీరాలమీద చెమట ధారగా కారుతోంది. వీళ్ళచుట్టూ కొన్ని వందలమంది అమెరికన్లు గోలచేస్తూ గెంతుతున్నారు. వాళ్ళందరూ తెల్లటి శుభ్రమైన పంచలు కట్టుకున్నారు. కొందరు విభూతులు నుదుటన రాసుకున్నారు. కొందరు పట్టెనామాలు పెట్టుకున్నారు. మరికొందరికి దారెడు పిలకలున్నాయి. అందరికి జంధ్యాలున్నాయి.

'కాల్చండి ఈ మాలవెధవల్ని' అని అరుస్తున్నారు అమెరికన్లందరూ.

'మేము మాలవాళ్ళం కాము' అన్నారు ఈ ముగ్గురూ.

'మరెవరు?'

'మేము ఉత్తమ కులస్థులం' అన్నారు ఈ ముగ్గురూ.

తెల్లవాళ్ళంతా గొల్లున నవ్వేరు.

'మీరు ఉత్తమ కులస్థులెలా అయేరు?'

'మేము ఉత్తమ కులంలో పుట్టేం కాబట్టి'.

తెల్లవాళ్ళు మళ్ళీ నవ్వేరు.

'మా దేశంలో పుట్టుకనిబట్టి కులాలులేవు. ఇక్కడ కులాలు మనిషి రంగుని బట్టి. నువ్వు తెల్లజాతి వాడివైతే బ్రాహ్మడివి, నల్లజాతి వాడివైతే మాలవాడివి, కాబట్టి మీరంతా ఎవరు?'

'మాలవాళ్ళు' అన్నారు అంతా ఏకకంఠంతో.

'కాబట్టి'

"కాల్చండి వెధవల్ని" అన్నారు అంతా ఏక కంఠంతో.

"పూజారి ఏడీ?" అన్నారెవరో.

"వస్తున్నా వస్తున్నా! దారి తప్పుకోండి. మడి — మడి" అని అరుస్తూ ఒక పెద్ద పిలక పెట్టుకొన్న అమెరికన్ ఒకడు ఒక నీళ్ళబిందెని తలమీద పెట్టుకొని బిరబిర నడుచుకుంటూ వచ్చేడు. అతని కుడిచేతిలో మామిడి కొమ్మలున్నాయి. ఆకొమ్మల్ని బిందెలోముంచి నీళ్ళ ముగ్గురిమీదా జల్లేడు ఏవో మంత్రాలు బిగ్గరగా చదువుతూ.

"ఇదేమిటి? ఈ నీళ్ళు కిరసనాయిలు కంపు కొడుతున్నాయి?" అని ఏడ్చేడు శాస్త్రి.

తెల్లవాళ్ళంతా గొల్లున నవ్వేరు.

"మాల పీనుగులకి స్వర్గానికి పంపించడానికి మడినీళ్ళు కిరసనాయలు కాకపోతే గంగాజలం పోస్తారనుకున్నావా మొద్దూ?" అన్నాడు పూజారి.

"ఆ! మంత్రజలం జల్లేసేను. ఇక మీపని కానివ్వండి" అన్నాడు పూజారి.

ఈ ముగ్గురికీ నిప్పంటించేరు. అక్కడున్న జనమంతా చప్పట్లు కొట్టేరు. మూడు గుంజల మీదినుంచి మూడు మంటలు ఆకాశంల నెత్తురు నాకిన నాలుకలలాగు అంతరిక్షానికి ఎగబడ్డాయి.

....)o(....

## ఓ ప్రేమకథ ....

కావడం లేదు. నన్నేదో దయ్యం ఆవహించి వుండి వుంటుందనిపిస్తోంది ఇప్పుడాలోచిస్తుంటే.

సంవత్సరంగా నా మీద నువు పెంచుకున్న ప్రేమ, ఆ ఒక్క అయిదు నిమిషాల ఘర్షణతో ఆవిరై పోయిందేమోనన్న భయం నన్ను నిద్ర పోనివ్వడం లేదు. మా పేరెంట్స్‌తో, చెల్లెలితో మాట్లాడాను. వాళ్ళు నన్ను తిట్టారు. వివేకవంతుడిలా ఆలోచించ మన్నారు. వాళ్ళ ఆశలు, ఆశయాలకి తగ్గట్టుగా 'ఆ విష్ణుభట్లవారమ్మాయినే చేసుకో' అన్నారు.

కాని నా ప్రియమైన లక్ష్మి. నాకు కావలసింది నన్ను ప్రేమించే నీలాంటి అపురూప దేవత తప్ప కోరినంత కట్నం తెచ్చే భట్నవిల్లి సంబంధాలు, బఫే డిన్నర్లు కాదు. ఐ లవ్ యూ లక్ష్మి. ఐ స్టిల్ లవ్ యూ. నాకు నీవు కావాలి. నా జీవితాంతం నువు నా పక్కన నా అర్థాంగిగా, నా ఇల్లాలిగా కావాలి అని నా మది తపిస్తోంది. అలా జరగకపోతే అది శపిస్తుంది.

అందుకే నా దేవతకి పాదాభివందనం చేస్తూ ఈ లేఖని రాస్తున్నాను. లక్ష్మి డార్లింగ్. కట్నంతో పని లేదు. నువు వారం క్రితం చెప్పిన షరతుల ప్రకారమే కేవలం పెళ్లి ఖర్చుతో మన పెళ్లిని మీ నాన్నగారు జరిపిస్తే చాలు. ఈ మన పెళ్లికి మా అమ్మా, నాన్నలు, చెల్లాయి చిరునవ్వుతో వచ్చేలా చేసే పూచీ నాది. ఆ రోజు వారి అంగీకారం కూడా వున్నట్టుగానే భావించు.

వెంటనే మీ నాన్నగారికి నా అంగీకారం తెలియజేసి ముహూర్తం నిర్ణయించమను. అది ఎంత త్వరగా కుదిరితే నా ప్రాణానికి అంత ఊరట. నువు కానీ మీ నాన్నగారు కానీ ఈ విషయంలో మనసు మార్చుకోలేరన్న నమ్మకంతో ఈ ఉత్తరం రాస్తున్నాను. వెంటనే నాకు జవాబు రాయవూ? నీ సమాధానం కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తుంటాను. కాళ్లకి పారాణితో, మధుపర్కాలతో, ఎర్రగా గోరింట పూసిన అరచేతుల్లో పచ్చటి నారికేళ ఫలంతో నువు నా ఇంట్లోకి కుడి కాలు పెట్టే మధుర క్షణం కోసం ఎదురు చూస్తున్నాను.

ఈ ఉత్తరం మిస్ కాకూడదని, నీకు రిజిస్టర్డ్ పోస్టులో పంపుతున్నాను. నీ జవాబు కోసం తహతహలాడే మనసుతో

## నవ్వులా - పువ్వులా

"నన్ను పెళ్ళెప్పుడు చేసుకుంటావు బావా...." మరదలు మాణిక్యం అడిగింది గోముగా.

"ఉద్యోగం రానీ...." అన్నాడు నిరుద్యోగి నిరంజనరావు.

"ప్స్.... చేసుకోనని సూటిగా చెప్పొచ్చుగా .." నిష్ఠూరంగా అంది మాణిక్యం.

"నాదే పొరపాటు.... నన్ను క్షమించు జయా ..." సినిమాలో హీరో,హీరోయిన్ని ప్రాధేయపడుతున్నాడు.

"కాదు ... నాదే పొరపాటు ... మీరే నన్ను క్షమించాలి...." అని హీరోయిన్ ప్రాధేయపడుతోంది హీరోని.

"మీ ఇద్దరిదీ కాదు పొరపాటు-నాది.... ఈ సినిమాకు రావడం..." ఓపిక నశించిన ప్రేక్షకుడు అరిచాడు.

—ఎస్.బి. ప్రసాద్. నకిరేకల్

## ఓ ప్రేమకథ (ముగింపు)

ఎదురు చూస్తుంటాను.
జరిగిన దానికి నన్ను క్షమించు.
నీవు నా భార్య కావాలనుకునే
నీ
మధుమోహన్

పి.ఎస్: నీకు మహారాష్ట్ర స్టేట్ లాటరీలో పది లక్షల రూపాయిలు ఫస్ట్ ప్రయిజ్ వచ్చిందని పేపర్లో నీ ఫోటోతో సహా వేశారు.

కంగ్రాచ్యులేషన్స్ డార్లింగ్ *

## దటీజ్ (ముగింపు)

మళ్ళీ రోడ్డుమీద కొచ్చారు. ఏదో బస్సు వెళ్తోంది. బస్సుని ఆపారు. లోపల వెతికారు. వాళ్ళకి కావాలసిన మనిషి అందులోనే వున్నాడు. జుట్టు పట్టుకొని క్రింది కీడ్చుకొచ్చారు. ఒక్కొక్కడూ ఒక్కొక్క దెబ్బ! వాట్సదట్....."

"దటీజ్ ...." కేశవరావు చెప్పాడు. మురళి ఏ ప్రశ్నలు అడగలేదు. కేశవరావు "థాంక్స్" చెప్పి బయటకెళ్ళిపోయాడు.

"మీ కేండిడేట్ వున్నాడన్నారు. ఇతనేనా?" గిరిధర్ నడిగాడు మురళి 'అందుకేనా. ఇలాంటి సింపుల్ క్వొశ్చన్స్ అడిగారు? అన్న అర్థంలో.

"యస్" అన్నట్లు నర్మగర్భితంగా తలాడించాడు గిరిధర్.

ఇంతకీ కేశవరావు చెప్పిన జవాబులు: "దటీజ్ హైదరాబాద్! దటీజ్ విశాఖపట్టణం! దటీజ్ విజయవాడ!"

తెలుగు కళా సమితి న్యూజెర్సీవారి కథల పోటీలో రూ. 300/- బహుమతి పొందిన కథ




**కొలీగ్ కృష్ణమూర్తి పోయి అప్పుడే మూడు నెలలయ్యింది. కాలచక్రం ఎంత వేగంగా తిరిగి పోతుంది! కృష్ణమూర్తి ఇంకా కళ్లముందే వున్నట్లనిపిస్తోంది.**

నలభయ్యేవ ఏట వయసులోనే మృత్యువాత పడడం కృష్ణమూర్తి స్వయంకృతం. మనిషి వ్యసనాలకు లోను కాకుండానే వుండాలి. సరదా కోసం, స్టేటస్ కోసం అంటూ మొదలు పెట్టే వ్యసనాల ఊబిలో కూరుకుపోయాక పైకి లాగడం ఎవ్వరి తరం కాదు. తాడు-బొంగరం లేని బ్రహ్మచారిగాడు తాగి తందానాలాడాడంటే అదోరకం. పెళ్లాం-పిల్లల్తో వున్నవాడు, బాధ్యత మరచి వ్యసనాలకు బానిసైపోతే అకాల మరణం ప్రాప్తిస్తే, ఆపైన జీవితాంతం ఏడ్చేదీ-చచ్చేదీ వాడి పెళ్లాం, పిల్లలే.

కృష్ణమూర్తి కేసు అక్షరాలా ఇలాంటిదే.

నెలకొచ్చే జీతం మాట అలా వుంచితే పైన ఎంత లేదన్నా నెలకు నాలుగైదు వేలు కంట్రాక్టర్ల బిల్లులు పాస్ చేసినందుకు ముడతాయి. ఇద్దరాడ పిల్లలు కలవాడు, పైన వచ్చిన డబ్బు జాగ్రత్తచేసుకొనుంటే అది కొంత నయంగా వుండేది.

కాని... నెత్తిమీద శని కూర్చుంటే మంచి బుద్ధి ఎలా వస్తుంది? అవసరానికి మించిన డబ్బు-మనిషిని దురలవాట్లకు దగ్గర చేస్తుంది. అందుకనే కృష్ణమూర్తి సాయంత్రం ఆఫీసు నుంచి ఇంటికి వెళ్లాలన్న సంగతి మర్చిపోయాడు. పేకాట-మందు పార్టీలు వగైరా అతని నిత్యకృత్యాలయ్యాయి.

ఫలితం - షరా మామూలే. వాడి అకాల మరణం - వాడి పెళ్లాం, పిల్లలకు కష్ట కాలం ప్రారంభం.

ఏవిటో - కృష్ణమూర్తి గుర్తొచ్చినప్పుడల్లా మనసు అదోలా అయిపోతుంది. మనిషి చెడిపోయాడే కానీ - చెడ్డవాడు మాత్రం కాదు. స్నేహానికి ప్రాణం ఇస్తాడు. మర్యాదస్తుడు - మరుకైనవాడు. ఎన్ని సుగుణాలుంటే ఏం లాభం? గ్రహణం పట్టిన చంద్రుడిలా క్షీణించిపోయాడు. గ్రహణం వదిలేలోగా ఈ లోకాన్నే వదిలిపోయాడు.

* * *

కృష్ణమూర్తి భార్య రమ్మందంటే వాళ్ల ఇంటికి వెళ్లాను. నన్ను చూడగానే "కూర్చోండి అన్నయ్యా" అంటూ కుర్చీ చూపించింది కృష్ణమూర్తి భార్య లక్ష్మి.

"ఏమ్మా నన్ను రమ్మని కబురు పంపావట. అంతా కులాసాయేనా? ఈ మధ్య పని వత్తిడి వల్ల ఇటు రావడం పడలేదు" అన్నాను.

"అవునన్నయ్యా... నేనే రమ్మని కబురు పెట్టాను. నీకు తెలుసు కదా. మూడు నెలలయినా ఆఫీసు నుంచి ఎటువంటి డబ్బూ అందలేదు. హైద్రాబాదు వెళ్లి ప్రయత్నం చేస్తే కాని పనులు కావంటున్నారు. ఆయన వున్నప్పుడు తరచూ వచ్చే శాస్త్రిగారు, శంకరం గారు, శర్మగారు వీళ్లెవరూ మా ఇంటి ఛాయలకైనా రావడంలేదు. పోనీ 'మా అన్నయ్య లెవరినైనా పిలిపించుకుందామా అంటే ఒకడు మహారాష్ట్రలో, మరొకడు కేరళలో ఉద్యోగాలు చేస్తున్నారు. సెలవు పెట్టి ఎన్ని రోజులని ఇక్కడకు వచ్చి వుంటారు? వాళ్లకు ఇక్కడి విషయ్యాలు కూడా తెలియవాయె. అందుకనే మీకు కబురు పెట్టాను. ఇన్సూరెన్సు డబ్బు కూడా ఇంతవరకూ అందలేదు. చేతిలో డబ్బు కూడా అయిపో వచ్చింది. పస్తులైనా వుంటాము కానీ ఒకరి దగ్గర చెయ్యిచాచటం నావల్ల కాదన్నయ్యా! నువ్వేమీ అనుకోనంటే మాకు రావల్సిన డబ్బు ఎలాగైనా త్వరగా అందేలా ప్రయత్నం చేయాలన్నయ్యా. మీరు తప్ప నాకు ఇంక ఆప్తులెవ్వరూ కన్పడడం లేదు" అంటూ కళ్లనీళ్లు పెట్టుకుందామె.

పక్కనే కొంచెం దూరంలో చదువుకుంటున్న కృష్ణమూర్తి ఇద్దరాడ పిల్లలూ బిక్కమొహాలు వేసుకుని చూస్తున్నారు.

నా కళ్లు చెమ్మగిల్లాయి.

ఇంటి యజమాని లేకపోయిం తర్వాత ఆ కుటుంబం ఎంత నిరాదరణకూ, భయానికీ, వేదనకూ గురవుతుందో ఆ ఇంటి వాతా వరణంలో కన్పడంది.

"ఊరుకోమ్మా - ఊరుకో. నువ్విలా బాధ పడుతుంటే, పిల్లలు మరింత గాంబేలు పడిపోతారు. కష్టాలు కలకాలం వుండవు. మంచి రోజులు త్వరలోనే వస్తాయి. మీకు ఆఫీసు నుంచి రావల్సిన సొమ్ము - అలాగే ఇన్సూరెన్సు డబ్బు త్వరగా వచ్చే ప్రయత్నం చేస్తాను. అవసరం అనిపిస్తే హైద్రాబాద్ కూడా వెళ్లొస్తాను. ఈలోగా నీకేదైనా డబ్బు అవసరం అనిపిస్తే మొహమాటపడక నన్ను అడుగమ్మా" అని ధైర్యం చెప్పి వచ్చాను.

ఏ మనిషినైనా ఆపదలో - అవసరంలోనేగా ఆదుకోవాలి? ఈ కష్టకాలంలో కృష్ణమూర్తి కుటుంబానికి నా చేతనైన సహాయం చేయడం నా కనీస ధర్మం అనిపించింది.

నిజానికి కృష్ణమూర్తి పోయాక, మున్సిపల్ ఆఫీస్ నుంచి 'డెత్ సర్టిఫికెట్' సంపాదించడం దగ్గర నుంచి, 'పవర్ ఆఫ్ ఎటార్నీ' పేపర్లు తెచ్చి పెట్టడం, ఆఫీసునుంచి కృష్ణమూర్తికి రావలసిన డబ్బుకు 'క్లైమ్స్' తయారుచేయించి హైదరాబాద్‌కు పంపించేంతవరకు సహాయం చేసింది నేనే. నేననే ఏమిటి? నేను కాకపోతే మరెవరైనా ఈ సహాయం చేసేవారె.

* * *

మరో మూడు నెలలు గడిచే సరికి ఆఫీసు డబ్బూ - ఇన్సూరెన్సు డబ్బూ మొత్తం కృష్ణమూర్తి భార్య చేతి కందింది. కాకపోతే, రెండు సార్లు నేనే స్వయంగా హైద్రాబాదు వెళ్లొచ్చాను. నాకున్న పరపతి వినియోగించినా, బిల్లులు పాస్ చేయించడానికి ఎవరికి ముట్ట చెప్పాల్సింది వాళ్లకి ఇవ్వక తప్పలేదు. బాధ్యత తీసుకున్నాక కష్టనష్టాలకు ఓర్చుకోవాలి - భరించాలి. నాకే అనుకోని ఖర్చు తగిల్తే ఏం చేసేవాడిని? ఇదీ అంతే. మనసును సమాధాన పర్చకపోతే మనశ్శాంతి కరువైపోతుంది. మధ్య తరగతి జీవితాలింతే-ఇంతే.

గ్రాట్యుటీ, ప్రావిడెంట్ ఫండ్, ఇన్సూరెన్సు మొత్తం కలిపి రెండు లక్షలదాకా ముట్టింది కృష్ణమూర్తి కుటుంబానికి.

నేను చేసిన సహాయానికి మూర్తి భార్య ఎంతో కృతజ్ఞత తెల్పింది. ఎంతో ఋణ పడివుంటానని చెప్పింది. ఇప్పుడు తనకెంతో ధైర్యంగా వుందని చెప్పింది. ఇంతకు మునుపు నేను ఆవిడలో చూసిన నైరాశ్యం - అధైర్యం స్థానే - ఇప్పుడు కొత్త ఆశ - వెలుగు చూస్తున్నాను.

భర్త మరణంతో స్త్రీ కోల్పోయేవి రెండు - ఒకటి తోడు, రెండు నీడ. పోయిన మనిషి ఎలాగూ తిరిగిరాడు. నీడ విషయానికొస్తే, తను, తన పిల్లల మెయింటెనెన్స్‌కు మరొకరి మీద ఆధారపడాల్సిన దుస్థితిని ఏ భర్త పోయిన స్త్రీ భరించలేదు. ఆ గాయాన్ని జీవిత కాలం మర్చిపోలేదు. కాని ఆర్థిక స్తోమత గలిగిన స్త్రీకి త్వరగా ఆ గాయాన్నుంచి తేరుకునే అవకాశం వుంటుంది.

డబ్బు మనిషికి ప్రాణం పోయలేకపోవచ్చు. కాని కొన్ని ప్రాణాలు పోకుండా నిలుపగలదు, గాయాల్ని మాన్పగలదు. మరెన్నో సమస్యలను తీర్చగలదు.

* * *

ఒక రోజు నేను కృష్ణమూర్తి ఇంటికి వెళ్లేసరికి, ముందు గదిలో కృష్ణమూర్తి భార్యా - పిల్లలూ టి.వి.లో ఏదో సినిమా చూస్తున్నారు. పక్కనే బల్లమీద వి.సి.పి. వుంది.

నన్ను చూడగానే "రండన్నయ్యా... పిల్లల గొడవ పడలేక వి.సి.పి. కొన్నాను. పిల్లలు స్కూలుకెళ్లిపోయాక నాకూ ఇంట్లో ఏం తోచడం లేదు. అద్దెకు తెచ్చుకుంటే బోల్డు రెంటయిపోతోంది. అందుకనే పక్కింటి వాళ్ల ద్వారా ఈ వి.సి.పి. కొన్నాను. నెలకు నూట ఏభై రూపాయిలు కడ్తే రోజూ ఒక కేసెట్ వాడే ఇంటికొచ్చి ఇచ్చిపోతాడు" అంది మూర్తి భార్య.

మౌనంగా విని ఊరుకున్నాను.

డబ్బుతో పాటు - కాలానికి మనసుకు పడ్డ గాయాల్ని మాపే శక్తి వుంది.

దేవుడు మనిషికి ఇచ్చిన గొప్ప వరం ఇదే. వాళ్లతో పాటు నేనూ ఓ పదినిమిషాలు టి.వి.లో సినిమా చూసిన తర్వాత "వస్తానమ్మా" అని చెప్పి లేచాను.

నాతో పాటు బైట గేటు దాకా వచ్చిన మూర్తి భార్య, "అన్నయ్యా ఒక్కమాట... మరేం లేదు. ఆయన ఆఫీసువాళ్లకు అప్పులి స్తుండే వారని గుర్తు. అలా ఎవ్వరెవ్వరికి ఎంతెంత అప్పులిచ్చారో ఎలా తెలుస్తుంది? ఎవర్నని అడగ్గలం? ఏదైనా కాయితాల మీద వుంటేగా? వాళ్లంతట వాళ్లే తీసుకున్నా డబ్బు తిరిగిచ్చే నిజాయితీ పరులున్నా రంటారా ఈ రోజుల్లో. అయినా ఎవర్నడిగి ఏం లాభం? మన బంగారం మంచిది కానప్పుడు. ఈ పరిస్థితుల్లో వేరే ఎవ్వరినీ స్వతంత్రించి అడిగే ధైర్యం నాకు లేదు - మిమ్మల్ని తప్ప" అంది మూర్తి భార్య.

ఆమె నన్నేం అడగదల్చుకుందో నాకు అంతుబట్టలేదు. మౌనంగా వింటున్నాను అంతే.

"మరేం లేదన్నయ్యా... ఒకవేళ నువ్వుకాని ఆయన దగ్గర ఏదైనా డబ్బు అప్పుగా తీసుకునుంటే..."

ఆమె అంతరార్థం నాకు అర్థమయ్యింది.

అంతకంటే నాకు బాగా అర్థమైంది నా అవ సరం ఇక ఆమెకు లేదు. ఒడ్డుకు చేరుకుంది ఆమె.

ఆ రోజు, మిమ్మల్ని తప్ప ఎవర్నీ సహాయం అడగలేనన్న ఆమె, ఇవాళ, మిమ్మల్ని తప్ప (చెయ్యని) అప్పు తీర్చమని ఎవర్నీ అడగలేనం టోంది!

"అప్పు తీసుకుని వుంటే, అడిగేదాకా ఇవ్వ కుండా వుంటానామ్మా" అంటూ, రాని నవ్వును ముఖం మీద పులుముకుని గేటు తీసుకుని బయటికి నడిచాను.


FIND OUT WHAT YOU SHOULD KNOW ABOUT MONEY MANAGERS. INCLUDING WHETHER YOU NEED ONE.

Investment decisions have become more complex and more people are looking to improve the return on their investments by seeking the expertise of professional money managers.

But how do you know if you need one? How do you choose the right one? And then how do you monitor their performance?

These questions and many more are answered in Shearson Lehman Brothers' special report on professional portfolio management.

Since 1973, our Consulting Services Division has advised thousands of investors. And referred over $50 billion of their assets to professional portfolio managers.

So if you have a portfolio of $50,000 to $50 million, call for our valuable new report.

SHEARSON LEHMAN BROTHERS

AMERICAN EXPRESS

CALL: 1-800-457-5646

FOR OUR SPECIAL REPORT ON MONEY MANAGERS

Member SIPC ©1990 Shearson Lehman Brothers Inc.

Our cover page artist for July and August issues is **MR. TURAGA SESHACHALAM** of Thane, Maharashtra. Born in Chirala and educated in Bombay, Calcutta and Kovvur and also in JJ School of Applied Arts, Bombay, Mr. Chalam is the Asst. Manager - Marketing and is looking after the Art Department of Music India Ltd. He is a **four** time recipient of DAVP President Awards for designing, art direction and printing techniques. He is very active in Telugu social functions in Bombay. TFAS thansk him for his art work for our magazine. He has also contributed to our magazine in the past. His address: Mukeshnagar, Flat # 28, Tilak Road, Thane (East) - 400 60-3, Maharashtra.

Telugu Fine Arts Society congratulates our life members:

1. **Dr. Dattatreyudu Nori, Scarsdale, NY - Outstanding contribution to the field of Cancer Research by a person of Indian origin** recognized at the Cultural Festival of India, Edison, NJ. 7/12-8/11/91
2. **Dr. Ravindranath Guthikonda, Edison, NJ for TANA Award for social service, Mr. Durvasula V. Sastry, Pacifica, CA for TANA award for outstanding service to Telugu people, Ms. Laxmi Poruri TANA sports award for her outstanding achievements in Tennis,** recognized at the Eighth TANA Conference, Atlanta, GA July 4 - 6, 1991.



గళ్ళనుడికట్టు .. బంగారు సరోజిని
EAST HILLS, NY

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 సా | 2 కా | 3 ర | ని | 4 రా | కా | 5 రు | డు | ■ |
| 6 మ | మ | త | ■ | వ | ■ | క్షో | ■ | 7 ప |
| 8 వే | ని | నా | దం | బు | ■ | 9 గ | మి | స్న |
| ద | ఫ | ల | ■ | ■ | ■ | డు | ■ | గ |
| 10 సో | మ | జ | 11 వ | ర | 12 డు | డు | ■ | శ |
| 13 ర | న | వ | స | ■ | 8 | ■ | 14 కా | య |
| ము | ■ | 15 హా | న | స | ము | ■ | 16 జే | ను |
| ■ | 17 రా | 8 | ము | ■ | త | ■ | 18 షే | డు |
| 19 కాం | శి | ■ | ■ | 20 హా | లు | పే | ట | ■ |

సిడ్నీ,
4 మే. 1991

సన్నిహితులు, సహృదయ మిత్రులు డా॥ రఘునాథ్ గారికి -

నమస్సుమనస్సులు.

మీరు ఆదరంతో పంపిన 'తెలుగు జ్యోతి' సంచికలు అందినవి. చూడ ముచ్చటగా ఉన్నాయి. స్వతంత్ర రచనలు, క్రొత్త ప్రయోగాత్మకమైన రచనలు ఎక్కువగా ఉండి 'తెలుగు జ్యోతి'కి మరింత వెలుగును తెచ్చిపెట్టాయి. రచయిత(త్రు)లకు 'తెలుగు పలుకు' తరఫున శుభాభినందనలు తెలియజేయండి!

మా 'తెలుగు పలుకు'ను మాతోటే ఆగిపోనివ్వకుండా, మరింత విస్తృత పరచి, అందరికీ అందుబాటులోకి తేవాలనీ, మరింత ఎక్కువ మంది చేత చదివించేటట్లు చేయాలనీ, ఇక్కడి పెద్దలు ఆలోచనలు ప్రారంభించారు. త్రైమాసపత్రికగా నడిపిస్తూ, క్రమేణా మాసపత్రికగా రూపొందించే ప్రయత్నాలు చెయ్యాలనీ, సాధ్యమైనంతవరకు నూతన రచనలను (ఇదివరకెక్కడా ప్రచురించనివి!) పాఠకులకు అందించాలనీ, తెలుగు భాషపై విదేశాల్లో ఉన్న తెలుగు వారికి అభిరుచి, అభిమానం పెంచాలనీ - ఇలా ఎన్నో ఆశయాలతో కృషి జరుగుతోందిక్కడ. ఆచరణలో పెట్టడానికి ఉత్సాహపడే అభిమానులూ ఉన్నారు. మేం ఆలోచించేవి కలలు కావనీ, ఆచరణ యోగ్యాలనీ మీవంటివారి కృషి మమ్మల్ని వెన్నుతట్టి, ధైర్యం చెబుతోంది. ఇక మీవంటి అనుభవజ్ఞుల ఆశీస్సులు, సహృదయులైన తెలుగువారి అభిమానం ఉంటే మాకేం తక్కువ చెప్పండి?!

'తెలుగు పలుకు'లో ఆస్ట్రేలియా తెలుగు వారి రచనలే కాక, ఇతర దేశాల తెలుగువారి రచనలు కూడా ప్రోత్సహించాలని నిర్ణయం తీసుకొన్నారు. అమెరికా ఖండంలో తెలుగు వారు - అందులోనూ కథాసృష్టి చేయగలిగిన వారూ - ఎక్కువ ఉన్నారు కదా! వారిని 'తెలుగు జ్యోతి' ద్వారా అభ్యర్థిస్తోంది 'తెలుగు పలుకు' ఇలా. "అత్యుత్తమమైన మీ రచనలు మిగిలిన ఖండాల్లోని తెలుగువారికి కూడా అందించడంలో సాయపడండి" అని. స్వంత రచనలు, ఇదివరకెన్నడూ ప్రచురింపబడనివి, క్రొత్త ప్రయోగాలు తప్పక ప్రోత్సహిస్తుంది 'తెలుగు పలుకు'. ఉత్సాహవంతులైన రచయిత(త్రు)లకు 'తెలుగు పలుకు' కోరికను తెలియజేయమని మనవి.

'తెలుగు పలుకు' కృషిని గురించి విని, మాకూ 'తెలుగు పలుకు' పంపించండంటూ చాలా ఉత్తరాలు వచ్చాయి మీ దేశం నుంచి. ఆశ్చర్యంతో పాటు కళ్ళు చెమర్చాయి అక్కడి వారి అభిమానానికి. వీలైనంత మందికి ఈ సారి 'తెలుగు పలుకు' సంచిక పంపుతున్నాను. ప్రతి సారీ ఇందరు అభిమానులకి ఇక్కడి నుండి 'తెలుగు పలుకు' పంపుతూండటం మాకు కష్టం కాకపోయినా, వారికి నష్టం కాకూడదు గదా! ఇంత చేసి చివరికి తపాలాశాఖ వాళ్ళని బాగుచెయ్యడం తప్పు లాగా ఉంది! మరేదైనా ఉపాయం ద్వారా మీదేశంలోని సహృదయులను 'తెలుగు పలుకు' చేరే విధానం ఏదైనా ఉందేమో ఆలోచించి సలహా ఇవ్వమని కోరితే అపార్థం చేసుకోరు కదూ!!

ఈ సారి తానా (క్షమించండి! తెలుగులో రాస్తే ఇలాగే వచ్చింది మరి!) సమావేశాలకు కావలసిన సన్నాహాలన్నీ పూర్తి అయ్యాయనుకుంటాను. మీ సమావేశాలు విజయవంతంగా జరగాలని 'తెలుగు పలుకు' మనసారా అభిలషిస్తోంది.

అక్కడి సహృదయ మిత్రులకు, సాహిత్యాభిమానులకు మరోసారి అభివందనం చేస్తూ,

శుభాకాంక్షలతో,
టివియస్ శాస్త్రి

**TELUGU PALUKU**
4, Karri Place
*Alfords Point N.S.W. 2234*
Phone: (02) 543 8957

## తెలుగుదనం నిలపండి!!

సాధ్యమైనన్ని తెలుగుపుస్తకాలు చదవండి!
ఇంట్లో తెలుగులో మాట్లాడండి !
మనపిల్లలకు తెలుగు నేర్పండి !
తెలుగు వ్రాయడం మరచిపోకండి !
ఏదైనా తెలుగు పద్యాలు నేర్చుకోండి !
తెలుగు దేశచరిత్రను తెలుసుకోండి !
తెలుగు సంస్కృతిని పిల్లలకు తెలుపండి!
తెలుగు పండుగలు జరుపుకోండి !
తెలుగు సమావేశాలకు తప్పక రండి !

ఆస్ట్రేలియా నుండి వెలువడుతున్న "తెలుగు పలుకు" అక్కడి తెలుగు వారి సంస్కృతీ, సాహిత్య సమగ్ర దృష్టికి నిదర్శనం. వారు మన సాన్నిహిత్యం కోరడం వారి సంఘీభావమునకు దర్పణం. పైన ప్రచురించిన సూత్రాలు అందరూ ఆచరించదగ్గవి. (కి.ర)

పైన,- వసీకోలు గారి సౌజన్య VISION PUBLISHER ద్వారా వారు "తెలుగు పలుకు"లో ప్రచురించారు. మనం కూడా ఆ Software తెచ్చాము. September 1991 సంచిక నుండి దీన్ని ఉపయోగిస్తాము.

— కి.ర.

## ANSWERS TO THIS MONTH'S 20 QUESTIONS.

1. Eclipse comes from the Greek word ekleipsis meaning abondonment.
2. Eclipse, occultation and transit are related astronomical evets in which three celestial bodies are aligned; the body passing between the other two obscures some or all of the light of one of these as seen from the other. When the apparent size of the eclipsed body is much smaller than that of the eclipsing body, the phenomenon is called occultation. The disappearence of a star or planet behind moon during their orbit is an example. A transit occurs when, as viewed from the Earth, a relatively smaller body passes across the disk of a larger body, usually the sun, eclipsing only a very small area. Mercury and Venus periodically do this.
3. Umbra is the area of surface of earth which is totally covered by the Moon as it crosses in front of Sun and penumbra is the one which is only partially covered. Observers within umbra, the Sun's disk appears completely covered by Moon, and is called total. In penumbra, it's partial. In ideal conditions, umbra can be maximum of 100 miles wide.
4. For many reasons : It's one of the longest; One of the best telescopes of the world is at Hawaii's Mauna Kea which is in umbra and so also many other telescopes in Mexico are in umbra; everything well prepared/planned.
5. An etimated 40 million spectators in Hawaii, many parts of south and western USA, major part of mexico have seen both total & partial eclipse.
6. Theorotically solar eclipse can occur twice in a year, but because the Moon's orbital plane is inclined to the ecliptic (which is the plane of the orbit of the Earth around Sun) and the angle between the two is 5°; ∴ the Moon can pass well above or below the Sun.
7. The Moon orbits the Earth at 220 miles per sec, much faster than the Earth's rotational speed. That's why the Soalr eclipse always start on left side of Sun. The eclipse (umbra) goes in southeasterly direction because of Earth's inclination plus Moon's orbital plane.
8. In August 1999, an eclipse will run from England to Europe; in 2017, USA will have one with umbra from Oregon to South Carolina.
9. Francis Baily, of Britain, described the final specks of sunlight shine through the valleys of the Moon's edge to make "Baily's Beads" sparkling like a diamond ring. These totally vanish when total eclipse sets in.
10. During the partial phase, both before and after totality, it is necessary to protect the eyes from intense brilliance of the Sun. The intense infrared rays can burn the retina of the eyes and damage can be permanent.
11. Solar eclipse is best viewed with smoked glass, heavily fogged photofilm or plate or thro' stron filters or by reflexion in muddy water !
12. The last best one in India was in 1980.
13. No, it is never totally dark even along umbra; it will be like twilight due to reflected sunrays.
14. The reason is given in the answer to question no. 7
15. Possible maximum duration of solar eclipse is 7 min 40 sec in the best ideal conditons. It was 4m 12 sec at Mauna Kea which was in umbra on 7/11/91; while in some cities of Mexico it went for 7 mts.
16. Since nobody can change the speeds of Moon and Earth, the only factors which influence the duration of the eclipse are : the closeness of Moon to Earth, the farthar distance of Sun from Earth (Earth also moves in a eliptical motion around Sun).
17. Recently for sceintific purposes, the solar eclipse was 'prolonged' by taking scientific instruments abroad a supersonic jet going in the same direction of umbra - and had solar eclipse for more than one hour !
18. May 28th, 585 B.C. On this day, when solar eclipse took place both sides of savagely fighting men laid down their arms, as they thought the eclipse to be a bad omen; and made peace !
19. There are many unfounded superstitions in India on eclipses in general, they don't produce any genetic defects or birth defect children. For genes to be effected, you need gamma rays.
20. Corona is the rim of bright light that is seen around the lunar disk, when total eclipse takes place. This can be injurious to eyes.

**JYOTHI SILKS & SAREES**
889 Edwards Road, Suite D23
Parsippany, NJ 07054
(201) 882-2829

Importers & Retailers

SILK SAREES * SILK SAREES * SILK SAREES

Pure Mysore Silk, Zari, Crepe, Plain & Printed Sarees

EVERY SAREE COMES WITH A BLOUSE PIECE

*****

*AND ALSO*

*Custom Made 22K Gold Jewelry*
*Made to Order As Per Samples*



**Community Insurance Agency, Inc.**
**RAMESH PATEL, President**

Quality Services to the
Community Since 1980

We can save you money

VISITORS' MEDICAL INSURANCE
NO AGE LIMIT
BEST RATE IN TOWN

More than one Insurance
Company to choose from

**Call**

**Mr. Ramesh Patel**
**1-800-344-9540**
**Fax: (312) 274-1941**
**3116 W. Devon Avenue**
**Chicago, IL 60659**


THE TELUGU FINE ARTS SOCIETY, INC.
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

TELUGU FINE ARTS SOCIETY

తెలుగు కళాసమితి

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ____________ Last ____________ First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ____________ Last ____________ First

CHILDREN/: DATE OF BIRTH ____________ ____________
____________ ____________
____________ ____________

ADDRESS: ____________ No. ____________ Street
____________ City ____________ State/Zip Code

PHONE: ____________ Home ____________ Office

OCCUPATION: ____________ Member's ____________ Spouse's

**I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)**

SIGNATURE:____________ DATE:________

==============================================

MEMBERSHIP: ( ) LIFE $125 ( ) FAMILY $20/YR
( ) SINGLE $15/YR ( ) STUDENT $10/YR

==============================================

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**TFAS, P.O. BOX 11104, NEW BRUNSWICK, NJ 08906.**

----------------------------------------------

Children of the members automatically become members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities tell us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs about $0.85 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to (as we have specified that the address correction is requested) TFAS is charged $0.30 -$0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES AS SOON AS THEY ARE AVAILABLE.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

Change in Address:
Name:____________
Address:____________

City/State/Zip Code____________

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA

FULLY COMPUTERIZED SYSTEM

FRIENDLY & COURTEOUS SERVICE

ASSISTANCE WITH VISAS

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL PLANNING

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call

**Satyam or Shanthi Srikonda, CTCs**

Hours
Mon, Thurs, Fridays: 10 am - 7 pm
Tue, Wednesdays: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

AMERICAN EXPRESS Travel Agency
Representative

Member
ASTA
American Society of Travel Agents

# SAM & RAJ





**NEW YORK'S NEWEST LANDMARK**

Sam Raj

KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN WATCHES - UP TO 50% OFF

•

LARGE SELECTION OF COLOR TV'S

•

STEREO

•

LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS

•

MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES

•

ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES

•

LARGE SELECTION OF CAMERA, V.C.R.'s & CAM CORDERS

•

CANON COPIERS

(718) 651-6969

(718) 446-1004

Sam and Raj

**The Appliance People**

37-08 74th Street, Jackson Heights, N.Y. 11372

(718) 651-6969 / (718) 651-6971

**Transfer of residence customers should call for special deals on all major appliances and shippings**

Open 7 Days A Week ✱ Years of Savings & Service